మాన్యువల్
గత వారాంతపు విశేషాలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్
: fb.com/vaartha Digital
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Khammam, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
5-9-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 215 పేజీలు: 10+4 వెల: 6.50

నేడు రేషన్ దుకాణాలు బంద్ 2లో

భారత్, సింగపూర్ సంబంధాలు బలోపేతం 5లో

# నష్టం అపారం.. చేయండి సాయం



గురువారం న్యూఢిల్లీలో కేంద్రహోంమంత్రి అమిత్‌షాకు వినతిపత్రం అందచేస్తున్న మంత్రులు భట్టి, తుమ్మల

## భారీ వర్షాలతో ఆస్తి, పంటనష్టం ప్రాథమిక అంచనా రూ.5018కోట్లు

### జాతీయ విపత్తుగా పరిగణించండి

గతయేడాది సాయం రూ.11,713కోట్లు కూడా విడుదల చేయండి

కేంద్రహోంమంత్రి అమిత్‌షాకు వినతిపత్రం ఇచ్చిన డి.సిఎం భట్టి, మంత్రి తుమ్మల

**హైదరాబాద్,సెప్టెంబరు4,ప్రభాతవార్త:** తెలంగాణలో ఆగస్టు చివరి వారం నుంచి కురిసన అతిభారీ వర్షంతో 22 మరణాలు సంభవించడంతోపాటు పంట,ఆస్తులు,మౌళికవసతులకు ప్రాథమికంగా రూ. 5018.72 కోట్లమేరకు నష్టం వాటిల్లిందని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే సాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఎపి. జితేందర్ రెడ్డి, ప్రభుత్వ ఉన్నతాధికారులు కలిసి గురువారం ఢిల్లీలో అమిత్ షా అధికారిక >>2



## జిఎస్టీ సంస్కరణలు
# దసరా గిఫ్ట్

ప్రజలకు దీపావళి కానుక కూడా ఇస్తాం

చిన్నపిల్లల మిఠాయిలపైనా సుంకాలు వేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

విపక్షాల విమర్శలకు చెక్ పెట్టిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** జిఎస్టీలో తెచ్చిన తాజా సంస్కరణలపై స్పందించిన మోడీ విపక్షాలపై ధ్వజమెత్తారు. ప్రతి ఉత్పత్తి, వస్తువుపైనా కాంగ్రెస్ విపక్షాలు పన్నులువేసాయని, చిన్నపిల్లల వస్తువులు, చాక్లెట్లు మిఠాయిలను కూడా వదల్లేదని ఆయన ఆరోపించారు. నిత్యావసరాలు ఆహారం, వైద్యరంగంలోని మందులపైనా అత్యధిక పన్నులు వేసారని ఆరోపించారు. 2014లో తాను అధికారంలోకి రాకముందు కిచెన్‌లో వాడుకునే సామగ్రి, వ్యవసాయ ఉత్పత్తులు, మందులు, జీవిత బీమా వంటి అన్నింటిపైనా పన్నులు ఎలాంటి మినహాయింపులేకుండా విధించారని ఆరోపించారు. టూత్‌పేస్ట్, సబ్బులు, హెయిరాయిల్‌లను 27శాతం పన్నులువేసారని, 18నుంచి 28శాతం ఆహారం తినడానికి వాడే ప్లేట్లు, కప్‌ప్లేట్లు, స్పూన్లు, చివరకు పండ్లపొడిమీదకూడా 17శాతం పన్ను వేసారన్నారు. ఇక చిన్నపిల్లలు తినుబండారాలపైనా కాంగ్రెస్ ప్రభుత్వం 21శాతం పన్నులువేసిందని దుయ్యబట్టారు. కోట్లాదిమంది ప్రజలు విభిన్న రంగాల నిపుణులు 17శాతానికి పన్ను తగ్గించాలని కోరారు. లక్షలాది మంది తల్లులు, సోదరీమణులు స్వయం ఉపాధికి 16శాతం సుంకాలు వేసినట్లు తెలిపారు.కాంగ్రెస్ హయాంలో ఇళ్లనిర్మాణమే కష్టంగా మారిందని, 29శాతం సిమెంట్‌పై పన్నులు వేసారన్నారు. అలాగే ప్రయాణాలు చేయడం కూడా మధ్యతరగతికి భారంగా ఉండేదని, హోటల్ గదులపై 14శాతం సుంకాలు వేసారన్నారు. ఎయిర్‌కండిషనర్లు, టెలివిజన్, ఫాన్ ఇలా అన్ని అవ సరమైన ఉత్పత్తులపైనా 31శాతం పన్నులు వేసిన అంశాన్ని గుర్తుచేసారు. >>2



## ఉస్మానియా-53 హెచ్‌సియు-26

విద్యాసంస్థలకు ర్యాంకులు ప్రకటించిన ఎన్ఐఆర్ఎఫ్

12వ ర్యాంకులో హైదరాబాద్ ఐఐటి

**హైదరాబాద్, ప్రభాతవార్త, సెప్టెంబరు 4:** దేశంలోని విద్యా సంస్థలకు ప్రతి ఏడాది ర్యాంకులను ప్రకటిస్తున్న నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్(ఎన్ఐఆర్ఐ) ఈ ఏడాది 2025కి సంబంధించి ర్యాంకులను ప్రకటించింది. ప్రతిష్ఠాత్మక ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల్లో వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం తన ర్యాంకును గతం కంటే మెరుగు పరచుకుంది. గతంలో 70వ ర్యాంక్ ఉండగా ఈ ఏడాది 53వ స్థానానికి ఎగబాకింది. ఐఐటి హైదరాబాద్ తన ర్యాంక్(12)ను పదిలంగా ఉంచుకోగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఒక ర్యాంక్ తగ్గి 26కి పడిపోయింది. దేశంలోని ఉన్నత విద్యా సంస్థల ప్రమాణాలు, పనితీరుకు గీటురాయిగా కేంద్ర విద్యాశాఖ ఏటా ఇచ్చే నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్(ఎన్ఐఆర్ఐ) జాబితా2025లో రాష్ట్రం నుంచి ఉత్తమర్యాంకులు కైవసం చేసుకుంది ఉస్మానియా విశ్వవిద్యాలయం. గతంతో పోల్చితే ర్యాంకుల్లో గణనీయమైన పురోగతి కనబరుస్తూ జాతీయస్థాయిలో 53వ స్థానంలో నిలిచింది. 2024లో 73వ స్థానం నుంచి ఏడాదిలోనే 17 స్థానాలుఎగబాకింది. కొంతకాలంగా >>2



## రాష్ట్రపతి కారుకు జిఎస్టీ మినహాయింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధికారిక ప్రయాణాల నిమిత్తం కొనుగోలు చేయనున్న అత్యంత భద్రత కలిగిన నూతన బీఎండబ్ల్యూ కారుకు పన్నుల నుంచి పూర్తి మినహాయింపు లభించింది. రూ.3.66 కోట్ల విలువైన ఈ బుల్లెట్ ప్రూఫ్ వాహనంపై విధించాల్సిన ఐజీఎస్టీ, కాంపెన్సేషన్ సెస్సును రద్దు చేస్తూ జీఎస్టీ కౌన్సిల్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రపతి వాహనం ఒక విలాసవంతమైన వస్తువు కాదని, దేశ భద్రతకు సంబంధించిన వ్యూహాత్మక ఆస్తి అనే ప్రత్యేక కారణంతో ఈ వెసులుబాటు కల్పించారు. సాధారణంగా ఇలాంటి విదేశీ కార్ల దిగుమతిపై 28 శాతం ఐజీఎస్టీతో పాటు కస్టమ్స్ సుంకం, అదనపు సెస్సులు భారీగా ఉంటాయి. అయితే, రాష్ట్రపతి భద్రత దృష్ట్యా ఈ వాహనం అత్యంత ఆవశ్యకమని భావించిన జిఎస్టీ >>2

## వందేళ్లలో రాని
# భారీ వరద

బాధితులను పూర్తిగా ఆదుకుంటాం

మృతుల కుటుంబాలకు వెంటనే రూ.5లక్షలు

పంటనష్టానికి తగిన పరిహారం

అంచనాలు సమగ్రంగా తయారుచేయండి

కొడంగల్‌తో సమానంగా కామారెడ్డి అభివృద్ధి

వరద ప్రాంతాలను సందర్శించిన సిఎం రేవంత్

పోచారం ప్రాజెక్టు శాశ్వత మరమ్మతులకు ప్రతిపాదనలు చేయండి 7లో



గురువారం కామారెడ్డి జిల్లాలోని వరదబాధిత ప్రాంతాలను సందర్శించి పంటనష్టం వివరాలు అడిగి తెలుసుకుంటున్న సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబరు 4,ప్రభాతవార్త:** 100 యేళ్లలో రాని భారీ వరద వచ్చింది. ప్రజలను సంపూర్ణంగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. గురువారం కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించారు. తాడ్వాయి మండలం ఎర్రపహెడ్ హెలిప్యాడ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్‌గాంధీ హన్మంతు, కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవరదల సమయంలో ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లడం వల్ల ప్రాణ నష్టం తగ్గిందని అన్నారు.కామారెడ్డి ప్రాంతంలో ప్రజాప్రతినిధులు సమస్య రాగానే అందు బాటులోకి రావడం వల్ల నష్టం తగ్గిందని అన్నారు. వరద ముప్పు రాగానే ఇంచార్జ్ మంత్రి సీతక్క, సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే ఎంపి ఇతర ప్రజాప్రతినిధులు నీటిపారుదల, రెవెన్యూ, పోలీస్, ఆర్అండ్‌బి >>2

## 120 మందికి ఉత్తమ
# ఉపాధ్యాయ అవార్డులు

పాఠశాల స్థాయిలో 49 మంది, వర్సిటీల నుంచి 26 మంది ఎంపిక

**హైదరాబాద్, ప్రభాతవార్త, సెప్టెంబరు 4:** రాష్ట్రంలో పాఠశాల విద్య నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు 120 మంది ఎంపికయ్యారు. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలతోపాటు, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీలు, పాలిటెక్నిక్‌లు, యూనివర్సిటీల్లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేయనున్నారు. సెప్టెంబర్5 గురుపూజోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు(శుక్రవారం) హైదరాబాద్‌లోని శిల్పాకళావేదికలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను ప్రధానం చేయనున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులను పొందిన వారికి ఆర్థిక సహకారంతోపాటు మెడల్‌ను, ప్రశంసాపత్రాన్ని అందజేయనున్నారు. ఈ యేడాది నుంచి ప్రభుత్వ పాఠశాలలతోపాటు ఎయిడెడ్‌స్కూల్స్,మోడల్ స్కూల్స్, >>2

## కవిత కార్యాచరణపై
# శ్రేణుల్లో ఉత్కంఠ



నిర్ణయం ఎవరిని అడిగి తీసుకున్నారని ప్రశ్నిస్తున్న జాగృతి సీనియర్లు

పలువురు ముఖ్యనేతలతో భేటీ

**హైదరాబాద్,సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** బీఆర్ఎస్‌లో చోటు చేసుకున్న పరిణామాలు ఉత్కంఠ రేపుతున్నాయి. పార్టీకి,పదవికి రాజీనామా చేసిన కవిత భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండబోతున్నది అనే చర్చ జరుగుతున్న వేళ జాగృతి సీనియర్లు కవితకు రివర్స్ అయ్యారు. తెలంగాణజాగృతి ఏర్పాటు నుంచి కీలకంగా వ్యవహరించిన తెలంగాణఫుడ్స్ కార్పోరేషన్ మాజీచైర్మన్ మేడే రాజీవ్ సాగర్,రాష్ట్రట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్‌గా మఠం భిక్షపతి, కొదారి శ్రీను సహా పలువురు ముఖ్య నేతలు కవితతో తాము నడవడం లేదని ప్రకటించారు. తామంతా కేసీఆర్ వెంటే ఉన్నామని తెలిపారు.గురువారం హైదరాబాద్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మఠం భిక్షపతి మాట్లాడుతూ 18 ఏళ్లుగా కవితతో ప్రయాణం చేసిన తాము ఇవాళ బరువెక్కిన గుండెలతో మాట్లాడుతున్నామన్నారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాక్షసపాలన సాగుతోందని ఈ పాలన పోయి మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రికావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న సందర్భంలో కేసీఆర్ వెన్నంటే ఉంటూ ఉద్యమాలు చేయాల్సిన కవిత.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఊతమిచ్చేలా >>2

## జీపిఓలకు నేడు నియామకపత్రాలు

మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని గ్రామపాలనాధికారుల ( జీపీవో) నియామకంతో నిలబెట్టుకున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.భూ సమస్యలపై తెలంగాణ ప్రజానీకానికి ముఖ్యంగా రైతాంగానికి మరింత మెరుగైన సేవలందించడానికి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని ఇందులోభాగంగా రెవెన్యూ సేవలను గ్రామ స్థాయి వరకు అందించడానికి జీపీవో సేవలను ఒకటి రెండు రోజుల్లో అందుబాటులోకి తీసుకువస్తున్నామని వెల్లడించారు.సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం సాయంత్రం 4 గంటలకు జీపీవోలకు హైటెక్స్‌లో నియామకపత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు.



## ఎస్సారెస్పీ 23గేట్లు ఎత్తివేత

భారీ వర్షాలకు పొంగుతున్న వాగులు, వంకలు

శ్రీరామ్‌సాగర్‌లోకి 1,25,000 క్యూసెక్కుల మేర చేరిన వరద

**హైదరాబాద్,సెప్టెంబరు 4,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఎగువన ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు వర్షాలకు వాగులు, నదులు పొంగిపొర్లుతున్నాయి.గోదావరి, మూసి నదులు ఉగ్రరూపం దాల్చాయి.తెలంగాణలో గోదావరి ప్రాజెక్టులకు వరద ఉధృతి కొనసాగుతోంది. నిజామాబాద్ జిల్లా శ్రీరామసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం పెరిగింది. దీంతో 23 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టులోకి 1,25,000 క్యూసెక్కుల వరద చేరుతుండగా లక్ష >>2

# వరద వణుకులో ఉత్తరాది



హిమాచల్‌లో భారీ వరదలు



కులూ ప్రాంతంలో సహాయక చర్యలు

ఢిల్లీ, రాజస్థాన్, జమ్ము-కాశ్మీర్, పంజాబ్, హిమాచల్‌లో భారీ వర్షాలు

ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తున్న యమున, సరయు

పెద్దఎత్తున సహాయక చర్యలు చేపట్టిన ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** ఉత్తరాది రాష్ట్రాలను జోరు వానలువణికిస్తున్నాయి. ఢిల్లీ, జమ్మూకశ్మీర్, పంజాబ్‌లలో వరద ప్రభావం తీవ్రంగా ఉంది. దిల్లీలో యమునానది ప్రమాదస్థాయి 205.33 మీటర్లు దాటి ప్రవహిస్తోంది. పాత రైల్వే వంతెన వద్ద యమునా నది ప్రవాహం 207 మీటర్లకు చేరుకుంది. దీనివల్ల నిగమ్‌బోధ్ ఘాట్, యమునా బజార్ ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. కాళిందికుంజ్‌లోని పలు ప్రాంతాలు,విశ్వకర్మ కాలనీ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వదరలు అతలాకుతలంచేస్తుండటంతో లోతట్టు ప్రాంతాలప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఓల్డ్ ఉస్మాన్‌పుర్, ఓల్డ్ గడీ మాండూ గ్రామాల్లోకి వరద చేరడంతో 2500 మందిని, వారి పెంపుడు జంతువులను సురక్షిత ప్రాంతాలకు >>2

## మరింతగా పెరగనున్న భూముల ధరలు!

**హైదరాబాద్,సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** తెలంగాణలో భూముల ధరలు పెరిగే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువను సవరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా ప్రభుత్వానికి అదనంగా రూ. 4 వేల కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో మార్కెట్ విలువను పెంచాలని, కొన్ని ప్రాంతాల్లో తగ్గించాలని అధికారులు భావిస్తున్నారు.తెలంగాణలో భూముల ధరలు పెరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువను సవరించడానికి సర్కార్ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. గతంలో ఔటర్ రింగ్ రోడ్ లోపల, వెలుపల ఉన్న 20 మున్సిపల్ కార్పొరేషన్లు, ఏడు కార్పొరేషన్లు, జీహెచ్ఎంసీ >>2



గురువారం కామారెడ్డి జిల్లాలోని వరదప్రాంతాలలో బాధితులను పరామర్శిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

# వందేళ్లలో రాని భారీ వరద

>> పంచాయతీరాజ్ వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజలను ఆదుకునేందుకు కృషి చేశామని అన్నారు.కామారెడ్డి పట్టణంలో ముంపుకు గురైన ప్రాంతాల ప్రజలకు జరిగిన నష్టం మరోసారి రాకుండా శాశ్వత పరిష్కారం ఆలోచించాలని ముఖ్యమంత్రి కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం వంద శాతం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు.ప్రైవేట్ పాఠశాలలు చదివే పిల్లలు కూడా వరదల వల్ల పుస్తకాలు కోల్పోయారని కలెక్టరేట్ నిధుల నుంచి వెంటనే మంజూరు చేయాలని అన్నారు. వరద బాధితుల సహాయార్థం స్థానికంగా ఉన్న పరిశ్రమలతో మాట్లాడి సిఎస్ఆర్ నిధులను సమర్థనీయంగా వినియోగించాలని రేవంత్ సూచించారు. కామారెడ్డి నియోజకవర్గాన్ని కొడంగల్ స్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజల కష్టాలలో అండగా ఉండేందుకు తాను ముందు ఉంటానని అన్నారు.103 సంవత్సరాల క్రితం 23 లక్షలతో నిర్మించిన పోచారం ప్రాజెక్టు భారీ వరదలను తట్టుకొని దృఢంగా ఉందని అన్నారు. వరదల వల్ల తెగిపోయిన రోడ్లు బ్రిడ్జి లను మరమ్మత్తు వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. వరదల వల్ల ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు అందించాలన్నారు. వరదల వల్ల ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు వెంటనే ఐదు లక్షల నష్టపరిహారం విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పశు సంపద నష్టపోయిన రైతులకు కూడా పరిహారం అందించాలని, ఇండ్లలోకి నీళ్లు వచ్చిన వారికి పరిహారం అందేలా చూడాలని, జిల్లా కలెక్టర్ స్వయంగా కాలనీలను తనిఖీ చేస్తూ ఎవరు మిస్‌కాకుండా అందరికీ పరిహారం అందించాలని అన్నారు. లింగంపేట్ మండలంలో ఆర్అండ్‌బి వంతెన తాత్కాలిక మరమ్మత్తులతో సరిపెట్టకుండా బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా బ్రిడ్జి కమ్ బ్యారేజ్ లేదా బ్రిడ్జి కమ్ చెక్ డ్యాం తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని, పూర్తి స్థాయి అంచనాలతో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని సిఎం ఆదేశించారు.వరదల వల్ల పంట పొలాల్లోకి వచ్చిన ఇసుక మీటలు తొలగిస్తామని, వరద నష్టంపై అధికారులు అంచనాసమర్పించిన వెంటనే పంట పొలాలకు నష్టపరిహారం అందజేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి వెంట మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు. కామారెడ్డి జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలతో లింగంపేట్ మండలంలో దెబ్బతిన్న లింగంపల్లి కురుదు బ్రిడ్జి, బుడిగిడ గ్రామంలోని దెబ్బతిన్న పంట పొలాలను కామారెడ్డి పట్టణం జి ఆర్ కాలనీ లో దెబ్బ తిన్న రోడ్లు,ముంపుకు గురైన భవనాలను సిఎం పరిశీలించారు. జిఆర్‌కాలనీలో వరద ప్రవాహం వల్ల దెబ్బ తిన్న100కుటుంబాలకు రూ.11,500లచొప్పున నష్టపరిహారంచెల్లించినట్లు అధికారులు వివరించారు.

# వరద వణుకులో ఉత్తరాది

>> తరలించారు. లోతట్టు ప్రాంతాల ప్రజల్ని నాలుగు బృందాలు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. మరో 18 బృందాలు సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో యమునా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. నోయిడా సెక్టార్ 167 సమీపంలోని ప్రాంతాలు జలమయమయ్యాయి. సరయూ నది కూడా ఉధృతంగా ప్రవహిస్తుండగా పరివాహక ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. అటు రాజస్థాన్‌లోనూ జోరు వానలు కురుస్తున్నాయి. జైపుర్‌లోని లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. టోంక్ రోడ్ సమీపంలో జనజీవనం అస్తవ్యస్తమైంది. పంజాబ్, హరియాణాల్లోనూ వర్షాలు దంచికొడుతున్నాయి. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక సామగ్రిని పడవల ద్వారా చేరవేస్తున్నారు. జిరాక్‌పుర్‌లో భారీ వర్షం కారణంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పంజాబ్‌లో వరదల కారణంగా మృతుల సంఖ్య 30కి చేరింది. హరియాణాలోని ఘగ్గర్‌నదిలో నీటి మట్టం భారీగా పెరిగింది. చండీగఢ్‌లో జకీర్ హుస్సేన్ రోస్ గార్డెన్ వద్ద వరద పరిస్థితి తీవ్రంగా ఉంది. పంచ్‌కులలో పాఠశాల విద్యార్థులు వెళ్తున్న వాహనంపై చెట్టు విరిగిపడి, పలువురికి గాయాలయ్యాయి. జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ఎగువప్రాంతాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. అఖ్నూర్‌లో చీనాబ్ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. సమీపంలోని గర్ఖాల్ గ్రామంలోకి భారీగా వరద చేరగా పెద్ద సంఖ్యలో ఇళ్లు నీట మునిగాయి. సుమారు 50 మంది వరదల్లో చిక్కుకోగా ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కాపాడాయి. ఉధంపూర్‌లోని ధార్ద్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి జమ్మూశ్రీనగర్ జాతీయ రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాల కారణంగా హిమాచల్‌ప్రదేశ్‌లో పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఆర్మీ, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. ఛత్తీస్‌గఢ్ బలరాంపుర్ జిల్లా ధనేష్‌పుర్ గ్రామంలో ఓ చిన్న డ్యామ్ కూలి ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు సహా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ముగ్గురు గల్లంతయ్యారు. మరో ముగ్గురు గాయపడ్డారు. ఈ ఘటనపై ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గల్లంతైన వారి కోసం గాలింపు కొనసాగుతోందని మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలని.. అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా మంగళవారం రాత్రి లుత్తీ డ్యామ్‌కు వరద పోటెత్తి కొంత భాగం దెబ్బతిందని అధికారులు తెలిపారు. ఈ కారణంగా ఆకస్మిక వరదలు సంభవించి ప్రాణ నష్టం వాటిల్లినట్టు చెప్పారు. లుత్తీ డ్యామ్‌ను 1980వ దశకం ప్రారంభంలో నిర్మించారని, ఆకస్మిక వరదల వల్ల డ్యామ్‌కు సమీపంలోని ఇళ్లు, పంటపొలాలకు నష్టం వాటిల్లినట్టు తెలిపారు. వరదలతో అతలాకుతలం అవుతున్న జమ్మూకశ్మీర్, పంజాబ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు వెంటనే ప్రత్యేక సహాయక ప్యాకేజీ ప్రకటించాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీని కోరారు.

# కవిత కార్యాచరణపై శ్రేణుల్లో ఉత్కంఠ

>> వ్యవహరిస్తున్న కవిత తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.అనేక సందర్భాల్లో పస్తులుండి మీరు చెప్పిన పనులు చేశాం.ఇన్నాళ్లు మీ వెంట నడిచాం. కానీ ఇప్పుడు మాకు సమాచారం ఇవ్వకుండానే సొంత ఎజెండాతో నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు.ఏనాడైనా మా బాగోగులు కనుకున్నారాని కవితను నిలదీశారు. ఇప్పటికీ అనేక మంది తెలంగాణ జాగృతి నేతలు ఇళ్లలో పూట గడిచే పరిస్థితి లేదు.ఇదేనామీరు మాకిచ్చే గుర్తింపు అని ప్రశ్నించారు.మీ వెంట నడిచిన మాకు వెల సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు.వారి పరిస్థితి ఏంటన్నారు.డబ్బున్న కొత్త నాయకులను కొత్తగా తీసుకొచ్చుకునే సొంత ఎజెండాతో వెళ్తే ఇన్నాళ్లు మీకోసం పని చేసిన జాగృతి బిడ్డల ఉసురు పోసుకుని పోయినట్లు కాదాని ప్రశ్నించారు. తెలంగాణ జాగృతి మా అందరిదని మేము కేసీఆర్ వెంట ఉన్నామన్నారు. మీ వెంట తీసుకువెళ్తున్నది తెలంగాణ జాగృతి కాదని అది కాంగ్రెస్ జాగృతి అన్నారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలుఉన్నాయని కవిత వ్యాఖ్యలు చేస్తే కవితపై ఎలాంటి విమర్శలు చేయవద్దని ఆమె మా ఇంటి ఆడబిడ్డ అని శ్రేణులకు హరీశ్ రావు చెప్పారని ఇందుకు నేనే సజీవ సాక్ష్యమన్నారు. హరీశ్ రావు విశ్రాంతి లేకుండా పని చేస్తున్నారని నాలుగు నెలల క్రితం కవితనే ఓ మీడియాతో చెప్పారు. అంటే నాలుగు నెలల క్రితం చెప్పిన మాటలు అబద్ధమా? లేక తాజాగా చేసిన వ్యాఖ్యలు అబద్ధమా చెప్పాలన్నారు. మేడే రాజీవ్ సాగర్ మాట్లాడుతూ. ఇన్నాళ్లు కవితను కుర్చీపై ఉంచి కిందుండి తాము పని చేశామని ఆమె ఏ పిలుపు ఇచ్చినా రాత్రింబవళ్లు సక్సెస్ చేశామన్నారు. ఇన్నాళ్లు జాగృతితో నడిచిన తమతో కనీసం ఒక్కసారి కూడా కవిత మాట్లాడకుండా ఈ నిర్ణయాలన్నీ తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మీరు చెప్పిన ప్రతి పనిని చేసుకుంటూ ముందుకు వెళ్లిన తమను ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. ఈ మీ మాటను నమ్మి మీ వెంట 18 ఏళ్లుగా అనేక మంది నడిచారని వారందరి జీవితాలు ఏం కావాలని ప్రశ్నించారు. మీరు తీసుకున్న నిర్ణయం వల్ల మా జీవితాలన్నీ రోడ్డున పడ్డాయన్నారు.ఇన్నాళ్లు తామంతా బీఆర్ఎస్‌కు అనుబంధంగా ఉన్న తెలంగాణ జాగృతిలో పని చేశామని జాగృతిపై కవితకు ఎంత హక్కు ఉందో మాకూ అంతే హక్కు ఉందన్నారు.అందువల్లే ఇవాళ తాము జాగృతిఫోటో పెట్టుకుని మాట్లాడుతున్నామన్నారు.మేము కూడా తెలంగాణ జాగృతి పేరుతోనే పని చేస్తామని అయితే మేమంతా కేసీఆర్ కోసం పని చేస్తామన్నారు.

# నేడు రేషన్ దుకాణాలు బంద్

హైదరాబాద్, సెప్టెంబరు 4 ప్రభవార్త: రేషన్ డీలర్లకు ప్రతి నెల రూ.5వేల గౌరవ వేతనం ఇస్తామని, కమీషన్ పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రేషన్ డీలర్లు శుక్రవారం బంద్ పాటించనున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు గడుస్తున్నా తమకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపులను మూసి వేయనున్నట్లు రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్‌బాబు తెలిపారు. రేషన్ డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు, దుకాణాల అద్దె, బియ్యం దిగుమతి చార్జీలు ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు ఐదు నెలలుగా కమిషన్ బకాయిలు, గన్నీ బ్యాగుల బిల్లులు చెల్లించకపోవడంతో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. తమ డిమాండ్లను నెరవేర్చని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా బియ్యం పంపిణీని నిరవధికంగా నిలిపివేస్తామని, పెండింగ్ బకాయిలు చెల్లించకపోతే సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# ఎస్సారెస్పీ 23గేట్లు ఎత్తివేత

>> క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు అధికారులు రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. భద్రాచలం వద్ద గోదావరి నదిలో వరద ఉధృతి తీవ్రంగా పెరుగుతున్న కారణంగా రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.ఎగువ ప్రాంతాల నుంచి వరద పోటెత్తడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం మళ్లీ పెరిగింది. మంగళవారం వరకు 40 అడుగులుగా ఉన్న గోదావరి నీటిమట్టంబుధవారం రాత్రి సమయానికి 43 అడుగులకు చేరుకుంది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈ ఏడాది వర్షాకాలంలో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరగటం ఇది నాలుగో సారి. భక్తులు నదిలో లోపలికి వెళ్లకుండా అధికారులు ఏర్పాటు చేసిన కంచెల వద్ద పుణ్యస్నానాలు ఆచరించాలని. నిమజ్జనం చేసే గణపతి విగ్రహాలను ఘాట్ల వద్ద ఏర్పాటు చేసిన సిబ్బందికి అప్పగించాలని సూచించారు. నది ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో భక్తులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద కారణంగా గోదావరి నీటిమట్టం మరికొంత పెరగవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు అయితే43 అడుగుల నీటిమట్టం వద్ద మొదటి హెచ్చరిక జారీ చేయగా.. ఇప్పుడు నీటిమట్టం 48 అడుగులకు చేరుకోవడంతో రెండవ హెచ్చరిక ప్రకటించారు. దీంతో జిల్లా యంత్రాంగం అలర్ట్ అయ్యింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ మేరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. నదులకు ఇంకా వరద ప్రవాహం తీవ్రంగా కొనసాగుతోంది. కాగా, రాష్ట్రానికి ఇంకా వర్ష సూచన ఉండటంతో.. పలు జిల్లాలకు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. అటవీ ప్రాంతాల ప్రజలు కాలువలు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని అధికారులు సూచిస్తున్నారు.

# జిఎస్టీ సంస్కరణలు దసరా గిఫ్ట్

>> 2014కి ముందు రైతుల వ్యవసాయం చేయడమే కష్టంగా ఉండేదని, వారికి లాభాలు చాలా తక్కువగా వచ్చేవన్నారు. ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులనుంచి భారీ మొత్తం పన్నులు, సుంకాలు వసూలుచేసిందన్నారు. ఇపుడు హేతుబద్ధీకరణ ద్వారా జిఎస్టీ కేవలం రెండే రెండు శ్లాబులు తెచ్చామని, అవి ఐదుశాతం, 18శాతంగా ఉంచినట్లు చెప్పారు. సామాన్యులు వాడుకునే 90శాతం ఉత్పత్తులన్నీ ఐదుశాతంలోనే ఉన్నాయని, మిగిలిన ఉత్పత్తులను 18శాతంలో ఉంచినట్లు ఆయన గుర్తుచేసారు. ప్రాణాధారమందులు, జీవితబీమా, ఆరోగ్యబీమా, ప్రాణాధార మందులు, ఆహార ఉత్పత్తులు, డెయిరీ ఉత్పత్తులు బ్రెడ్ వంటి వాటినికూడా పన్నురహితంచేసినట్లు చెప్పారు. ఈ దీపావళి ప్రజలకు డబుల్ బొనాంజా తెచ్చిందని అన్నారు. నవరాత్రి మొదటిరోజునుంచే ప్రజలు కొత్తజీఎస్టీ ప్రయోజనాలు పొందుతారన్నారు. వచ్చే ధన్‌తేరస్ కూడా ప్రజలకు గుడ్‌న్యూస్‌చెపుతుందని స్వతంత్ర భారతావనిలో ఇది అత్యంత పెద్ద ఎత్తున చేపట్టిన సంస్కరణ అనిమోడీ చెపుతూ విపక్షాల విమర్శలకు చెక్‌పెట్టారు. ఎనిమిదేళ్ల తర్వాత ఇపుడు తగ్గించాలని జ్ఞానోదయం అయిందని ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే, ఎనిమిదేళ్ల తర్వాత గుర్తుకువచ్చిందా అంటూ కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి చిదంబరం వంటినేతలు చేసిన విమర్శలకు మోడీ చెక్‌పెట్టారు. హఠాత్తుగాచేపట్టిన నిర్ణయాల వెనుక ఆంతర్యం ఏమిటని దేశంలో అనేక సమస్యలుచుట్టుముడుతుండగా అర్జంటుగా జిఎస్టీ సంస్కరణలపైనే ఎందుకు ఫోకస్ పెంచారన్నారు. కేవలం బీహార్ ఎన్నికలకోసమే ఇలాంటి నిర్ణయాలు అమలుచేస్తున్నారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ విధించిన 50శాతం సుంకాలను భర్తీచేసుకోడానికే ఈ చర్యలు అంటూ విమర్శించిన సంగతి తెలిసిందే.



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన డి.సిఎం భట్టి

# ఎఫ్ఆర్‌బిఎం రుణాలకు మినహాయింపు ఇవ్వాలి

## రాష్ట్రానికి ప్రత్యేక ఆర్థిక సాయం అందించండి

## గత రుణాలను రీస్ట్రక్చరింగ్ చేయాలి

## కేంద్ర ఆర్థిక మంత్రితో డిప్యూటీ సిఎం భట్టి భేటీ

హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త: వనరుల సమీకరణ నిమిత్తం రుణాల సేకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఆర్‌బిఎం) నుండి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ సర్కార్ కేంద్రాన్ని కోరింది. నిర్మాణం, అనుబంధ పెట్టుబడుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రయోజన కార్పొరేషన్ ద్వారా రుణాలు సేకరించాలని ప్రతిపాదిస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను గురువారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి వివిధ అంశాలపై వినతిపత్రం అంద చేశారు. మానవనరుల అభివృద్ధిలో దీర్ఘకాలిక మూలధన పెట్టుబడి అని దీన్ని దృష్టిలో ఉంచుకుని తమ ప్రభుత్వం తీసుకునే రుణాలను రాష్ట్ర ఎఫ్ఆర్ బీఎం పరిమితుల నుంచి మినహాయించాలన్నారు. అంతేకాకుండా రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా గత ప్రభుత్వం అధిక వడ్డీతో తీసుకున్న రుణాల పరిమితిని సడలించాలని లోన్ రిస్ట్రక్చరింగ్ చేయాలని సూచించారు. ఇక పామాయిల్ పై విధించే సుంకం తగ్గించడం వల్ల రైతులు నష్టపోతున్నారని, దాన్ని పెంచాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రోగ్రామ్, దాని అనుబంధ పెట్టుబడులకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందజేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో విద్యా నాణ్యత, పిల్లల పోషకాహార సవాళ్లను పరిష్కరించడానికి ఈ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రోగ్రాం అని దాన్ని పరిశీలించి మద్దతు ఇవ్వాలన్నారు. తెలంగాణ జనాభాలో ఎక్కువ మంది సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన సమూహాలకు చెందినవారున్నారని, ఇందులో 56.33 శాతం మంది బిసి, 17.43 శాతం మంది ఎస్సీ, 10.45 శాతం మంది ఎస్టీలు ఉన్నారని తెలిపారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో తెలంగాణ ఒకటైనా, విద్యా, పోషకాహార రంగాలలో ఫలితాలు తక్కువగా ఉన్నాయని చెప్పారు. మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చాలా వరకు అద్దె ప్రాంగణాలు, చిన్న భవనాల్లో నడుస్తూ సమగ్ర మౌలిక సదుపాయాలు, విద్యా వనరులు లేకుండా ఉన్నాయని పేర్కొన్నారు. వీటిని పరిష్కరించడానికే రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ విధానాన్ని రూపొందించిందని చెప్పారు. ఇందులో భాగంగా 105 అత్యాధునిక, సాంకేతికత ఆధారిత రెసిడెన్షియల్ క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని తద్వారా 2.7 లక్షల మంది విద్యార్థులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తాయని పేర్కొన్నారు. అదే సమయంలో దాదాపు 5,250 పొరుగు ప్రభుత్వ పాఠశాలలకు మద్దతు ఇచ్చే కేంద్రాలుగా సుమారు 4 లక్షల మందికి పరోక్ష లబ్ది అందుతుంన్నారు. ఈ సమగ్ర విద్యా విధానం కోసం రూ.30,000 కోట్ల అంచనా వ్యయంగా తెలిపారు. ఈ పెట్టుబడి వల్ల అనేక రెట్లు ఎక్కువ సామాజిక, ఆర్థిక రాబడి లభిస్తుం దన్నారు. ఇది పిల్లలు, యువతలో ఇప్పటివరకు చేసిన అతిపెద్ద పెట్టుబడిగా తమ ప్రభుత్వం భావిస్తోందని వెల్లడించారు. వీటన్నింటి దృష్ట్యా ఎఫ్ఆర్‌బీఎం పరిమితుల నుంచి మినహాయింపును ఇచ్చినట్లయితే నిధుల సమీకరణకు మార్గం సగమం అవుతుందని స్పష్టంచేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కూడా అందించాలని కోరారు.

# ఉస్మానియా-53

>> పరిశోధనలపై వర్సిటీ వ్యూహాత్మకంగా పెడుతున్న శ్రద్ధ, ప్రయత్నాలకు ప్రతి ఫలంగా ఈ గౌరవాన్ని అందుకుంది. విశ్వవిద్యాలయాల విభాగంలో 2024లో ఉన్న 43వ స్థానం నుంచి 13స్థానాలు మెరుగుపరుచుకుని 30వ ర్యాంకు సాధించింది. రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని విశ్వవిద్యాలయాల విభాగంలో దేశంలో ఓయూ 7వ స్థానంలో నిలిచింది. ర్యాంక్ మెరుగుదలపై ఓయూ ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగరం మాట్లాడుతూ మెరుగైన ఓయూ ర్యాంకులు సమిష్టి కృషికి దక్కిన గౌరవమన్నారు. ఎన్ఐటి వరంగల్ ర్యాంకింగ్ 2024లో 53వ ర్యాంక్ నుండి ఇప్పుడు 63వ ర్యాంక్‌కు పడిపోయింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మొత్తం విభాగంలో దాని ర్యాంకింగ్ ఒక స్థానం తగ్గి 26వ స్థానానికి పడిపోయింది. ఐఐటి హైదరాబాద్ తన 12వ ర్యాంకును యథావిధిగా నిలుపుకుంది. ఐఐటి మద్రాస్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగింది, ఆ తరువాత వరుసగా 2, 3 స్థానాల్లో ఐఐఎస్‌సి, ఐఐటి బాంబే నిలిచాయి. అయితే ఈ సంవత్సరం ఐఐఐటి హైదరాబాద్ ర్యాంకింగ్ విభాగంలోకి ప్రవేశించింది, దేశంలో 74వ స్థానాన్ని, విశ్వవిద్యాలయ విభాగంలో 89వ స్థానాన్ని దక్కించుకుంది. తెలంగాణ నుండి ఇంజనీరింగ్ సంస్థల్లో ఐఐటి హైదరాబాద్ 7వ ర్యాంకును, ఎన్ఐటి వరంగల్ (28), ఐఐఐటి హైదరాబాద్ (38), యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (74), ఎస్ఆర్ విశ్వవిద్యాలయం (91) జెఎన్‌టియు హైదరాబాద్ 94వ ర్యాంకును సొంతం చేసుకున్నాయి. ఫార్మసీ విభాగంలో ఎన్ఐపిఈఆర్ హైదరాబాద్ 5వ ర్యాంక్, అనురాగ్ విశ్వవిద్యాలయం 72వ ర్యాంకులను పొందాయి. న్యాయ సంస్థల విషయానికొస్తే, హైదరాబాద్‌కు చెందిన నల్సార్ లా యూనివర్సిటీవిశ్వవిద్యాలయంలో మూ డవ స్థానంలో నిలిచింది. వ్యవసాయ, అనుబంధ రంగ సంస్థలలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం గత సంవత్సరం 37వ స్థానంలో ఉండగా ఈ ఏడాది 24వ స్థానానికి ఎగబాకింది.

# జిఎస్టీ మినహాయింపు

>> కౌన్సిల్ ఫిట్‌మెంట్ కమిటీ, పన్ను మినహాయింపు కోసం ప్రతిపాదించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులతో కూడిన జీఎస్టీ కౌన్సిల్ ఈ ప్రతిపాదనను ఆమోదించింది. దీంతో రాష్ట్రపతి సచివాలయం ఎటువంటి పన్ను భారం లేకుండా ఈ వాహనాన్ని సమకూర్చుకోనుంది. ప్రస్తుతం రాష్ట్రపతి కాన్వాయ్‌లో మెర్సిడెస్ బెంజ్ ఎస్600 పుల్‌మ్యాన్ గార్డ్ లిమోసిన్ వాహనాన్ని వినియోగిస్తున్నారు. దీని స్థానంలో ఇప్పుడు అత్యాధునిక బీఎండబ్ల్యూ సెడాన్ చేరనుంది. ప్రస్తుతం వాడుతున్న కారులో బుల్లెట్ల నుంచి, పేలుళ్ల నుంచి రక్షణ కల్పించే వ్యవస్థలు, మల్టీ లేయర్ బుల్లెట్ ప్రూఫ్‌గ్లాస్, దాడులు జరిగినప్పుడు దానంతట అదే మూసుపోతాయి.

# మరింతగా పెరగనున్న భూముల ధరలు!

>> పరిధిలో మాత్రమే మార్కెట్ విలువ సవరణకు స్టాంపులురిజిస్ట్రేషన్ల శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది.అయితే సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగిన సమీక్షా సమావేశంలో రాష్ట్రమంతటా భూముల మార్కెట్ విలువలను సవరించాలని నిర్ణయించినట్లు సమాచారం.ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని మొత్తం 144 సబ్‌రిజిస్ట్రార్ల పరిధిలో భూముల మార్కెట్ విలువలను సవరించడానికి స్టాంపుల శాఖ కొత్త ప్రతిపాదనలను రూపొందిస్తోంది. దీని ప్రధాన ఉద్దేశ్యం ప్రభుత్వ ఆదాయాన్ని గణనీయంగా పెంచుకోవడం. కేవలం ఓఆర్ఆర్ లోపల, వెలుపల సవరణ చేపడితే ప్రభుత్వానికి దాదాపు రూ. 2 వేల కోట్లు అదనపు ఆదాయం వస్తుందని అంచనా వేశారు. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ విలువ సవరణ చేపడితే ఈ ఆదాయం రూ. 4 వేల కోట్లకు పైగా పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.అధికారులు ప్రస్తుతం ఏయే ప్రాంతాల్లో మార్కెట్ విలువను పెంచాలి,ఎక్కడ తగ్గించాలి అనే దానిపై కసరత్తు చేస్తున్నారు.హైదరాబాద్ నగరంతోపాటు దాని చుట్టుపక్కల జిల్లాల్లో బహిరంగ మార్కెట్ విలువ ఎక్కువగా ఉన్నచోట రిజిస్ట్రేషన్ల విలువను పెంచాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

# 120 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

>> కస్తూర్బాగాంధీ పాఠశాలల్లోని వారికి కూడా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించారు. అయితే అయిడెడ్ స్కూల్‌లో ఒక హెచ్‌ఎం, ఒక స్కూల్ అసిస్టెంట్, ఒక ఎస్‌జిటికి అవార్డులను ఎంపిక చేశారు. మోడల్ స్కూల్‌లో ఒక ప్రిన్సిపాల్, ఒక పిజిటి, ఒక టిజిటిలకు అవార్డులను ఎంపిక చేయాలనుకున్నప్పటికీ ప్రిన్సిపాల్‌గా ఎవరిని ఎంపిక చేయలేదు. ఒక పిజిటి, ఒక టిజిటిని అవార్డుకి ఎంపిక చేశారు. ఇక కెజిబివిల్లో ఒక స్పెషల్ ఆఫీసర్, ఒక పిజిసిఆర్‌టి, ఒక సిఆర్‌టిలను అవార్డులకి ఎంపిక చేయాలని భావించినప్పటికీ అర్హతలున్న వారు స్పెషల్ ఆఫీసర్, పిజిసిఆర్‌టిలు ఎవరు లేకపోవడంతో ఒక సిఆర్‌టిని ఎంపిక చేశారు. మొత్తం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకి రాష్ట్ర వ్యాప్తంగా 161 మంది ప్రతిపాదనలు రాగా వారిలో 49మందిని అవార్డులకి ఎంపిక చేశారు. రాష్ట్రంలోని 17 యూనివర్సిటీల్లో 26 మందిని ఎంపిక చేశారు. డిగ్రీ కాలేజీల్లో 29 మందిని ఎంపిక చేయగా వారిలో 27 మంది అధ్యాపకులు ఉండగా ఒకరు ఫిజికల్ డైరక్టర్(పిడి) ఒకరు లైబ్రేరియన్ ఉన్నారు. జూనియర్ కాలేజీల్లో 11 మందిని ఎంపిక చేయగా వారిలో నలుగురు ప్రిన్సిపాల్స్ ఉండగా ఏడు మంది జూనియర్ లెక్చరర్లు ఉన్నారు. నిజామ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) నుంచి ఒకరు ఉన్నారు. టెక్నికల్ విద్యకి సంబంధించి పాలిటెక్నిక్ కాలేజీల్లోని నలుగురు ఎంపిక కాగా వారిలో ఒకరు 2024 ఆగస్టులో రిటైర్డ్ అయిన ప్రిన్సిపాల్ ఉండగా మరో ముగ్గురు లెక్చరర్లు ఉన్నారు. మొత్తం 120మందికి నేడు ముఖ్యమంత్రి అవార్డులను అందించనున్నారు.

# నష్టం అపారం.. చేయండి సాయం

>> నివాసంలో కలసి పూర్తి వివరాలతో వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో ఆగస్టు 25-28 మధ్య భారీ వర్షాలు కురిశాయి. కామారెడ్డి, మెదక్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో వరదలు సంభవించి భారీ విధ్వంసం సృష్టించాయి.ఏకధాటిగా 72 గంటలు కురిసిన వర్షాల తీవ్రతతో రోడ్లు, రైల్వే ట్రాక్‌లు, కల్వర్టులు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు వంటి మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా సాధారణ జీవన విధానానికి అంతరాయం ఏర్పడిందని స్పష్టంచేశారు. ఈ పరిస్థితిని జాతీయ విపత్తుగా పరిగణించాలని కేంద్ర హోంమంత్రిని కోరారు. ఆర్అండ్‌బి రోడ్లకు రూ.785.59 కోట్లు, విద్యుత్‌ఇంధన శాఖకు రూ.40.73 కోట్లు, పంటలకు రూ.236 కోట్లు,నీటిపారుదల రంగంకు రూ.655.70 కోట్లు,పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రూ.377.43 కోట్లు, వైద్య,ఆరోగ్య శాఖ రూ.14.84 కోట్లు, పశుసంవర్ధక శాఖ కు రూ. 10 కోట్లు,మున్సిపల్ పరిపాలన రూ.1025 కోట్లు,అత్యవసర మరమ్మతులకు తక్షణ నిధుల అవసరం రూ.1500 కోట్లు10. ఇతర శాఖలుప్రభుత్వ ఆస్తులు రూ.300 కోట్లు, గృహనిర్మాణ శాఖ రూ.25 కోట్లు, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం రూ..23.43 కోట్లు. ప్రాథమిక అంచనా ప్రకారం రూ.5018.72 కోట్లు అని భావిస్తున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ఇప్పటివరకు రాష్ట్రంలో 22 మరణాలు సంభవించాయని, పాడి పశువుల మరణాలు, గృహ నష్టాలు, పంట నష్టాల గణన కొనసాగుతోందని మంత్రుల బృందం వివరించింది. అదేవిధంగా, వరద ప్రభావిత ప్రాంతాలను స్వయంగా సందర్శించి నష్టాలను అంచనా వేయాలని, కేంద్ర ప్రభుత్వ బృందాన్ని తెలంగాణకు పంపాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మొత్తం వనరులను సమీకరించి సహాయ చర్యలు చేపడుతుందని, ఏడు ఎన్డీఆర్ఎఫ్, 15 ఎస్టీఆర్ఎఫ్ బృందాలు, సుమారు 100 మంది సైనిక సిబ్బంది సహాయకార్యకలాపాలలో పాల్గొంటున్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణతో ప్రాణనష్టాన్ని సాధ్యమైనంతవరకు తగ్గించగలిగామని మంత్రులు పేర్కొన్నారు. వరద పరిస్థితి తగ్గి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఇది మరింత పెరిగేఅవకాశం ఉందని ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు.గత ఏడాది ఖమ్మం,ఇతర జిల్లాల్లో భారీ వర్షాల కారణంగా రూ.11,713 కోట్ల సహాయం కోరినప్పటికి నిధులు విడుదల కాలేదని మంత్రుల బృందం గుర్తుచేశారు. కేవలం సాధారణ నిధులే విడుదలయ్యాయని, దాంతో పునర్నిర్మాణంలో ఇబ్బందులు ఏర్పడ్డాయని వివరించారు. అందువల్ల గతంలో కోరిన రూ.11,713 కోట్లతో పాటు తాజా అంచనా రూ.5,018 కోట్లు పాతవికొత్తవి కలిపి మొత్తం రూ.16,732 కోట్లను కేంద్రం తక్షణమే విడుదల చేయాలని బృందం కోరారు. కేంద్రహోంమంత్రి అమిత్‌షా సానుకూలంగా స్పందించారని రాష్ట్ర ప్రతినిధి బృందం తెలిపింది.

## వారం - వర్జ్యం

05-09-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
త్రయోదశి రా.3.11
శ్రవణ రా.11.34
వర్జ్యం : రా.3.27-తె.5.00
దు.ఉ.8.25-9.15, 2) మ.12.32-మ.1.22
శుభసమయం : ఉ.6.30-7.15,సా.7.30-8.10
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** మీకు సానుకూల పడని వ్యవహారాలు అనూహ్యంగా సానుకూలపడతాయి.

**వృషభం:** సమాజంలో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించడానికి కావలసిన ప్రణాళికలు సిద్ధం చేసుకొంటారు.

**మిథునం:** తనఖాలో ఉంచిన డాక్యుమెంట్లను విడుదల చేసుకుంటారు. వాహనయోగం.

**కర్కాటకం :** ఇతరులకు సైతం సహాయ సహకారాలు అందించగలుగుతారు. వస్తు సేకరణ.

**సింహం:** వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలు సానుకూలంగా ఉంటాయి. వివాహాది శుభకార్యాలకు హాజరవుతారు.

**కన్య :** వీసా పాస్‌పోర్ట్ అంశాలు కలిసి వస్తాయి. రాజకీయ విభేదములకు ఆస్కారమున్నది. జాగ్రత్త వహించండి.

**తుల :** స్వంత విషయములలో ఇతరుల జోక్యమును రానీయకండి. పంచాయితీలు మధ్యవర్తిత్వము రాణించదు.

**వృశ్చికం:** వ్యతిరేక వాతావరణంలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** నష్టం రావలసిన చోట నష్టం రాదు. స్పెక్యులేషన్ మధ్యస్తంగా ఉంటుంది.

**మకరం:** కొద్దిపాటి మానసిక ఆందోళనకు గురి చేసినా, ఆచరణలో చెడుఫలితాలను మాత్రం ఇవ్వదు.

**కుంభం:** విదేశాలలోని మీ బంధుమిత్ర వర్గ సహాయసహకారాలు అందుతుంటారు.

**మీనం :** ముఖ్యమైన జటిలమైన సమస్యలు పరిష్కారమవుతాయి. వాహనసౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ముగ్గురు పిల్లలను హతమార్చి తండ్రి ఆత్మహత్య!

## కుటుంబకలహాలే కారణమా?

### తాండ్ర శివారులో మోక్షిత, సూర్యతండాలో మరో ఇద్దరి మృతదేహాలు

**కల్వకుర్తి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** కన్నబిడ్డలను కంటికిరెప్పలా చూసుకోవాల్సిన ఆ తండ్రి.. ఆ చిన్నారులను పెట్రోల్ పోసి అతికిరాతకంగా కాల్చి చంపాడు. ఆ తర్వాత తాను ఆత్మహత్య చేసు కున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా ఎర్రగుంట పాలెం మండలం పెద్దబోయపల్లికి చెందిన గుత్తా వెంకటేశ్వర్లు(35)కు, భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్యతో గొడవపడిన గుత్తా వెంకటేశ్వర్లు కాలయముడిగా మారాడు. వెల్దండ మండలం పెద్దాపూర్ సమీపం లోని చెరువు వద్ద వెంకటేశ్వర్లు ఆత్మహత్య చేసుకోవడం తో ఈ నెల 2న వెల్దండ ఎస్సై కురుమూర్తి సంఘటన స్థలాన్నికి చేరుకొని గుర్తుతెలియని శవంగా భావించి పంచా నామా నిర్వహించిన అనంతరం గుత్తా వెంకటేశ్వ ర్లుగా గుర్తించారు. ఈ క్రమంలో హాజీపూర్ నుంచి పలు ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలించి అచ్చంపేట, ఉప్పు నుంతల, వెల్దండ పోలీసులు బృందాలుగా ఏర్పడి పిల్లల కోసం వెతి కారు. అల్లారు ముద్దుగా చూసు కోవాల్సిన తన ముగ్గురు పిల్లలను కుటుంబ సమస్యల కారణంగా గత నెల 3న వారితో దోర్నాల మీదుగా డిండికి బైక్‌పై వచ్చి వర్షిణి(6), శివధర్మ(4) లను అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం సూర్య తండా సమీపం లోని గుంటల ప్రాంతంలో తీసుకెళ్లి పెట్రోల్ పోసి తగులబెట్టాడు. మరో కుమార్తె మోక్షిత(8)ను కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామ శివారులో పెట్రోల్ పోసి హతమార్చాడు.



చిన్నారులు వర్షిణి, శివధర్మ, మోక్షిత (ఫైల్)


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**టెండర్ నం. : 21_2025_26_Sr.DEE_Tr_HYB, తేది : 02-09-2025** PUB/1074

భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ట్రాక్షన్/హైదరాబాద్ వారు టెండర్ నం. 21_2025_26_Sr.DEE_Tr_HYB, తేదీ: 02.09.2025, ముగింపు తేదీ: 24.09.2025, 15:00 గం. ఎదుట ఇ-టెండర్లు కోరుతున్నారు. బిడ్డర్లు వారి ఒరిజినల్/సవరించబడిన బిడ్స్ ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే దాఖలు చేయగలరు. మేన్యువల్ ఆఫర్లు ఈ టెండర్‌కు అనుమతించబడవు. అటువంటి మేన్యువల్ ఆఫర్లు వచ్చినా పరిగణించుకోబడవు.

క్ర.సం.: 1, పని వివరణ: హైదరాబాద్ డివిజన్: హైదరాబాద్ డివిజన్ యొక్క KCG - FM సెక్షన్‌లో OHE అభివృద్ధితోసహా కేటినరీ వైర్ (65 చ.మి.మీ) యొక్క రిప్లేస్‌మెంట్.

సుమారు ధర (రూ): 70,66,423.80/-, బయానా (రూ): 1,41,300.00/-, పూర్తి చేయు కాలం: 04 నెలలు, ముగింపు తేదీ: 24.09.2025

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in

టెండర్ యొక్క పూర్తి వివరాలను చూడగలిగే నోటీసు బోర్డు స్థానం: సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ కార్యాలయం/ట్రాక్షన్/హైదరాబాద్, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్ -500025

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్, హైదరాబాద్

A1348

తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద చూడవచ్చును.


# మహమ్మద్ ప్రవక్త బోధనలు సకల మానవాళికి ఆచరణీయం

### మిలాద్-ఉన్-నబీ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్త బోధనలు సకల మానవాళికి సదా ఆచరణీయమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మిలాద్–ఉన్–నబీ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి, ప్రేమ, సహనం, త్యాగం, సేవ మార్గంలో జీవించాలనే అల్లాహ్ సందేశాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్ ఉన్ నబీ ముస్లింలకు అత్యంత పవిత్రమైన రోజు అని అన్నారు. మిలాద్‌ఉన్‌నబీ పర్వదినం సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ ముస్లిం సోదర, సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ప్రవక్త బోధనలు కేవలం ముస్లింలకే కాకుండా సకల మానవాళి ఆచరించ దగిన మార్గదర్శక సూత్రాలని, సమాజంలో సామరస్యాన్ని, మానవతా విలువలను పెంపొందించే దిశగా ప్రవక్త బోధనలు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయని ఆయన అభిప్రా యపడ్డారు.

# రైతుల సమస్యలను పరిష్కరించండి

### కేంద్రానికి వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా శీతారామన్‌ను గురువారం కలిసి వినతిపత్రం సమర్పిం చారు. వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, ఉద్యానవనాల కోసం మైక్రో ఇరిగేషన్ పరికరాలపై విధిస్తున్న 12 జీఎస్టీని పూర్తిగా మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం వసూలు చేస్తున్న ఈ జీఎస్టీ వల్ల ముఖ్యంగా చిన్న, సన్న రైతులు ఆధునిక పరికరాలను కొనుగోలు చేయలేకపోతు న్నారన్నారు. అలాగే ఇటీవల క్రూడ్ పామ్ ఆయిల్‌పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 27.5 నుంచి 16.5 కి తగ్గించడం రైతులకు తీవ్ర సమస్యగా మారిందని చెప్పారు. దీని వల్ల దేశీయ ధరలు క్షీణించి రైతులకు చెల్లించే ఎఫ్ఎఫ్‌బిఎస్ ధరలపై ప్రతికూల ప్రభావం చూపుతోందని తెలిపారు. 2018లో ఉన్నట్లుగా 44 దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఇక ఉత్పత్తి వ్యయం ఎక్కువగా ఉండడంతో పాటు, హ్యాండ్లూమ్ ఉత్పత్తులపై 5 జీఎస్టీ విధించడం నేతన్నల ఉత్పత్తులు మార్కెట్లో పోటీ తట్టుకోలేని పరిస్థితిని తెచ్చిందని పేర్కొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
**ఫారం-VII**

**(Declaration) రూఢీ ప్రకటన**

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

Gaz No. 122/2025
Gaz. No. G2/721/2025 తేది: 21.08.2025

నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలములోని చెర్కూరు గ్రామము వద్ద ప్యాకేజి నెం. 29 డిస్ట్రిబ్యూటరీ-82 మేజర్ 33 గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ. 0.31 గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరీ-82 మేజర్ 33 కెనాల్ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కావున ఎ. 0.31 గుం. భూమి డిస్ట్రిబ్యూటరీ-82 కెనాల్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

గ్రామము : చెర్కూరు మండలం : వెల్దండ జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ సబ్ డి. నెం. | పట్టా/ ఇనాం etc., | భూమి రకం మెట్ట/ తరి/ బీడు | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము/ ఎ. గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏదైన హక్కులు గల ఇతర వ్యక్తులు | తూ | ప | ఉ | ద | చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 652/1 | పట్టా | మెట్ట | 0.11 | మోహన్‌రెడ్డి తండ్రి (0.02) ఎల్లయ్య తండ్రి పర్వతాలు(0.09) కోడెల కొండలు తండ్రి అంజయ్య ... [illegible] | 553 | 627 | 652/2 | 551 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | [illegible] | పట్టా | మెట్ట | 0.20 | [illegible] | 547 | [illegible] | [illegible] | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తము | 0.31 | | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ కమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ | సం/- అదనపు కలెక్టరు నాగర్‌కర్నూల్ | సం/- జిల్లా కలెక్టరు నాగర్‌కర్నూల్

DIPR.RO.NO: 568/LA/PP/Advt/Pub/2025-26


# గ్లోబల్ డిజిటల్, ఇన్నోవేషన్ హబ్‌గా తెలంగాణ

### లక్ష్యసాధనలో కీలక భాగస్వామిగా ఉండండి

### ఎఐ ఆర్‌అండ్‌డి సెంటర్‌ను ఏర్పాటు చేయండి

### డీప్-టెక్, ఏఐ స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టండి

### యుఎఇ ప్రభుత్వాన్ని కోరిన మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణను గ్లోబల్ డిజిటల్, ఇన్నోవేషన్ హబ్‌గా మార్చాలని తమ ప్రభుత్వం సంకల్పించిందని, ఈ లక్ష్య సాధనలో యూఏఈ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆహ్వానించారు. యూఏఈ పర్యటనలో భాగంగా ఆ దేశ మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఫర్ ఏఐ, డిజిటల్ ఎకానమీ అండ్ రిమోట్ వర్క్ అప్లికేషన్స్ ఒమర్ బిన్ సుల్తాన్ అల్ ఓలామాతో గురువారం ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణను 'ఏఐ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్'గా తీర్చి దిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టబోతున్న ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, ఏఐ ఇన్నోవేషన్ హబ్ తదితర ప్రాజెక్టుల గురించి ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. దేశంలోనే తొలిసారిగా అందుబాటులోకి తెచ్చిన ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్ వల్ల ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ప్రభుత్వ పాలన తదితర రంగాల్లో కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు. హైదరాబాద్‌లో తెలంగాణ భాగస్వామ్యంతో ఏఐ ఆర్‌అండ్‌డి సెంటర్‌ను ప్రారంభించేందుకు ముందుకు రావాలని యూఏఈ మంత్రి ఒమర్ బిన్ సుల్తాన్ అల్ ఓలామాను ఆహ్వానించారు.

**నానో జిసిసిలు, డిజిటల్ హబ్స్ ఏర్పాటుకు..**

తెలంగాణ భారతదేశంలో నాలుగో అతిపెద్ద యూఏఐ ఆర్థిక వ్యవస్థగా ఉందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. జూలై 2025 నాటికి 1.26 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయి. చెల్లింపులు, బ్లాక్‌చెయిన్, డిజిటల్ వాణిజ్యంలో కొత్త ఆవిష్కరణలకు ఫిన్‌టెక్ శాండ్‌బాక్స్ అందుబాటులో ఉంద న్నారు. ఈ నేపథ్యంలో యూఏఈ డిజిటల్ ఆర్థిక సంస్థలకు భారత్‌లో ప్రవేశ కేంద్రంగా హైదరాబాద్ అన్ని రకాలుగా అనుకూలంగా ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు యూఏఈ మంత్రి యూఏఐ మంత్రి ఒమర్ బిన్ సుల్తాన్ అల్ ఓలామాకు వివరించారు. జిసిసిల ఏర్పాటుకు తెలంగాణ అన్ని రకాలుగా అనుకూలమని, ఇక్కడ యూఏఐ కంపెనీలు నానో జిసిసిలు, డిజిటల్ హబ్స్‌ను ప్రారంభించేలా చొరవ చూపాలని కోరారు.

**తెలంగాణ- యుఎఇ ఫ్యూచర్ స్కిల్స్ అకాడమీ..**

డీప్–టెక్, ఏఐ స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టడానికి యూఏఈ సావరిన్ ఫండ్స్, వెంచర్ క్యాపిటల్ సంస్థలకు మంచి అవకాశాలు ఉన్నాయని సూచించారు. ఏఐ, స్టార్టప్ సమ్మిట్‌ను యూఏఈతో కలిసి నిర్వహించేందుకు తెలంగాణ ఆసక్తిగా ఉందని, ఇందుకు సహకరించాలని కోరారు. స్మార్ట్ మొబిలిటీ, లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ, గృహ నిర్మాణం, ఇగవర్నెన్స్ తదితర రంగాల్లో ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టేందుకు యూఏఈ సంస్థలు మంచి అవకాశాలున్నాయని చెప్పారు. గేమింగ్‌లో తెలంగాణ–యూఏఈ ఫ్యూచర్ స్కిల్స్ అకాడమీ ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని మంత్రి శ్రీధర్ బాబు యూఏఈ ప్రభుత్వాన్ని ఆహ్వానించారు.

**స్టార్ గేట్ ప్రాజెక్టులో భాగస్వామ్యం అవ్వండి: యుఎఇ మంత్రి ఓమర్ బిన్ సుల్తాన్**

అల్ ఓలామా తెలంగాణను గ్లోబల్ డిజిటల్, ఇన్నోవేషన్ హబ్‌గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను యూఏఐ మంత్రి ఒమర్ బిన్ సుల్తాన్ అల్ ఓలామా ప్రశంసించారు. ఏఐ, డిజిటల్ ఎకానమీ, క్లౌడ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, గేమింగ్ తదితర రంగాల్లో తెలంగాణతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. 100 బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో యూఏఈ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న ఏఐ ఆధారిత 'స్టార్ గేట్' ప్రాజెక్టు గురించి మంత్రి శ్రీధర్ బాబుకు వివరించారు.


తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూ సేకరణ) శాఖ

**ఫారం - 6**
**(ప్రాథమిక ప్రకటన)**
(తెలంగాణ సవరణ చట్టం 2016లోని ఛాప్టర్ IIIఎలోని 10ఎ అనుసరించి)
(చట్టంలోని సెక్షన్-11 క్రింద దీనిలో 10ఎ మినహాయింపు కలదు)
(నిబంధన 6/12 చూడుము)

గెజిట్ నెం. 66/2025 తేది: 03.09.2025
జిల్లా కలెక్టరు యాదాద్రి భువనగిరి ఫైలు నెం. G/2442/2023 తేది : 30.08.2025
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (L.A), యాదాద్రి భువనగిరి ఫైల్ నెం.సి/09/2024 తేది:26.08.2025

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బొల్లేపల్లి గ్రామములో విస్తీర్ణం ఎ.7.12¾ గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం కాళేశ్వరం ప్రాజెక్టు, ప్యాకేజీ-16 నిర్మాణములో భాగముగా ప్రధాన కాలువ Km 69.829 నుండి 70.450 వరకు DLRB కి ఇరువైపులా ర్యాంపుల ఏర్పాటుకు అదనపు భూమి అవసరమైయున్నదని భావించినందున సదరు భూసేకరణ ప్రకటన జారీచేయనైనది.

ప్రభుత్వము ఉత్తర్వుల నెం. 35 I&CAD (LA.R&R/A2) శాఖ తేదీ: 30.06.2017 ద్వారా కాళేశ్వరం ప్రాజెక్ట్ కొరకు భూసేకరణ నష్టపరిహారం మరియు పునరుపాధి కల్పన (పారదర్శకత మరియు న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు) చట్టం 2013లోని ఛాప్టర్-II (సామాజిక ప్రభావ లెక్కింపు అధ్యయనం) మరియు ఛాప్టర్-III (ఆహార భద్రత పరిరక్షణ) వర్తింపు నుండి మినహాయింపు ఇవ్వనైనది.

ఇట్టి ప్రాజెక్ట్ పునరావాసం మరియు పునరుపాధి కల్పనకు అదనపు కలెక్టర్ (రెవిన్యూ) యాదాద్రి భువనగిరి గారిని కార్యనిర్వాహకునిగా (అడ్మినిస్ట్రేటివ్‌గా) నియమించనైనది.

కావున పైన తెలిపిన భాగముగా ప్రధాన కాలువ Km 69.829 నుండి 70.450 వరకు DLRB కి ఇరువైపులా ర్యాంపుల ఏర్పాటు నిర్మాణ నిమిత్తం యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం బొల్లేపల్లి గ్రామములో విస్తీర్ణం ఎ.7.12¾ గుంటల భూమి యొక్క వివరములు ఈ దిగువ చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

**షెడ్యూల్**

జిల్లా : యాదాద్రి-భువనగిరి మండలం : భువనగిరి గ్రామం : బొల్లేపల్లి

| సర్వే నెం. మరియు విస్తీర్ణం | భూమి రకం (ఖుష్కి/తరి /పట్టా/ ప్రభుత్వ భూమి) | పట్టాదారుని పేరు | తండ్రి పేరు | భూసేకరణ చేయు విస్తీర్ణము | చెట్ల రకం/ నిర్మాణం రకం |
|---|---|---|---|---|---|
| 625/ 0.32 | ఖుష్కి/ పట్టా | [illegible] వసంత భర్త : మేఘశ్యామ్ | [illegible] వసంత భర్త : మేఘశ్యామ్ | 0.18 | -- |
| | | [illegible] రఘుపతి తండ్రి: అంజయ్య | [illegible] రఘుపతి తండ్రి: అంజయ్య | 0.06 ½ | సమాధు లు-02 |
| | | కసకుంట్ల మల్లయ్య తండ్రి: గోపయ్య | కసకుంట్ల మల్లయ్య తండ్రి: గోపయ్య | 0.07 ½ | -- |
| 626/ 0.39 ¾ | ఖుష్కి/ పట్టా | [illegible] | [illegible] | 0.02 | -- |
| | | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 627/ 0.11 | ఖుష్కి/ పట్టా | [illegible] | [illegible] | 0.02 | [illegible] |
| 629/ 2.33 | ఖుష్కి/ పట్టా | [illegible] | [illegible] | 0.03 | [illegible] |
| 630/ 0.15 | ఖుష్కి/ పట్టా | [illegible] | [illegible] | 0.11 | [illegible] |
| 632/ 0.05 | ఖుష్కి/ పట్టా | [illegible] | [illegible] | 0.05 | -- |
| 633/ 0.07 ¾ | ఖుష్కి/ పట్టా | [illegible] మల్లారెడ్డి తండ్రి: ఎల్లారెడ్డి | భువనగిరి జయమ్మ భర్త : పాపయ్య | 0.07 | -- |
| | | బూరుగుల జంగయ్య తండ్రి: కిష్టయ్య | బూరుగుల జంగయ్య తండ్రి: కిష్టయ్య | 0.00 ¾ | గేట్,వాల్,తాటి చెట్లు-10,పైప్‌లైన్ |
| 703/ 0.08 ½ | ఖుష్కి/ పట్టా | బొబ్బల నర్సింహారెడ్డి తండ్రి: చంద్రారెడ్డి | బొబ్బల నర్సింహారెడ్డి తండ్రి: చంద్రారెడ్డి | 0.08 ½ | వేపచెట్లు-20, తాటిచెట్లు-20 |
| 750/ 0.02 ½ | ఖుష్కి/ పట్టా | [illegible] | [illegible] | 0.02 | [illegible] |
| 752/ 0.17 ¾ | ఖుష్కి/ పట్టా | [illegible] | [illegible] | 0.13 | [illegible] |
| 754/ 0.06 | ఖుష్కి/ పట్టా | [illegible] | [illegible] | 0.06 | [illegible] |
| 755/ 0.33 ¼ | ఖుష్కి/ పట్టా | బొబ్బల యాదిరెడ్డి తండ్రి: చంద్రారెడ్డి | గద్దం యాదయ్య తండ్రి: మల్లయ్య | [illegible] | షెడ్,రాక్‌వాల్,బోరు -01,వేపచెట్లు-4 బావి,ట్రాన్స్ ఫార్మర్ |
| | | | సందేలా రవీందర్ తండ్రి: చంద్రయ్య | | షెడ్,రాక్‌వాల్,బోరు -01,పైప్‌లైన్ తాడి చెట్లు-2, బావి |
| | | కాలువ | కాలువ | 0.02¼ | -- |
| | | | మొత్తం | 7.12¾ | |

భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్టపరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్టపరిహారాన్ని పొందే హక్కు 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) యొక్క నిబంధనలను అనుసరించి సంబంధిత వ్యక్తులు అందరికీ తెలియజేయుటకుగాను ఈ ప్రకటన జారీచేయడమైనది.

భూమి యొక్క ప్లాన్, ఏదైనా పని దినము మరియు పని వేళలలో జిల్లా కలెక్టర్, యాదాద్రి-భువనగిరి మరియు ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే.), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి-భువనగిరి జిల్లా వారి కార్యాలయంలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, యాదాద్రి-భువనగిరి గారు ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే.), విభాగము-2, యాదాద్రి-భువనగిరి జిల్లా గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం జిల్లా కలెక్టర్, యాదాద్రి-భువనగిరి గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రకటన జారీచేసిన తేది నుండి నోటిఫికేషనులో ప్రకటించిన భూములకు సంబంధించి ఎవరు ఎటువంటి లావాదేవీలు/తాకట్లు మొదలగు చర్యలు చేపట్టరాదు.

సదరు చట్టములోని సెక్షన్ (15) అనుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏవైనా అభ్యంతరాలు గానీ, ఆక్షేపణలుగానీ ఉన్నట్లయితే సేకరణలో ఉన్న భూమితో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైనా, పరిహారం నిర్ణయం కొరకు జరిపే సంప్రదింపుల వల్ల ప్రభావితులయ్యే వారెవరైనా ఇట్టి ప్రకటన జారీచేసిన తేది నుండి 60 (అరవై) దినములలోపు జిల్లా కలెక్టరు/అధీకృత అధికారి గారికి వారి అభ్యంతరములు వ్రాతపూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/-.ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే.), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా | సం/- అదనపు కలెక్టర్, యాదాద్రి భువనగిరి | సం/-. జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి

DIPR RO.NO: 576/LA/PP/Advt/Pub/2025-26


# సెక్యూరిటీల వేలం ద్వారా రూ.6 వేల కోట్లు సేకరించిన సర్కార్

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** సెక్యూరిటీ బాండ్లను విక్రయించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఇటీవలి వేలంలో రూ.6 వేల కోట్ల మేర రుణాన్ని సేకరించిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలిపింది. కొత్త రుణాలు ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి ఐదు నెలల్లో మొత్తం అప్పును బడ్జెట్‌లో పేర్కొన్న సంఖ్యలో 50 శాతానికి మించి పెంచుతాయని రిజర్వ్ బ్యాంక్ ఒక ప్రకటనలో తెలిపింది. 26 సంవత్సరాల నుండి 38 సంవత్సరాల వరకు కాలపరిమితితో ఈ రుణాన్ని సేకరించినట్లు వెల్లడించింది. అలాగే ఈ రుణ మొత్తం 7.72 శాతం, 7.4 శాతం మధ్య వడ్డీ రేట్లతో, ఒక్కొక్కటి రూ.1,500 కోట్ల విలువైన నాలుగు సెక్యూరిటీ బాండ్లను జారీల ద్వారా ఈ మొత్తాన్ని సేకరించినట్లు తెలిపింది.

జూలై 31 నాటికి, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రుణాలు రూ.24,669.88 కోట్లుగా ఉండగా, వార్షిక అంచనా బడ్జెట్‌లో మొత్తం రూ.54 వేల కోట్లు సేకరించనున్నట్లు పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం తన 2025-26 బడ్జెట్‌లో రూ.2,738.33 కోట్ల రెవెన్యూ మిగులును అంచనా వేసినప్పటికీ, జూలై చివరి నాటికి రూ.12,564.77 కోట్ల లోటును నమోదు చేసింది. 2026 ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక లోటును రూ.54,009.74 కోట్లుగా లక్ష్యంగా పెట్టుకున్నారు, అయితే జూలై చివరి నాటికి వాస్తవ సంఖ్య రూ.24,669.88 కోట్లుగా ఉంది.

# సిబిఐ విచారణ చేసి కెసిఆర్, హరీశ్‌రావులపై చర్యలు తీసుకోవాలి

### పిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్లు అవినీతి జరిగిందని కవిత స్వయంగా చెప్తుందని, లక్ష కోట్లు దోచుకుంది హరీష్ రావేనని, మా తండ్రి కెసిఆర్‌కు సంబంధం లేదని చెప్పడాని చూస్తుంటే కెసిఆర్‌ను, కెటిఆర్‌ను తప్పించాలని కవిత చూస్తుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం అన్నారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. మొత్తం దోపిడీ చేసింది సంతోష్ రావు అని కవిత అంటుందని, కెటిఆర్ సిరిసిల్లలో ఇసుక దందా చేసి వేల కోట్లు దోచుకుండు అని కవిత అంటుందన్నారు. మొత్తం రాష్ట్రాన్ని దోచుకుంది కెసిఆర్ కుటుంబమే అన్నారు.

# మద్యం సేవించి పాఠశాలకు ఉపాధ్యాయుడు!

### సస్పెండ్ చేసిన ఉన్నతాధికారులు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** విద్యార్థులకు పాఠాలు బోధించాల్సిన ఉపాధ్యాయుడు మద్యం సేవించి పాఠశాలకు హాజరయ్యాడు. పది మందికి ఆదర్శంగా ఉండాల్సిన ఉపా ధ్యాయుడు తప్పటడుగులు వేయడం తో అధికారులు సస్పెండ్ చేసి చర్యలు తీసుకు న్నారు. ఆసిఫాబాద్ జిల్లా లోని జైనూరు మండల పరిధిలోని సుకుతు పల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉంది. ఇదే పాఠ శాలలో జే విలాస్ అనే వ్యక్తి ఉపాధ్యా యుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. గత కొంతకాలంగా ఉపాధ్యాయుడు మద్యం సేవించి పాఠశాలకు హాజరవు తున్నాడు. అంతేకాకుండా పాఠాలు బోధించకుండా, విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అధికారులకు.. ఉపాధ్యాయుడు విలాస్‌పై ఫిర్యాదు చేశారు. అధికారులు విచారణకు ఆదేశించారు. విచారణ జరిపిన అనంతరం ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉపాధ్యాయుడిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఉన్న తాధికారులు తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వం
**ఫారం-VII**

**(Declaration) రూఢీ ప్రకటన**

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ) యూనిట్-I, నాగర్‌కర్నూల్ జిల్లా
భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

Gaz. No. 130/2025
సంఖ్య : G2/712/2025 తేది: 21.08.2025

నాగర్‌కర్నూల్ జిల్లా వంగూర్ మండలంలోని అన్నారం గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.2.32½ గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరీ కెనాల్-73 (MJR-8/ML-2) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్‌గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.2.32½ గుం. భూమి డిస్ట్రిబ్యూటరీ కెనాల్-73 (MJR-8/ML-2) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**షెడ్యూల్**

గ్రామము : అన్నారం మండలం : వంగూర్ జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర. నెం. | సర్వే నెం./ ఎస్. డి. నెం. | పట్టా/ ఇనాం etc. | భూమి రకం మెట్ట /తరి/ బీడు | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.గుం | పట్టాదారు పేరు అనుభవదారు పేరు మరియు ఏదైనా హక్కులు గల ఇతర వ్యక్తులు | తూ | ప | ఉ | ద | చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | వర్ణము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 125 | పట్టా | మెట్ట | 0.05 | కడిక నారాయణరెడ్డి తండ్రి:నర్సింహ్మారెడ్డి (0.05) కేతావత్ మంగి భర్త:పాండు ... [illegible] | 127 | 112 | 126 | 124 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 112 | పట్టా | మెట్ట | [illegible] | [illegible] | 125 | 113 | 117 | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 113 | పట్టా | మెట్ట | 0.07 | [illegible] | 114 | 111 | 117 | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 111 | పట్టా | మెట్ట | 0.00 1/2 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 114 | పట్టా | మెట్ట | 0.00 1/2 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 102 | పట్టా | మెట్ట | 0.27 | సంగారెడ్డి వెంకట్‌రెడ్డి తండ్రి: రంగారెడ్డి (0.27) ... [illegible] | 111 | 101 | 103 | 114 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 101 | పట్టా | మెట్ట | [illegible] | [illegible] | 102 | 99 | 100 | 114 | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 100 | పట్టా | మెట్ట | 0.19 | దారావత్ బాల్యా తండ్రి: చందు (0.10) ... [illegible] | 103 | 99 | 108 | 101 | లేవు | లేవు | లేవు | లేవు |
| 9 | 99 | పట్టా | మెట్ట | 0.06 | గోవర్ధన్‌రెడ్డి (0.001/2) ... [illegible] | 101 | VB | 100 | 101 | లేవు | లేవు | లేవు | లేవు |
| 10 | Road | రోడ్డు | రోడ్డు | 0.01 1/2 | రోడ్డు (0.01 1/2) | 100 | 166 | 164 | 99 | లేవు | లేవు | లేవు | లేవు |
| 11 | 166 | పట్టా | మెట్ట | 0.01 | పొద్ద బిచ్చయ్య (0.01) ... [illegible] | 165 | VB | 164 | Road | లేవు | లేవు | లేవు | లేవు |
| | మొత్తము | | | ఎ.2.32 1/2 గుం | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ కమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/-. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ | సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్ | సం/-. జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO.NO: 563/LA/PP/Advt/Pub/2025-26

వార్త

ఐకమత్యం ద్వారా చిన్న చిన్న రాజ్యాలు అభివృద్ధి చెందుతాయి. కాని విభేదాలు జనిస్తే పెద్దపెద్ద దేశాలే సర్వనాశనమౌతాయి.

-టాల్‌స్టాయ్

# ధర్నాలతో సామాన్యులు విలవిల!

ఎంకిపెల్లి సుబ్బిచావుకు వచ్చిన్నట్లుంది ఎందరో నాయకులు ఆత్మబలిదానంతో నిర్విరామకృషితో సాధించిపెట్టిన సమ్మె, రాస్తా రోకో, ధర్నాలు వంటి నిరసన కార్యక్రమాలు కొన్నిసార్లు సామాన్యుల జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఏ నిబంధనలు అంటూ లేకుండా ఎవరికి వారు ఎక్కడపడితే అక్కడ అప్పుడు ఈ కార్యక్రమాలు చేపడుతుండడంతో సాధారణ ప్రజలు అల్లాడిపోతున్నారు. అపరిష్కృతంగా తమ సమస్య పరిష్కారం కోసం ఒక నిర్దిష్ట కార్యక్రమం ప్రకారం ముందు తెలిపి సమ్మెలు, ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించడంలో కొంత అర్థముంది. అందుకు అన్ని వర్గాలు సహకరించాల్సిన అవసరం ఉంది. అదికూడా చర్చల ద్వారా తమ సమస్యలు పరిష్కారం కానప్పుడు, మరో దారి లేనప్పుడు సమ్మె మార్గాన్ని ఎంచుకోవడంలో తప్పుపట్టలేం. కానీ చెప్పాపెట్టకుండా ఆకస్మికంగాఇలాంటి కార్యక్రమాలు చేపడితే సామాన్య ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరం. ఎవరికి ఏ సమస్యలు వచ్చినా రోడ్లమీదకు వచ్చేస్తున్నారు. రాకపోకలను స్తంభింప చేస్తున్నారు. గంటల తరబడి రోడ్ల మీదనే గడపడం ప్రయాణికులు తట్టుకోలేకపోతున్నారు. ఆస్పత్రిలో సరైన చికిత్స అందలేదనో, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు పెరిగాయనో ఇక రకరకాల కారణాలతో ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా పది, ఇరవై మంది గుమ్మిగూడి రాకపోకలు స్తంభింపచేయడం మామూలైపోయింది. నగరాల్లోనే కాదు పట్టణాల్లోనూ కాదు, చివరకు పల్లెల్లో కూడా రోడ్డుకు అడ్డంగా వస్తున్నారు. పోలీసు స్టేషన్‌లో దౌర్జన్యం జరిగిందని, ఆ పోలీసు అధికారిపై చర్య తీసుకోవాలని ఆ మధ్య ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు మూడుగంటలసేపు గ్రామస్తులు వాహనాలకు అంతరాయం కలిగించారు. ఇలా దేశవ్యాప్తంగా రాస్తారోకోలకు అంతేలేకుండాపోతున్నది. ఇందువల్ల ప్రయాణికులు ఎంత బాధపడుతున్నారో వారు గ్రహించడం లేదు. ముఖ్యంగా ఆస్పత్రికి వెళ్లే రోడ్డు సకాలంలో చేరుకోలేక వైద్యసహాయం అందక ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. ప్రతి సమస్యకు సమ్మె రాస్తారోకోలు చేస్తే తప్ప ప్రభుత్వ దృష్టిని ఆకర్షించలేమనే నమ్మకం రానురాను పెరిగిపోతుండడంతో ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. అసలు ప్రభుత్వాలు సకాలంలో చర్యలు తీసుకొని సమస్య పరిష్కారంవైపు అడుగులు వేస్తే ఇటువంటివి జరిగే అవకాశాలుండవు. తాజాగా తెలుగు రాష్ట్రాల్లో ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి యూరియా అవసరం ఉందనే విషయం పాలకులకు తెలియందికాదు. కొరత లేకుండా చూసుకుంటామని హామీ కూడాఇచ్చారు. కానీ తీరా వరినాట్లు అన్నీ పూర్తయి యూరియా వేయాల్సిన తరుణంలో అధికారులు చేతులెత్తేశారు. దీంతో పలు రాష్ట్రాల్లోనూ ముఖ్యంగా తెలంగాణలో రైతులు రాత్రింబవళ్లు వేచిచూసి చివరకు ఎక్కడికక్కడ రాస్తారోకోలకు దిగారు. అన్నదాతలు ఎలాంటి సమస్యలు వచ్చినా తమలోతాము బాధపడడం తప్ప ఇతరులకు ఇబ్బంది కలిగించే చర్యలు సహాజంగా చేపట్టరు. కానీ వారు కూడా ఇప్పుడు ధర్నాలకు దిగారు. ఇలా రాస్తారోకోలు, ధర్నాలు చేస్తే తప్ప తమ సమస్యలవైపు పాలకపెద్దలు దృష్టి సారించరనే నమ్మకం వారిలో కూడా ఏర్పడింది. ఏదిఏమైనా ధర్నాలు, రాస్తారోకోలు రానురాను పెరిగిపోతున్నాయి. పేద, మధ్య తరగతి ప్రజల్లో వీటిపట్ల అసహనం కూడా పెల్లుబుకుతున్నది. ఈ సమ్మెలు, నిరసన కార్యక్రమాల ఆవిర్భావానికి ఎంతో సుదీర్ఘచరిత్ర ఉంది. ఎన్నో పోరాటాల అనంతరం మరెందరో మహానుభావుల అవిరామకృషి, త్యాగాలతో ఈ సమ్మె, నిరసన కార్యక్రమాలు చేపట్టే హక్కు లభించింది. ఆనాటి సమ్మెలకు, నిరసన కార్యక్రమాలకు ప్రజల మద్దతు ఉండేది. ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా సాధ్యమైనంతవరకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకునేవారు. కొందరు ఈ హక్కులను సద్వినియోగం చేసుకోవడం లేదేమోననిపిస్తున్నది. ఇక పార్టీల గురించి చెప్పాల్సిన పనిలేదు. అధికారంలో ఉన్నప్పుడు ఒకతీరు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొక తీరుగా వ్యవహారిస్తున్నాయి. వ్యక్తిగత సమస్యలతో కూడా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇది గ్రామాలకు కూడా పాకింది. గ్రామాల్లో వీధి లైట్లు వెలగడం లేదనో, మురికి కాలువలు శుభ్రం చేయడం లేదనో రోడ్లపైకి వచ్చేస్తున్నారు. అందువల్ల ప్రయాణికులు పడుతున్న కష్టాలను, ఇబ్బందులను పట్టించుకోవడం లేదు. చివరకు ఇంటి నుంచి బయలుదేరిన వారు గమ్యానికి చేరడానికి ఎంత సమయం పడుతుందో ఏ రాస్తారోకోలో ఇరుక్కుపోతారో, ఆ తర్వాత ట్రాఫిక్ ఎంతసేపటికి క్లియర్ అవుతుందో చెప్పలేని దుర్భర పరిస్థితుల్లో హైదరాబాద్ నగరవాసులు అల్లాడుతున్నారు. ముఖ్యంగా అత్యవసరంగా ఆస్పత్రికి వెళ్లేవారు, సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఎంతో ముందుగా టిక్కెట్లు బుక్ చేసుకొని సకాలంలో రైల్వేస్టేషన్‌కు చేరుకోవాలని తపనపడుతున్నవారు. విమానప్రయాణికులు, కార్యలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యాలయాలకు వెళ్లే విద్యార్థులు అన్నింటికంటే ముఖ్యంగా పరీక్షల కాలంలో విద్యార్థులు పడుతున్న టెన్షన్ అంతా ఇంతా కాదు. ఒకరేమిటి రాస్తారోకోలో ఇరుక్కొని లక్షలాది మంది పడే మానసిక ఒత్తిడి వర్ణనాతీతం. సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో ఏమాత్రం తప్పులేదు. కాని దానికో పద్ధతి ఉండాలి. దాన్ని ఆచరించాలి. అంతేకాని తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తామనడం సమంజసం కాదు. ప్రజలను ఇబ్బంది పెట్టడం ఏ రకంగా న్యాయం కాదు. పెద్దలందరూ విజ్ఞతతో ఆలోచించాల్సిన తరుణమిది.

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంత వరకూ విజయం సాధించలేడు.



ఎమర్సన్

ఎక్కువ తక్కువలు, కుల, మత భేదాలు ఉండటం మానవ జాతికి అవమానకరం.



మహాత్మా గాంధీ

# ప్రజావాక్కు



### జాగ్రత్తే రక్షణ

ఇటీవలి కాలంలో పెట్టుబడుల పేరుతో జరుగుతున్న సైబర్ మోసాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చిన కొన్నికేసులు డిజిటల్ ప్రపంచంలో మనం ఎంత అప్రమత్తంగా ఉండాలో గుర్తు చేస్తున్నాయి. మోసగాళ్ల ప్రముఖ ఆర్థిక సంస్థల పేర్లు వాడి సోషల్ మీడియాలో నకిలీ ప్రకటనలు పెడుతున్నారు. ఆకర్షణీయమైన లింకుల ద్వారా వాట్సాప్ గ్రూపులకు చేర్చి, పెట్టుబడులు పెట్టమని ప్రోత్సహిస్తున్నారు. ప్రారంభంలో చిన్న మొత్తాలు వెనక్కి ఇవ్వడం ద్వారా నమ్మకం కలిగించి, ఆ తర్వాత పెద్ద మొత్తంలో డబ్బు వసూలు చేసి ఖాతాలను బ్లాక్ చేస్తున్నారు. ఈ విధంగా అనేక మంది తమ కష్టార్జిత సొమ్మును కోల్పోతున్నారు. అధికారుల ప్రకారం అసలు ఆర్థిక సంస్థలు ఎప్పుడూ మూడో వ్యక్తుల ఖాతాలకు డబ్బు పంపమని అడగవు.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### వైద్యులకు సదుపాయాలు కల్పించాలి

వైద్యుడు మనిషి ప్రాణం కాపాడే దేవుడు. ఆ అవకాశం అందరికీ రాదు. వైద్యవిద్య తర్వాత ఉన్నత పట్టా పొందిన వారికి సీనియారిటీ, మెరిట్ ప్రకారం వైద్యుల ఖాళీలు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో కూడా ఉండొచ్చు. ఆ పోస్టులకువారిని నియామకం జరిగినప్పుడు పట్టణ ప్రాంతాల్లో ఉన్నసదుపాయాలు అక్కడ ఉండవు. కావున ఆ విధి నిర్వ హణ ఒక అవకాశంగా తీసుకొని, యవ్వనంలో ఆ ప్రజలకు సేవచేసే భాగంగా వారు తమ సేవలను అందించి ప్రజల మన్ననలు పొందాలి. సదుపాయాలను సరిబెట్టుకోవటం మన అవగాహన,ఓపికమీదే ఉంటుంది.

- బొల్లోజు మేఘనాధం, విశాఖపట్నం

### విధుల పట్ల నిర్లక్ష్యం

రాష్ట్రంలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారుల్లో విధుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం నిత్యం పత్రికావార్తల్లో చోటు చేసుకుంటున్నాయి. మరో వైపు అసలు కోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తున్నారు. ఈజాడ్యం అన్ని శాఖలకు విస్తరించింది. కొంతమంది అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావడానికి కావాలని తప్పుడు నిర్ణయాలు చేస్తున్న వైనాలు వెలుగు చూస్తున్నాయి. ప్రభుత్వంఇలాంటివారిని డిస్మిస్ చేయాలి.

- కె.రామారావు, నల్గొండజిల్లా

### అమెరికా వాగుడుకి ఎస్.సి.ఓ. విరుగుడు

ఏ దేశం అభివృద్ధి చెందాలన్నా భద్రత, శాంతి, స్థిరత్వం, కీలకమని, మానవత్వానికే పెనుసవాలుగా ఉన్న ఉగ్రవాదం, వేర్పాటువాదంపై ఐక్యంగా పోరాడాలని, పరస్పర మన్నన, విశ్వాసం, సున్నితత్వంప్రాతిపదికన సంబంధాలను పెంచుకునేందుకు కట్టుబడాలన్న భారత్ పిలుపు, ఆర్థిక అభివృద్ధిపై కేంద్రీకరించి, ప్రత్యర్థులుగా కాకుండా భాగస్వాములుగా ఉండాలని, ఇరు దేశాల సంబంధాలు మరింతగా వృద్ధి చెందాలన్న చైనా ఆకాంక్ష పరస్పర ప్రాధాన్యతలకు అద్దంపట్టేవే. ప్రచ్ఛన్నయుద్ధ మానసిక స్థితి నుంచి బయటపడాలని, అంతర్జాతీయ సంబంధాల్లో అదిరించే, బెదిరించే ఎత్తుగడలు, కూటముల ఘర్షణలు సాగవని, మనదేశంసంయమనంతో వ్యవహరిస్తున్నా, అంతర్గత వ్యవహారాల్లోతలదూర్చుతూ తరచూ వాచాలత్వం ప్రదర్శిస్తున్న ట్రంప్, అమెరికా వాణిజ్య సలహాదారు పీటర్ నవారో లాంటి వారిని ఈ పరిణామాలు మరింత కలవరపెట్టేవే.

-డా.దన్నాన అప్పలనాయుడు,చీపురుపల్లి

### విద్యార్థులపై ఒత్తిడి పెంచకండి

ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలను ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు నిర్వహించాలి. వాటి నిర్వహణ తీరును చూసి ప్రభుత్వ అనుమతితో, ఎలాంటి లాభాపేక్ష లేకుండా నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ హెక్టార్లలో నడపబడుతున్న ప్రైవేటు కార్పొరేట్ స్కూల్స్ ప్రభుత్వం విధిస్తున్న మార్గదర్శకాలు విధిగా పాటించాలి. కానీ అందుకు విరుద్ధంగాఈరోజుల్లో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు తీరును ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలల్లో విద్యార్థిని విద్యార్థుల మీద ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మీద రుద్దాలని ఉన్నతాధికారులు చూడడం సరైనదికాదు. ఎక్కువ సమయం పాఠశాలలో ఉండాలని, యూట్యూబ్లో వెబినియార్లు చూపించాలని చెబుతూ ఉన్నారు. దీనివల్ల ఎలాంటి ప్రయోజనం లేదు.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### మూర్ఛ అనేది వైకల్యం కాదు

మూర్ఛ అనేది వైకల్యంకాదు అని కేంద్రప్రభుత్వం స్పష్టం చేయడం సంతోషకరం. తెలంగాణ రాష్ట్రంలో మూర్ఛ పేరుతో వైకల్యం పేరుతోఆసరా పెన్షన్‌లను రద్దుచేయాలి. ప్రభుత్వం నుండి పొందిన రుణాలను వారి వ్యక్తిగత రుణాలుగా పరిగణించి వాయిదా పద్ధతిలో చెల్లించేవిధంగా ప్రభుత్వం చూడాలి. మూర్ఛ వ్యాధి పేరుతో ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించాలి.

-రాపాక రవీందర్, జనగాం

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# నేర్పించాలంటే నేర్చుకోవాల్సిందే!

**తరగతి గదుల్లోనే భావి భారత పౌరుల భవిష్యత్తు తీర్చిదిద్దబడుతుందన్న విషయం తెలిసిందే. వారి భవితకు రూపకల్పన చేయడం ఒక్క గురువుకే సాధ్యపడుతుంది. గురుదేవోభ! ఈ మాట గురువులకు సంతరించిన దివ్యత్వాన్ని, మానసా వాచా కర్మణా తైత్తరీయ ఉపనిషత్తులో వ్యక్తీ కరించిన అంశం. విద్యా బోధనతోబాటు సదవగాహన కల్పించే విధేయత, వినయశీలత, నైపుణ్యశుద్ధి, విజయ కాంక్ష, వినయశీలత, దయ సానుభూతి, సహానుభూతి విధి నిర్వహణలో పటిష్ట ప్రమాణాలు పాటించాల్సిన తరుణం. మానవతా విలువలు మటు మాయమవుతున్న తర్ణునకంలో విద్యార్థులను తులసి మొక్కలుగా పెంచి నమాజానికి పనికి వచ్చే వ్యక్తులుగా తయారు చెయ్యాలి. ఉన్నత ప్రమాణాలతో ఉత్తమ విద్యార్థులుగా తయారుచేయడంలో గురువులదే ప్రధాన బాధ్యత. బోధనా సరళిలో, శాస్త్రీయ సాంకేతిక పరిణామాలతో కూడిన అభ్యాసం నేడు ప్రతి విద్యార్థికి అవసరం. విద్యార్థులకు బోధనా పద్ధతులలో విస్తృత మార్పులు, కూర్పులు చేయాల్సి ఉంటుంది. అందులో ఉపాధ్యాయులకు తర్ఫీదు నివ్వాలి.**



పరిమి శ్యామలా రాధాకృష్ణ

స్వయంకృషితో గురువై, ఉత్తమ గురువై, అంచెలంచెలుగా ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా ప్రథమ పౌరుని స్థానానికి ఎదిగి అందలాలు అందుకున్న కీర్తి శిఖరాయమానుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబరు 5న జన్మించారు. ప్రతి ఏటా ఇదే రోజు ఆయన స్ఫూర్తిగా తన జీవిత కాలంలో సాధించిన సమున్నతఅధ్యాపక వృత్తికి, అభ్యున్నతికి ఆలంబనగా 'ఉపాధ్యాయ దినోత్సవం' జరుపుకోవడం ఆనవాయితీ. అదే గురుపూజోత్సవం వేడుక. ఆయన ప్రపంచానికే గురుతుల్యులు. సామాన్య కుటుంబంలోపుట్టిన ఆయన విద్యావేత్త, వేదాంతి కూడా. మానవ జీవితంలో సదాలోచనకు పునాదులు వేసేది తల్లితండ్రులైతే, వాటికి విజ్ఞాన పరిమళలందించి సదవగాహన కల్పించేది గురువే! ప్రతి విద్యార్థి మీద ఉపాధ్యాయుని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. తరగతి గదుల్లోనే భావి భారత పౌరుల భవిష్యత్తు తీర్చిదిద్దబడుతుందన్న విషయం తెలిసిందే. వారి భవితకు రూపకల్పన చేయడం ఒక్క గురువుకే సాధ్యపడుతుంది. గురుదేవోభ! ఈ మాట గురువులకు సంతరించిన దివ్యత్వాన్ని, మానసా వాచా కర్మణా తైత్తరీయ ఉపనిషత్తులో వ్యక్తీకరించిన అంశం. విద్యా బోధనతోబాటు సదవగాహన కల్పించే విధేయత, వినయశీలత, నైపుణ్యశుద్ధి, విజయ కాంక్ష, వినయశీలత, దయ సానుభూతి, సహానుభూతి విధి నిర్వహణలో పటిష్ట ప్రమాణాలు పాటించాల్సిన తరుణం. మానవతా విలువలు మటు మాయమవుతున్న తర్ణునకంలో విద్యార్థులను తులసి మొక్కలుగా పెంచి నమాజానికి పనికి వచ్చే వ్యక్తులుగా తయారు చెయ్యాలి. ఉన్నత ప్రమాణాలతో ఉత్తమ విద్యార్థులుగా తయారుచేయడంలో గురువులదే ప్రధాన బాధ్యత. బోధనా సరళిలో, శాస్త్రీయ సాంకేతిక పరిణామాలతో కూడిన అభ్యాసం నేడు ప్రతి విద్యార్థికి అవసరం. విద్యార్థులకు బోధనా పద్ధతులలో విస్తృత మార్పులు, కూర్పులు చేయాల్సి ఉంటుంది. అందులో ఉపాధ్యాయులకు తర్ఫీదు నివ్వాలి. ఇప్పుడు కృత్రిమ మేధ వంటి డిజిటల్ రంగంలోకి ప్రవేశించాం. బోధన ప్రమాణాల పెంపునకు ముందడుగు వేయాలి. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వంటి విధానాల ద్వారా విద్యాబోధనలో మౌలిక మార్పులు తీసుకురావడం అవసరం. ఇందుకోసం ప్రభుత్వాలు కూడా బాధ్యత తీసుకోవాలి. అందుకు అనుగుణంగా ఉపాధ్యాయుల్లోనూ మార్పు రావాలి. మారిన, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు బోధించేవారు కూడా నేర్చుకోవాలి. పరిణామం ఎంత సహజమో, అంతలా శాస్త్రీయ సాంకేతిక పరిణామాలతో బాటు నేడుఅందరినోట, అన్నిరంగాల్లో వేగంతో దూసుకుపోతుండగా, మరి మన ఉపాధ్యాయులు కూడా అందుకు సాటిగా తాము విద్యార్థులకు తమ బోధనా సరళిలో విస్తృత మార్పులు, కూర్పులు చేయడంలో తర్ఫీదు పొందాలి. ఒకప్పుడు డిజిటల్ ప్రపంచంలోకి ప్రవేశించడానికి ముందుడుగువేయని గురువులు నేడు కాలరీత్యా ప్రావీణ్యులవుతున్నారు. పవర్పాయింట్



నేడు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి

ప్రెసెంటేషన్‌తో చిన్నారులకు నేర్పే డిజిటల్ యుగమిది. మనం కూడా భాగస్థులం కావడం బోధనా ప్రమాణాలకు ముందుస్థానమే కాకుండా, ప్రభుత్వాలు చేయూతనిస్తే అంకిత భావంతో పనిచేయగలమని,'తగ్గేదేలే' అని విద్యార్థుల్లో వ్యక్తిత్వం, గుణశీల లక్షణాయుత రేపటి పౌరులుగా నాయకత్వ లక్షణాలను రంగరించి పోషించగలమని, ఎవరికి వారు ప్రతిన పూనుకుంటే, మానవ యత్నానికి దైవకృపా కటాక్షాలు ఉంటాయి. పరిశోధనలో ఏఐ వినియోగాన్ని నైతికంగా అనుసరించాలి. ఇదొక నూతన ప్రక్రియ. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చేరడానికి, ప్రాశస్త్యంలోకి రావడానికి సమయం పడుతుంది. ఉపాధ్యాయులు విచక్షణతో ఆలోచించి, తమ స్వీయ మేధనుపయోగించి విద్యార్థి అవగాహనను బట్టి అత్యంత జాగురూకులై ఉండాలి. ఏదిఏమైనా నేటి విద్య విధానంలో గురువు పాత్ర అత్యంత కీలకమైనది. ఎందుకంటే గురువు శిష్యుల జీవితాలను, భవిష్యత్తును తీర్చి దిద్దడంలో నైపుణ్యాలు, విలువల సంక్రమణలో, నిరంతర అభ్యసన ప్రక్రియలో మార్గదర్శకులుగా వ్యవహరిస్తారు. మారుతున్న ప్రపంచంలో, అందులోనూ, నేటి అస్తవ్యస్త జీవన విధానం, కౌమారంలో శారీరక మార్పులు, హార్మోన్ల ప్రభావంతో యువత మానసిక ఆందోళనల, అలజడులు, స్థిమితత్వానికి బ్రేకులు పడేస్తుంటే, తల్లితండ్రులకు, గురు వులకు, చెప్పుకోలేని పరిస్థితిలో ప్రతికూల దారులు త్రొక్కి, వాళ్ల మాదకద్రవ్యాలకులోనై, పర్యవసానంగా సంఘ విద్రోహక చర్యలకు వెనుకంజ వేయని మాయలో తమ జీవిత గమ్యం ఇది అని స్పష్టత లేక, జన్మనిచ్చినవారు, తోబుట్టువులు, తాము చదివే విద్యాలయాలు, గురువులను ప్రక్కకు పెట్టి, భవితను కోల్పోతున్న నేటి మన దేశమే కాదు విశ్వమంతా యువత వనరులకు చెద చేరిందా, యువతను తొలిచివేస్తున్నదా? అన్నట్లుంది సమాజం. దీనికి ఎవరు బాధ్యులు? పాఠశాలల్లో తొమ్మిది, పది తరగతుల పిల్లలకు ప్రధాన ఉపాధ్యాయులు, వైద్యుని, మనస్తత్వశాస్త్రజ్ఞుని సహాయంతో కౌన్సిలింగ్, తల్లితండ్రులకు కూడా ఇప్పించాల్సిన బాధ్యత ముమ్మాటికీ గురువుదే. రాజ్యాంగబద్ధమైన స్ఫూర్తిని పెంపొందించి, ఆధునిక సాంకేతికతను (ఐసిటి) బోధనలో ఉపయోగించుకుని, అభ్యసనాన్ని సులభతరం చేయడం గురువు చేతుల్లోనే వుంది, కాకపోతే అంకితభావం తో వృత్తికి న్యాయం చేస్తున్నామా అన్న ఆత్మావలోకనం గురువులకు అవసరం! విద్యార్థుల పురోగతికి గురువు ఆలంబన, మద్దతు, ఆధారం, పునాది, ప్రాథమికత. అందుకు గురువుకు తనపై తనకు విశ్వాసమే ఆలంబన! వారికి పుర స్కారాలు, పారితోషికాలు నిష్పక్షపాతంగా ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానించడం ఆనవాయితీ. యోగ, ధ్యాన సాధన, ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లి, సదాలోచనలు, చుట్టూ ఉన్న వారి, అక్కడి పరిస్థితులపై సదవగాహన, నిజాయితీ వైఖరిగల జీవనశైలి, దయ, ఇచ్చిపుచ్చుకోవడం, స్త్రీపట్ల గౌరవం, సహనం, స్వామీ వివేకానంద ఆశలు, ఆశయాలన్నీ మన యువతపైనే ఉండేలా చూడాలి. 'మనదేశ సంస్కృతి విశిష్టత అది అత్యున్నతమైన జీవిత ఆదర్శాలను సాధిం చడానికి, ప్రతీఒక్కరి అభిరుచి, మనస్తత్వం, ప్రతిభలకూ తగిన విధానాలను అందిస్తుంది. అంతర్గత ప్రశాంతతకు, శారీరక మానసిక ఆరోగ్యాలకు ఏవిద్య అయినా గురు సమ్ముఖంలో రాణిస్తుంది. కాబట్టి పాఠశాలల్లో, విశ్వవిద్యా లయాల్లో ధారణాశక్తికి, ఏకాగ్రతకు 'ధ్యానం'అన్నప్రక్రియ బోధనా సరళిలో ఒక భాగమైపోవాలి. వయస్సు మళ్ళిన వారికి కాదు, చిన్నతనం నుండే ప్రార్థన ప్రాముఖ్యత తల్లి దండ్రులతో ఆరంభం కావాలి ! ప్రభుత్వాలు కూడా గురువు స్థాయి, స్థితి, శిష్యుని స్థితిని పరిఢవిల్లేలా చేయడం బాధ్యత ,కర్తవ్యం. తరగతులకన్నా పారిశుధ్యం, నిఘా, పర్యవేక్షణలు సర్వదా ఆవశ్యకం, విద్యాలయాలను గురువులను కర్తవ్య బద్ధులై నిర్వహణ లోపం లేకుండా మంచిప్రభుత్వాలుగా భారతమాత ముద్దుబిడ్డలను భావి నాయకులను చేయండి ! విద్యార్థుల్లో దేశం పట్లగౌరవం, అంకితభావం పెంచడం, దీనికి గురువే ఆలంబన, మూలస్తంభం, అని జాతీయ విద్యావిధానం 2020 ఆకాంక్షిస్తున్నది! గురుభ్యోన్నమః! గురువులకు పదవీచ్యుతి లేదు, స్థాన భ్రంశం లేదు, ఎన్ని నూతన పరిజ్ఞాన తెన్నులు విస్తరించినా, ఆచంద్రార్కము గురువులు నక్షత్రాలు, అజ్ఞాన తిమిరాన్ని తుడిచివేసే దివ్వెలు గురుబ్రహ్మలే. ●

# ఎఐ విప్లవం కొత్త యుగానికి నాంది


సాయికృష్ణ గుమ్మడిదారి

ఒకప్పటి కలలు ఇప్పుడు వాస్తవాలు అవుతున్నాయి. మనం ఊహించిన భవిష్యత్తు ఇప్పుడు మన కళ్లముందే రూపుదిద్దుకుంటుంది. మానవ చరిత్రలో ఎన్నో మార్పులు చూసాం. ఆదిమానవుడు నిప్పు కనుగొన్నటువంటి సమయం నుండి నేటి మానవుడు రూపొందించిన కృత్రిమ మేధస్సు వరకు ఎవరు ఊహించని మార్పులు చూసాం. ఈ కృత్రిమ మేధస్సు పరిజ్ఞానం మానవ బుద్ధిని అనుకరిస్తూ నేర్చుకుంటూ తనను తాను మెరుగుపరుచుకుంటూ అనేక రంగాల్లో అసాధారమైన వేగంతో విప్లవాత్మక మార్పులు తెస్తుంది. ఇది కేవలం ఒక సాంకేతిక ఆవిష్కరణ కాదు ఇది మన జీవన విధానాన్ని ఆలోచనలను నిర్ణయాలను అభివృద్ధి మార్గాన్ని సమూలంగా మార్చేస్తున్న శక్తి. ఇప్పుడు అన్ని రంగాలలో కృత్రిమ మేధస్సు విప్లవాలని సృష్టిస్తుంది. సాఫ్ట్‌వేర్ రంగం అనేది గత రెండు దశాబ్దాలుగా భారత దేశం వంటి దేశాలకు అభివృద్ధికి ప్రధాన నడిపిన శక్తి. కోడింగ్, డేటా ప్రాసెసింగ్, బాక్స్ ఫిక్సింగ్, డేటా ఎంట్రీ, క్లైంట్ సపోర్టింగ్ ఫోన్‌కాల్స్ అంటే విభిన్న పనులుపై ఆధారపడిన రంగం ఇప్పుడు పూర్తిగా మారిపోయింది. ఈ మార్పు ఎంతో ఉన్నప్పటికీ ఉద్యోగాల భద్రతపై గంభీరమైన ప్రశ్నలు కూడా లేవనెత్తుతుంది. ఒకప్పుడు సాఫ్ట్‌వేర్ డెవలపర్ కావాలంటే అనేక భాషలు నైపుణ్యం అవసరం కానీ ఇప్పుడు పైలెట్ టూల్స్‌ని ఉపయోగించి ఏఐ కోడ్స్ సృష్టించడం మాత్రం చాలా సులభం. కొన్ని సందర్భాల్లో చిన్న మొబైల్ యాప్ పూర్తిగా ఏఐ సహాయంతో తయారవుతున్నాయి. వైద్యరంగంలో కూడా ఏఐ పాత్ర కీలకంగా మారింది. మానవాళి భద్రతకు కేంద్ర బిందువుగా మారింది. ఒకప్పుడు డాక్టర్ల కృషి, పరీక్ష పద్ధతులు, రోగి పరిచర్యలే వైద్యవ్యవస్థ నడిపించేది. కానీ ఇప్పుడు కృత్రిమ మేధస్సు ఈ రంగంలో నూతన అధ్యయానికి నాంది పలికింది. ఇది ఆరోగ్య పరిరక్షణకు కొత్తదారులను తీసుకొస్తూ ప్రతి దశలో వేగాన్ని కచ్చితత్వాన్ని నమ్మకాన్ని పెంచుతుంది. మానవ తప్పిదాలను తగ్గించడంతోపాటు గ్రామీణ ప్రాంతంలో సైతం వైద్య సేవలను విస్తరించినందుకు ఈ సాంకేతికత ముఖ్య భూమిక పోషిస్తుంది. వైద్యుల పరిరక్షణలో పరీక్షల ద్వారా తెలియని అంశాలను ఏఐ ఆధారిత డయాగ్నైట్ స్టూల్స్ ఉచితంగా విశ్లేషించగలుగుతుంది. ఉత్పత్తి రంగంలో కూడా ఏఐ పాత్ర ఎక్కువగానే ఉంది. సమకాలిన పరిశ్రమలు ప్రొడక్షన్ రంగం సాఫీగా సమర్థవంతంగా నడవడానికి కృత్రిమ మేధస్సు ఎంతో కీలకపాత్ర పోషిస్తుంది. మానవ శ్రమను తగ్గించడమే కాక, ప్రతి దశలో ఖచ్చితమైన వేగవంతమైన సమాచారం అందించడం ద్వారా సంస్థల ఉత్పాదకత పెంచుతుంది. ప్రొడక్షన్ నుంచి లాజిస్టిక్స్ వరకు ఆర్థిక నిర్వహణ నుండి డేటా విశ్లేషణ వరకు ఏఐ ఆధారిత సాంకేతికత సంస్థల మరింత ఆధునికతవైపు దారితీస్తుంది. గతంలో మనుషులు చేతితో తయారు చేసిన స్టాక్ లెక్కింపు తప్పుడు గణనకు దారితీసేది. అయితే ఏఐ ఆధారిత సెన్సార్లు డివైస్ల ద్వారా నిల్వ ఉత్పత్తుల సంఖ్యను, వాటి వివరాలు రియల్ టైంలో తెలుసుకోవచ్చు. ఇది నిల్వ తగ్గించడం అధికంగా నిలువ పెట్టడం వంటి పొరపాట్లు నివారించి ఖర్చులను తగ్గిస్తుంది. ఉత్పత్తి దశలో ప్రగతి ఎటువంటి స్థాయిలో ఉందో ఏ ఆధారంగా సేకరించి తక్షణమే తెలుసుకోవచ్చు. సినిమా రంగంలో చలన చిత్రరంగంలో ఏఐ తెచ్చిన విప్లమాత్మక మార్పులు ప్రస్తుతం టెక్నాలజీ సామర్థ్యాలు పూర్తిగా తిరగరాస్తున్నాయి. సినిమాల రూపకల్పన నిర్మాణం ఎడిటింగ్, గ్రాఫిక్స్, డబ్బింగ్, నటీనటుల ముఖరూప సృష్టి మొదలైన విభాగంలో కృత్రిమ మేధస్సు ప్రభావం విపరీతంగా పెరిగింది. సినిమాల్లో గ్రాఫిక్స్ ఒక ముఖ్యమైన భాగం అయింది. వ్యాపార రంగంలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తుంది. చిన్న స్టార్ట్ అప్స్ నుండి భారీ మల్టీనేషన్ కంపెనీ వరకు ఏఐఆధారిత టూల్స్ వాడి వ్యాపారాలమరింత సమర్థవంతంగా, ఖర్చు తగ్గిస్తూ మార్కెట్లో ముందంజలో నిలబడుతున్నారు. ●

# సూడాన్ విపత్తుకు బాధ్యులెవరు?

డి జయరాం

రెండువేల ఇరవైఐదు ఆగస్టు 31న సూడాన్‌లోని మారుమూల గ్రామం తరాసిన్‌లో జరిగిన ఘోర కొండచరియల విపత్తు, కేవలం ఒక ప్రకృతి వైపరీత్యం మాత్రమే కాదు. ఇది వాతావరణ మార్పు, అంతర్యుద్ధం, ప్రభుత్వాల నిస్సహాయ వైఖరివల్ల సంభవించిన ఒక విషాదపరిణామం. ఒకవారం పాటు కురిసిన భారీ వర్షాలు ఈ విపత్తుకు కారణమైనప్పటికీ, దాని తీవ్రత, దానిపై వచ్చిన స్పందనలు అంతర్జాతీయ, స్థానిక రాజకీయాల వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఇలాంటి సంక్షోభాలను మనం ఎలా ఎదుర్కోవాలనే దానిపై ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విపత్తుకు కారణాలు వర్షం, అంతర్యుద్ధం, నిస్సహాయత. తరాసిన్ గ్రామం విపత్తుకు గురికావడానికి శాస్త్రీయ కారణం స్పష్టంగా ఉంది. జెబెల్ మర్రా పర్వతంలోని తూర్పు వాలులలో ఒక వారం పాటు కురిసిన భారీవర్షాలు, అక్కడి నేలను, రాతి పొరలను పూర్తిగా తడిపివేసి, భారీగా కూలిపోవడానికి దారితీశాయి. ఇలాంటి ఘటనలువాతావరణ మార్పుల వల్ల ఇప్పుడు సాధారణం అవుతున్నాయి. అయితే, తరాసిన్ విషాదాన్ని ఇతర విపత్తుల నుండి వేరు చేసే ఒక ముఖ్యమైన అంశం ఉంది. అదే సూడాన్‌లో జరుగుతున్న అంతర్యుద్ధం. మర్రా పర్వతాలు ఒక తిరుగుబాటు గ్రూపు ఆధీనంలో ఉన్నాయి. ఈ రాజకీయ వాస్తవం సహాయక చర్యలకు పెద్ద ఆటంకంగా మారింది. ఈ ప్రాంతంలోని భద్రతా సమస్యలు ఐక్యరాజ్యసమితి, డాక్టర్స్ విత్‌ఔట్ బోర్డర్స్ వంటి అంతర్జాతీయ సహాయ సంస్థలు సంఘటన జరిగిన ప్రదేశానికి చేరుకోవడం కష్టతరం చేశాయి. ఇలాంటి విపత్తులు సంభవించినప్పుడు, రాజకీయ నాయకులుత్వరగా ప్రకటనలు చేసి ఇతరులపై నిందలు వేయడం సహజం. తరాసిన్ విషయంలో, ప్రాంతాన్ని పాలించే తిరుగుబాటు గ్రూపు మొదట విపత్తును వెల్లడించింది. వారి తక్షణ స్పందన, సహాయం కోసం పిలుపు అంతర్జాతీయ సమాజం దృష్టిని ఆకర్షించాయి. మరోవైపు, డార్ఫర్ సైన్యంఅనుసంధాన గవర్నర్, ఈ సంఘటనను 'మానవతా విషాదం'గా అభివర్ణించారు. కానీ ఈ ప్రకటనలు, సమస్యకు మూల కారణమైన రాజకీయ, భద్రతా అంశాలను పరిష్కరించలేకపోయాయి. తరాసిన్ విషాదం రాజకీయ మాటలకు, ఆచరణకు మధ్య ఉన్న లోతైన అంతరాన్ని బయటపెట్టింది. తిరుగుబాటు గ్రూపులు లేదా ప్రభుత్వ అధికారులు తరచుగా విపత్తు స్పందనలను వారి సొంత అజెండాల కోసం ఉపయోగిస్తారు. ఈ తిరుగుబాటు గ్రూపు తమ పాలనకు చట్టబద్ధతను, అంతర్జాతీయ మద్దతును పొందాలని ప్రయత్నిస్తే, సూడాన్ ప్రభుత్వం తమ అంతర్యుద్ధ పోరాటాన్ని దృష్టిలో ఉంచుకుని స్పందించే అవకాశం ఉంది. ఈ రాజకీయ ఆటలో బాధితులైన తరాసిన్ ప్రజలు కేవలం పావులుగా మిగిలిపోయారు. ఇలాంటి విపత్తుల నుండి బయటపడాలంటే, రాజకీయ నాయకులు, ప్రభుత్వాలు తమ విధానాలను మార్చుకోవాలి. కేవలం లక్షణాలను మాత్రమే కాకుండా, సమస్యలకు మూల కారణాలను పరి



ష్కరించే సమగ్ర విధానాలు అవసరం. తరాసిన్ విషాదం నుండి మనం నేర్చుకోవాల్సిన పాఠాలు చాలా ఉన్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాలు కావాలంటే, కేవలం తాత్కాలిక సహాయక చర్యలు సరిపోవు. సూడాన్ దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన రాజకీయ అస్థిరత, అంతర్యుద్ధం, వాతావరణ మార్పుల ప్రభావాలను ఒకేసారి పరిష్కరించే వ్యూహాలు అవసరం. సూడాన్‌లో జరుగుతున్న అంతర్యుద్ధం, అత్యవసర సహాయక చర్యలకు అతి పెద్ద ఆటంకం. తరాసిన్ వంటి ప్రాంతాలకు చేరుకోవడానికి అంతర్జాతీయ సంస్థలకు సాధ్యం కావడం లేదు. ఇది ఒక తీవ్రమైన మానవతా వైఫల్యం. ఈ సమస్యను పరిష్కరించడానికి, ఐక్యరాజ్యసమితి, ఆఫ్రికన్ యూనియన్ వంటి సంస్థలు సూడాన్ సాయుధ దళాలు, రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ తో చర్చించి, విపత్తు ప్రభావిత ప్రాంతాలలో సహాయం అందించడానికి తాత్కాలికంగా కాల్పుల విరమణను ఏర్పాటుచేయాలి. మానవతా సహాయం సురక్షితంగా ప్రజలకు చేరేలా ఒక తటస్థ, మూడవ పక్షం పర్యవేక్షణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. ఇది తిరుగుబాటు గ్రూపులు, ప్రభుత్వ దళాల మధ్య నమ్మకాన్ని పెంచేందుకు తోడ్పడుతుంది. అలాగే, మర్రా పర్వతాల వంటి తిరుగుబాటు గ్రూపుల ఆధీనంలో ఉన్న ప్రాంతాలకు సహాయం అందించడానికి, రాజకీయ విభేదాలను పక్కన పెట్టి, ప్రజల ప్రాణాలను రక్షించడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. సూడాన్ తీవ్రమైన వాతావరణ మార్పుల ప్రభావాలకు గురవుతోంది. కరువులు, వరదలు, ఇప్పుడు కొండచరియల వంటి విపత్తులు సర్వసాధారణమవుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి, జెబెల్ మర్రా వంటి పర్వత ప్రాంతాలలో అడవుల నరికివేతను ఆపడానికి, నేల క్షీణతను నివారించడానికి పెద్దఎత్తున అటవీకరణ కార్యక్రమాలను చేపట్టాలి. స్థానిక మొక్కలను నాటడం ద్వారా నేల స్థిరీకరణను పెంచవచ్చు. అనూహ్యంగా కురుస్తున్న భారీ వర్షాల నుండి వచ్చే వరదలను నివారించడానికి, మెరుగైన జల నిర్వహణ వ్యవస్థలను, డ్రెయినేజీ నిర్మాణాలను ఏర్పాటు చేయాలి. అంతేకాకుండా, వాతావరణ మార్పుల వల్ల సంభవించే విపత్తుల గురించి ప్రజలకు ముందుగానే హెచ్చరించడానికి, గ్రామీణ ప్రాంతాలకు చేరువయ్యేలా సరళమైన, సమర్థవంతమైన సమాచార, హెచ్చరికవ్యవస్థలను ఏర్పాటుచేయాలి. సూడాన్ వంటి దేశాలలో ప్రభుత్వ, తిరుగుబాటు గ్రూపుల మధ్య సమన్వయం లేకపోవడంవల్ల విపత్తు నిర్వహణ చాలా బలహీనంగా ఉంది. దీనిని మెరుగుపరచడానికి, తిరుగుబాటు గ్రూపుల వంటి స్థానిక పాలక సంస్థలకు విపత్తు నిర్వహణ, సహాయక చర్యలపై శిక్షణఇవ్వడానికి అంతర్జాతీయ సంస్థలు సహాయం అందించాలి. ఇది ప్రజ లకు తక్షణ సహాయం అందించడానికి వీలుకల్పిస్తుంది. శిథిలాల నుండి మృతదేహాలను, ప్రాణాలతో ఉన్నవారిని వెలికితీయడానికి అవసరమైన భారీ యంత్రాలు, శోధన, రక్షణ పరికరాలను అందించాలి. చివరిగా ఐక్యరాజ్యసమితి వంటిసంస్థలు, సూడాన్‌కు ప్రత్యేకంగా విపత్తు నిర్వహణకు నిధులు సమీకరించాలి. ఈ నిధులను అవినీతికి తావు లేకుండా, నేరుగా సహాయక చర్యలకు ఉపయోగించాలి. తరాసిన్ గ్రామం ఒక విషాదకరమైన ఉదాహరణ. కానీ అది సూడాన్ భవిష్యత్తుకు ఒక మేల్కొలుపు కావాలి. రాజకీయ నాయకులు, తిరుగుబాటు గ్రూపులు, అంతర్జాతీయ సమాజం స్వార్థ ప్రయోజనాలను పక్కన పెట్టి, ప్రజల భద్రత, శ్రేయస్సును మొదటి ప్రాధాన్యతగా ఉంచినప్పుడు మాత్రమే ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా ఆపగలం. ●

# భారత్, సింగపూర్ సంబంధాలు బలోపేతం



ప్రధాని మోడీతో సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ భేటీ

ఆధునిక సాంకేతికత దిశగా ఉభయదేశాల పయనం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** భారత్, సింగపూర్ మధ్య సంబంధాలు కేవలం దౌత్యపరమైన అంశాలకే పరిమితం కాదని, ఇరు దేశాల భాగస్వామ్యం సాంప్రదాయ రంగాలను దాటి అత్యాధునిక సాంకేతిక రంగాల వైపు శరవేగంగా విస్తరిస్తోందని ప్రధాని నరేంద్ర మోడీస్పష్టం చేశారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ తో కలిసి గురువారం న్యూఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు పరస్పర ప్రయోజనాలే లక్ష్యంగా, శాంతి, శ్రేయస్సు అనే ఉమ్మడి దార్శనికతతో ముందుకు సాగుతున్నాయని మోడీ అన్నారు. సింగపూర్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత లారెన్స్ వాంగ్ భారత్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 60 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ పర్యటనకు మరింత ప్రాధాన్యత లభించింది. ఈ సందర్భంగా ప్రధానిమోడీ మాట్లాడుతూ, 'భారత 'యాక్ట్ ఈస్ట్' విధానంలో సింగపూర్ ఒక కీలకమైన స్తంభం లాంటిది. ఇండోపసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం ఆసియాన్‌తో కలిసి పనిచేయడం కొనసాగిస్తాం' అని పేర్కొన్నారు. భవిష్యత్ భాగస్వామ్యం కోసం ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్ సిద్ధం చేసినట్లు ప్రధాని వెల్లడించారు. ఇకపై సహకారం అధునాతన తయారీ, గ్రీన్ షిప్పింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ, పట్టణ నీటి నిర్వహణ వంటి నూతన రంగాలకు విస్తరిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా సింగపూర్ సహకారంతో చెన్నైలో నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ స్కిల్లింగ్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కేంద్రం ద్వారా అధునాతన తయారీ రంగంలో అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తీర్చిదిద్దు తామని వివరించారు. డిజిటల్ కనెక్టివిటీలో భాగంగా ఇప్పటికే విజయవంతమైన యూపీఐ-పేనౌ అనుసంధానంలో కొత్తగా మరో 13 భారతీయ బ్యాంకులు చేరినట్లు మోడీ తెలిపారు. ద్వైపాక్షిక సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందంతో పాటు, ఆసియాన్‌తో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కూడా నిర్ణీత సమయంలో సమీక్షించాలని ఇరు దేశాలు నిర్ణయించాయని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ ఇరు దేశాల స్టాక్ మార్కెట్లను కలుపుతూ ఒక వారధిగా నిలుస్తోందని ప్రధాని మోడీ అన్నారు. ఆగ్నేయాసియాలో సింగపూర్ భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అని, రక్షణ సంబంధాలు కూడా రోజురోజుకు బలపడుతున్నాయని ఆయన గుర్తు చేశారు.



## టారిఫ్‌ల కేసు విచారణ తక్షణమే జరపండి

### 'సుప్రీం'ను ఆశ్రయించిన అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్, సెప్టెంబరు 4:** ప్రపంచ దేశాలపై ఇబ్బడిముబ్బడిగా పన్నులు విధించేందుకు బ్రేకులు పడుతుండటంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యంత్రాంగం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఫెడరల్ చట్టం ప్రకారం అధ్యక్షుడికి దిగుమతులపై సుంకాలు విధించే హక్కు ఉందని పేర్కొంటూ ఈ కేసును అత్యవసరంగా విచారణ జరపాలని కోరింది. ఎమర్జెన్సీ అధికార చట్టం ప్రకారం ట్రంప్ సుంకాలు విధించారని ఇటీవల అప్పీల్స్ కోర్టు తీర్పునిచ్చింది. ఆ సుంకాలు చట్టవిరుద్ధమని పేర్కొనడంతో ట్రంప్ యంత్రాంగం తాజాగా సుప్రీం తలుపుతట్టింది. దీనిపై గురువారం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.
నవంబరు ప్రారంభంలోనే ఈ కేసుపై వాదనలు వినాలని సొలిసిటర్ జనరల్ డి.జాన్ సావర్ న్యాయమూర్తిని కోరారు. 'అప్పీల్స్ కోర్టు నిర్ణయం అధ్యక్షుడు ఐదు నెలలుగా విదేశాలతో కొనసాగిస్తున్న చర్చలను అనిశ్చితిలోకి నెడుతుంది. ఇప్పటికే పూర్తయిన చర్చలను, జరగబోయే చర్చలను ప్రమాదంలో పడేస్తుంది' అని వ్యాఖ్యానించారు. ఈ వాదనను లిబర్టీ జస్టిస్ సెంటర్ వ్యాజ్య డైరెక్టర్, సీనియర్ న్యాయవాది జెఫ్రీ ష్వాబ్ తోసిపుచ్చారు. 'చట్టవిరుద్ధమైన సుంకాలు చిన్న వ్యాపారాలకు తీవ్ర హానీ కలిగిస్తున్నాయి. వాటి మనుగడ ప్రమాదంలో పడుతోంది. ఈ కేసులో మా క్లయింట్లకు సత్వరం పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నాం' అని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై వ్యాపారవర్గాలు ఇప్పటికే రెండు న్యాయస్థానాల్లో పైచేయి సాధించాయి. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారీగా సుంకాలు విధించడంతో ప్రపంచ మార్కెట్లు వణికిపోయాయి. అమెరికాతో దూరం పాటిస్తున్న దేశాలు, మిత్ర దేశాలు ధరలు పెరుగుతాయని, ఆర్థికవృద్ధి మందగిస్తుందని భయాందోళనకు గురయ్యాయి. అయినప్పటికీ ట్రంప్ వెనక్కి తగ్గకుండా పన్నులతో ఐరోపా యూనియన్‌పై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం భారత ఉత్పత్తులపై అమెరికా 50 శాతం సుంకాలు వసూలు చేస్తోంది. దీనిపై తాజాగా ట్రంప్ మాట్లాడుతూ రష్యా నుంచి చమురు కొంటున్న భారత్‌పై ఇంకా పూర్తి స్థాయిలో ఆంక్షల మోత మోగించలేదని వ్యాఖ్యానించారు. ఇప్పటికే సెకండరీ సుంకాలను విధించానని, రెండు, మూడు విడతలను చేపట్టలేదని స్పష్టం చేశారు. సుంకాలతో అమెరికాను భారత్ చంపేస్తోందని ఆరోపించారు.



## సిసికెమెరాల పనితీరుపై సుప్రీం సుమోటో పిల్ విచారణ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** దేశ వ్యాప్తంగా ఉన్న పలు పోలీస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాలు పని చేయకపోవటం లేదంటూ తాజాగా వెలువడిన వార్తా కథనాలపై సుప్రీంకోర్టు స్పందించింది. వెలువడింది. ఇందుకోసం సుమోటోగా పిల్‌ను స్వీకరించి సుమోటో పిల్ విచారణ చేపట్టడానికి సిద్ధమైంది. ఈ ఏడాది ఎనిమిది నెలల్లో ఒక్క రాజస్తాన్‌లోనే 11 పోలీస్ కస్టడీ మరణాలు సంభవించాయని బెంచ్‌లోని న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహతా వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే సమస్య తీవ్రతను పరిగణనలోకి తీసుకుని సుమోటోగా పిల్‌ను స్వీకరించినట్లు తెలిపారు. 2020లోనే కీలక ఆదేశాలు జారీచేసిన సుప్రీం కోర్టు వాటి అమలును పునఃపరిశీలనచేసింది. నైట్ విజన్, ఆడియో రికార్డింగ్ ఉన్న సీసీటీవీ కెమెరాలను మాత్రమే వాడాలని స్పష్టం చేసింది. సీసీటీవీ ఫుటేజీ రికార్డులను కనీసం 18 నెలలపాటు భద్రపరచాలని తెలిపింది. కస్టోడియల్ వేధింపులు, మరణాలకు సంబంధించిన దర్యాప్తు సమయంలో ఆ సీసీటీవీ కెమెరాల రికార్డులు అందుబాటులో ఉండేలాగా చూసుకోవాలని పేర్కొంది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పోలీస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాల బాధ్యత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలదే. సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా దేశవ్యాప్తంగా ఉన్న చాలా పోలీస్ స్టేషన్లు పని చేయని సీసీటీవీ కెమెరాలతోటే కాలం వెల్లదీస్తున్నాయి. కస్టోడియల్ వేధింపుల సమయంలో సీసీటీవీ ఫుటేజీలు లేక దర్యాప్తునకు ఆటంకం ఏర్పడుతోంది. కస్టోడియల్ వేధింపుల సమయంలో సీసీటీవీ ఫుటేజీలు లేకపోవటం, టెక్నికల్ సమస్యలు దర్యాప్తునకు ఆటంకం కలిగిస్తున్నాయని పోలీస్ ఏజెన్సీలు తరచుగా చెబుతూ ఉన్నాయి.

## పౌరసత్వం రాకముందే సోనియాకు భారత్‌లో ఓటు హక్కు

### ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో కేసు దాఖలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలైంది. సోనియా గాంధీ పేరును 1980లో ఓటర్ల జాబితాలో చేర్చారని, 1983లో ఆమె భారత పౌరసత్వం పొందారని పిటిషనర్ పేర్కొన్నారు. భారత పౌరసత్వం పొందే ముందు ఓటరు హోదాను పొందేందుకు నకిలీ పత్రాలను సృష్టించారని ఆరోపించారు. గురువారం అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ వైభవ్ చౌరాసియా పిటిషన్‌పై వాదనలు ఆలకించారు. ఆ తర్వాత సెప్టెంబర్ 10న తదుపరి విచారణకు ఆదేశించారు. ఈ పిటిషన్‌ను న్యాయవాది వికాస్ త్రిపాఠి దాఖలు చేశారు. 1983 ఏప్రిల్‌లో సోనియా భారత పౌరురాలు కావడానికి ముందే ఆమె ఓటు ఎలా వేయగలిగారనే దానిపై విచారణ చేయాలని కోరారు. సీనియర్ న్యాయవాదులు అనిల్ సోని, పవన్ నారంగ్ ఫిర్యాదుదారుడి తరపున హాజరయ్యారు. మొదట ఇటాలియన్ పౌరురాలు అయిన సోనియా గాంధీ 1983 ఏప్రిల్ 30న పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 5 కింద భారతీయ పౌరురాలు అయ్యారు. అయితే ఆమె పేరు 1981-82 నాటికే న్యూఢిల్లీ పార్లమెంటరీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో కనిపించింది. ఆ సమయంలో ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన పత్రాల గురించి ప్రశ్నలు తలెత్తాయి. 1982లో సోనియాతోపాటు ఆమె దివంగత మరిది సంజయ్ గాంధీ పేరును ఎన్నికల జాబితా నుంచి తొలగించారని న్యాయవాది నారంగ్ ఎత్తి చూపారు. అలాంటి తొలగింపు ఆమె మునుపటి ఓటర్ల జాబితాలో నమోదు సక్రమంగా లేదని సూచిస్తుందని తెలిపారు. ఎందుకంటే భారతీయ పౌరులు మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అర్హులు అని ఆయన వాదించారు. పిటిషన్ పత్రాలను ఉటంకిస్తూ, ఆమెకు పౌరసత్వం మంజూరు చేయడానికి ముందు నకిలీ లేదా తప్పుడు పత్రాలను ఉపయోగించి ఓటర్ల జాబితాలో చేర్చి ఉండవచ్చని ఆరోపించారు. ఒక ప్రభుత్వ అధికారిని తప్పుదారి పట్టించారని, మోసం జరిగినట్లు కనిపిస్తోందని కోర్టుకు తెలిపారు. పోలీసుల విచారణకు అర్హమైన కేసు, అది నేరమని ఆయన చెప్పారు. ఢిల్లీ పోలీసులు, సీనియర్ అధికారులను సంప్రదించినప్పటికీ, ఎటువంటి చర్య తీసుకోలేదని, పిటిషనర్ కోర్టును ఆశ్రయించడం తప్ప వేరే మార్గం లేదని ఆయన వాదించారు. అందువల్ల, ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఆరోపించిన నేరాలపై దర్యాప్తు కోసం దిశానిర్దేశం చేయాలని పిటిషనర్ కోరుతున్నట్లు తెలిపారు. 1985 అలహాబాద్ హైకోర్టు రాకేష్ సింగ్ వర్సెస్ సోనియా గాంధీ కేసులో ఇచ్చిన తీర్పుపై కూడా పిటిషన్ ఆధారపడి ఉందని చెప్పారు. 1983ఏప్రిల్ 30న రిజిస్ట్రేషన్ ద్వారా భారత పౌరురాలిగా మారిందని కోర్టు అప్పుడు తీర్పు ఇచ్చినప్పటికీ, ప్రస్తుత పిటిషన్ ఆ తేదీకి ముందు జరిగిన ఓటరు నమోదు చట్టవిరుద్ధమని అన్నారు. ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన పత్రాలను దర్యాప్తు చేయడానికి, రికార్డులను పరిశీలించడానికి పోలీసులను ఆదేశించాలని పిటిషనర్ కోర్టును కోరారు.

## వారు ఏకమవుతున్నారు.. సిద్ధంగా ఉండండి


### పెంటగాన్‌కు యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలు



**వాషింగ్టన్, సెప్టెంబరు 4:** చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉత్తరకొరియా అధినేత జోంగ్‌ఉన్ ఒకే వేదికపై కనపించడం అమెరికా అగ్రనేత ట్రంప్‌ను కలవరపాటుకు గురిచేసింది. అవసరమైతే చైనా, రష్యాలను అడ్డుకొనేందుకు సిద్ధంగా ఉండాలని పెంటగాన్‌ను ఆయన ఆదేశించారు. అమెరికా సేనల్లో భారీ స్థాయిలో మార్పులు చేయాలని సూచించారు. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ఓ ఛానల్‌తో మాట్లాడుతూ తనకు ట్రంప్ నుంచి ఈ మేరకు ఆదేశాలు వచ్చినట్లు అంగీకరించారు. మిలిటరీలో భారీ పునర్వ్యవస్థీకరణను చేపట్టనున్నట్లు వెల్లడించారు. అదేమీ యుద్ధం కోరుకుంటూ చేసేది కాదని వివరణ ఇచ్చారు. చైనా, రష్యా మరేదైనా దేశం విషయంలో తమ పాలసీ స్పష్టంగా ఉంటుందని పేర్కొన్నారు. బుధవారం బీజింగ్‌లో విక్టరీ డే పెరేడ్ సందర్భంగా చైనా ఆయుధ ప్రదర్శన తర్వాత ట్రంప్ తీవ్ర ఆరోపణలు చేశారు. చైనా, ఉత్తర కొరియా, రష్యా దేశాలు అమెరికాకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నాయన్నారు. కానీ, అవి ఎటువంటివో మాత్రం ఆయన వెల్లడించలేదు. చైనాను విదేశీ పాలకుల నుంచి విడిపించడంలో అమెరికా కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఆ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమెరికన్ సైనికులను జిన్‌పింగ గుర్తిస్తారా, లేదా అనేది పెద్ద ప్రశ్న అని ట్రంప్ పేర్కొన్నారు.

## ట్రంప్‌తో అలాస్కా చర్చలనే మోడీకి వివరించా..

### కారులో గుసగుసలపై స్పందించిన పుతిన్



**మాస్కో, సెప్టెంబరు 4:** షాంఘై సహకార సంస్థ సదస్సులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒకే కారులో ప్రయాణిస్తూ మాట్లాడుకున్న విషయం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఆ ఏకాంత భేటీలో వారిద్దరూ ఏం చర్చించుకున్నారనే దానిపై నెలకొన్న ఉత్కంఠకు పుతిన్ తాజాగా తెరదించారు. ఆ సంభాషణలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రస్తావన వచ్చినట్లు ఆయన వెల్లడించారు. చైనా పర్యటన ముగించుకున్న అనంతరం పుతిన్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఓ విలేకరి, మోడీతో కారులో జరిగిన సంభాషణ గురించి ప్రశ్నించగా, అందులో దాచిపెట్టాల్సిన రహస్యమేమీ లేదు. అలాస్కాలో డొనాల్డ్ ట్రంప్‌తో నాకు జరిగిన చర్చల గురించి ప్రధాని మోదీకి వివరించానని పుతిన్ స్పష్టం చేశారు. ఇటీవల ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే అంశంపై పుతిన్, ట్రంప్ అలాస్కాలో సమావేశమయ్యారు. ఆ భేటీ వివరాలను కూడా పుతిన్ పంచుకున్నారు. ట్రంప్‌తో తన సంభాషణ కేవలం 30సెకన్ల పాటు బ్రోకెన్ ఇంగ్లీష్‌లోనే జరిగిందని తెలిపారు. 'ట్రంప్‌ను ఆరోగ్యంగా చూసినందుకు సంతోషంగా ఉందని ఆయనతో చెప్పానని పుతిన్ పేర్కొన్నారు. ఎస్‌సీవో సదస్సు సందర్భంగా పుతిన్ తన కాన్వాయ్‌తో వచ్చి, మోదీ కోసం దాదాపు పది నిమిషాలు వేచి చూశారు. అనంతరం మోదీని తన కారులోనే సదస్సు ప్రాంగణానికి తీసుకెళ్లారు. దాదాపు 45 నిమిషాల పాటు ఇరువురు నేతలు ఏకాంతంగా మాట్లాడుకున్నారని క్రెమ్లిన్ వర్గాలు అప్పట్లో తెలిపాయి. ఈ ప్రయాణం తర్వాత మోడీకూడా వేదికగా స్పందిస్తూ, పుతిన్‌తో చర్చలు ఎప్పటిలాగే అద్భుతంగా సాగాయని పేర్కొన్నారు. అమెరికా సుంకాల ప్రభావం ఎక్కువగా ఉన్న సమయంలో ఈ భేటీ జరగడం గమనార్హం.

## సంక్షిప్తంగా..

### జిఎస్టీ తగ్గించేందుకు ఎనిమిదేళ్లు పట్టిందా?: చిదంబరం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** కేంద్ర ప్రభుత్వం వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) రేట్లను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయానికి ఎనిమిదేళ్లు ఎందుకు పట్టిందంటూ ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇది ఎనిమిదేళ్ల ఆలస్యంగా తీసుకున్న నిర్ణయమని ఆయన వ్యాఖ్యానించారు. సోషల్‌మీడియా వేదికగా చిదంబరం స్పందిస్తూ ప్రస్తుత జీఎస్టీ విధానాన్ని, ఇప్పటిదాకా ఉన్న రేట్లను మొదట్లోనే ప్రవేశపెట్టి ఉండాల్సింది కాదని అభిప్రాయపడ్డారు. 2017లో జీఎస్టీని తీసుకొచ్చినప్పటి నుంచి తాము దీని డిజైన్, రేట్లపై హెచ్చరిస్తున్నా ప్రభుత్వం తమ మాటలను పెడచెవిన పెట్టిందని ఆయన ఆరోపించారు. ఇంతకాలం తర్వాత ప్రభుత్వం హఠాత్తుగా ఈ మార్పులు చేయడానికి గల కారణాలపై ఆయన పలు అనుమానాలు వ్యక్తంచేశారు. మందగించిన ఆర్థికవృద్ధి, పెరుగుతున్న కుటుంబ అప్పులు, పడిపోతున్న పొదుపు, త్వరలో జరగనున్న బీహార్ ఎన్నికలు లేదా అమెరికా టారిఫ్‌ల ఒత్తిడి, వీటన్నింటిలో ఏదో ఒక కారణం ఉండి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

## అమరత్వం,ఆయుష్షులపై జిన్‌పింగ్ పుతిన్‌ల ముచ్చట్లు

### అంతర్జాతీయ మీడియాలో వీరి చిట్‌చాట్ వైరల్



**బీజింగ్, సెప్టెంబరు 4:** ప్రపంచ రాజకీయాల్లో ఇద్దరు బలమైన నేతలుగా ఉన్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య ఓ ఆసక్తికరమైన సంభాషణ చోటుచేసుకుంది. మనిషి ఆయుష్షు, అమరత్వం వంటి అంశాలపై వారిద్దరూ మాట్లాడుకోవడం చర్చనీయాంశం అయింది. చైనా రాజధాని బీజింగ్‌లోని తియానన్మెన్ స్క్వేర్‌లో నిన్న జరిగిన సైనిక పరేడ్‌ను చూడటానికి వెళుతున్న సమయంలో ఈ ఇద్దరు నేతల మధ్య ఈ మాటామంతీ నడిచింది. ఈ సంభాషణలో పుతిన్ మాట్లాడుతూ, బయోటెక్నాలజీ అభివృద్ధి వల్ల అవయవ మార్పిడులు సర్వసాధారణ మవుతాయని, దాని ద్వారా యవ్వనంగా ఉంటూ అమరత్వం సాధించవచ్చని వ్యాఖ్యానించారు. దీనికి జిన్‌పింగ్ స్పందిస్తూ, ఈ శతాబ్దంలో మానవులు 150 ఏళ్ల వరకు జీవించగలరనే అంచనాలు ఉన్నాయని తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ సమయంలో ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ వారిని చూసి నవ్వుతూ కనిపించినప్పటికీ, వారి సంభాషణలో పాలుపంచుకున్నారా లేదా అనే దానిపై స్పష్టత లేదు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా ఈ భారీ ఆయుధ ప్రదర్శనను నిర్వహించింది. దాదాపు 50 వేల మంది సందర్శకుల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో హైపర్‌సోనిక్ క్షిపణులు, అత్యాధునిక డ్రోన్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్ మాట్లాడుతూ, ప్రపంచానికి యుద్ధం కావాలో, శాంతికావాలో తేల్చుకోవాలని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి ముందు జరిగిన షాంఘై సహకార సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోడీతో పాటు 20 దేశాల అధినేతలు పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా పుతిన్, జిన్‌పింగ్ ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతంచేసే దిశగా 20 ఒప్పందాలపై సంతకాలు చేశారు. కృత్రిమ మేధ, గ్యాస్ పైప్‌లైన్ సహా పలు రంగాల్లో కలిసి పని చేయాలని నిర్ణయించారు.

## ఎనిమిదేళ్లకు మోడీ ప్రభుత్వానికి జ్ఞానోదయం

### ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** జీఎస్టీ సంస్కరణల విషయంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి ఎనిమిదేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జ్ఞానోదయం కలిగిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎద్దేవా చేశారు. ఇన్నాళ్లకు కేంద్ర ప్రభుత్వం కుంభకర్ణ నిద్ర వీడి మేల్కొనడం మంచి విషయమేనంటూ ఆయన గురువారం వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జీఎస్టీ కౌన్సిల్ ఇటీవల పన్ను స్లాబులలో కీలక మార్పులు చేసిన నేపథ్యంలో ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. గత దశాబ్ద కాలంగా జీఎస్టీని సరళీకరించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తూనే ఉందని ఖర్గే గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వం ఒకే దేశం, ఒకే పన్ను అనే నినాదాన్ని ఒకే దేశం, 9 పన్నులుగా మార్చేసిందన్నారు. సరళమైన పన్నుల విధానంతో జీఎస్టీ 2.0ను తాము 2019, 2024 మేనిఫెస్టోల లోనే ప్రతిపాదించామని తెలిపారు. ఒకప్పుడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నరేంద్ర మోడీనే జీఎస్టీని తీవ్రంగా వ్యతిరేకించారని ఖర్గే ఆరోపించారు. 2011లో అప్పటి ఆర్థిక మంత్రి ప్రణబ్‌ముఖర్జీ జీఎస్టీ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు బీజేపీ అడ్డుపడింది. కానీ ఇవాళ అదే బీజేపీ ప్రభుత్వం రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు జరిగాయని సంబరాలు చేసుకుంటోంది. సామాన్యుల నుంచి పన్నులు వసూలు చేయడం గొప్ప ఘనత అన్నట్లుగా వ్యవహరిస్తోందని ఆయన దుయ్యబట్టారు. వసూలవుతున్న మొత్తం జీఎస్టీలో 64 శాతం పేద, మధ్యతరగతి ప్రజల నుంచే వస్తోందని, కేవలం 3 శాతం మాత్రమే కుబేరుల నుంచి వస్తోందని ఆయన ఆరోపించారు. తాజాగా చేపట్టిన సంస్కరణల వల్ల రాష్ట్రాలు ఆదాయం కోల్పోయే అవకాశం ఉన్నందున, 2024-25ను ఆధార సంవత్సరంగా తీసుకుని ఐదేళ్లపాటు పూర్తి పరిహారం చెల్లించాలని ఖర్గే డిమాండ్ చేశారు. అలాగే, సంక్లిష్టమైన జీఎస్టీ నిబంధనలను తొలగిస్తేనే ఎంఎస్‌ఎంఇరంగానికి నిజమైన ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ప్రారంభించిన వెంటనే సముద్రంలో మునిగిన పర్యాటక నౌక



**అంకారా, సెప్టెంబరు 4:** తుర్కియేలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. కొత్తగా నిర్మించి ప్రారంభించిన నిమిషాల్లోనే ఓ లగ్జరీ నౌక సముద్రంలో మునిగిపోయింది. ప్రసిద్ధ పర్యాటక ప్రదేశమైన జోంగుల్డక్ తీరంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. దాదాపు పది లక్షల డాలర్లతో ఈ లగ్జరీ నౌకను నిర్మించారు. దీని ఖరీదు భారత కరెన్సీలో దాదాపు 8.74 కోట్లన్నమాట. 24 మీటర్ల పొడవున్న ఈ లగ్జరీ నౌకకు 'డోల్స్ వెంటో' అని పేరు పెట్టారు. తుర్కియేలోని మెడ్ యిల్మాజ్ షిప్‌యార్డ్‌లో ఈ నౌకను గ్రాండ్‌గా ప్రారంభించారు. కొంత మంది ప్రయాణికులు, సిబ్బందితో నౌక సముద్రంలో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. అయితే ప్రారంభమైన 15 నిమిషాలకే ఈ నౌక సముద్రంలో మునిగి పోయింది. ఊహించని ఈ ఘటనతో భయాందోళనకు గురైన ప్రయాణికులు, సిబ్బంది వెంటనే సముద్రంలోకి దూకేశారు. అనంతరం సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. యజమాని, కెప్టెన్ కూడా సముద్రంలో దూకి ప్రాణాలు కాపాడుకున్నారు.


## నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌కు మరమ్మతులు చేస్తున్న పాక్



**కరాచి, సెప్టెంబరు 4:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో దెబ్బతిన్న కీలకమైన నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌కు మరమ్మతులుచేస్తోంది. ఆపరేషన్ సిందూర్‌లో దెబ్బతిన్న అన్ని ఎయిర్‌బేస్‌లను పాక్ ఇప్పుడు పునర్నిర్మిస్తోంది. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైన్యం జరిపిన దాడుల్లో ధ్వంసమైన నూర్‌ఖాన్ ఎయిర్ బేస్ పునర్నిర్మాణ పనులు చేపడుతోంది. ఇందుకు సంబంధించిన శాటిలైట్ చిత్రాలు బయటకు వచ్చాయి. పాక్ సైన్యం హెడ్‌క్వార్టర్స్ ఉన్న రావల్పిండిలో ఈ ఎయిర్‌బేస్ ఉంది. అంతేకాదు దేశ రాజధాని ఇస్లామాబాద్‌కు కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అందుకే ఈ ఎయిర్‌బేస్ రాజకీయంగా, సైనిక పరంగా ఎంతో సున్నితమైందిగా చెప్తారు. అన్ని ఎయిర్‌ఫోర్స్ ఆపరేషన్లకు ఈ వైమానిక స్థావరమే అడ్డా.

## భారత్, చైనాలపై యుఎస్ స్వరం సరికాదు

### రష్యా అధినేత పుతిన్



**మాస్కో, సెప్టెంబరు 4:** భారీ సుంకాల విధింపు నేపథ్యంలో భారత్-అమెరికాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. దీనిపై తాజాగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్, చైనాలపై అమెరికా చర్యలు సరైనవి కావన్నారు. ఎస్ఇఒ సదస్సు, మిలిటరీ పెరేడ్‌లో పాల్గొనేందుకు ఆయన చైనాలో పర్యటించిన సంగతి తెలిసిందే. తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. ట్రంప్ పరిపాలన ఆసియాలోని రెండు అతిపెద్ద శక్తులనూ అణగదొక్కేందుకు ఆర్థిక ఒత్తిడిని ఒక సాధనంగా ఉపయోగిస్తుందని ఆరోపించారు. భారత్-చైనాలు భాగస్వాములని పేర్కొంటూ వీరి ద్వైపాక్షికాన్ని ట్రంప్ బలహీనపరిచే ప్రయత్నం చేస్తున్నారు. '1.5 బిలియన్ల మంది జనాభా కలిగిన భారత్, చైనాలు శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థలు. ఆయా దేశాలకు ప్రత్యేక రాజకీయ వ్యవస్థలు, దేశీయ చట్టాలు ఉన్నాయి. టారిఫ్‌లతో వారిని శిక్షించే ప్రయత్నాలు చేస్తే అవి ఆ దేశ నాయకులను క్లిష్టతరంలోకి నెట్టేస్తాయి. ఈ క్రమంలో వారిలో ఎవరైనా బలహీనపడితే.. అతని రాజకీయ జీవితం ముగిసిపోతుంది. ఇరు దేశాల చరిత్రలో వలసవాదం వంటి కష్టతరమైన కాలం నడిచింది. వారి సార్వభౌమాధికారంపై చాలాకాలం పాటు పన్ను విధించారు. ఇప్పుడు వాటన్నింటికీ కాలం చెల్లింది. ఇంకా వాటిని అణగదొక్కేలా మాట్లాడటం సరైనది కాదు. భాగస్వాములతో మాట్లాడేప్పుడు సరైన పదాలు ఉపయోగించాలి' అని పుతిన్ పేర్కొన్నారు. కాగా ఈ ఉద్రిక్తతలు త్వరలో ముగుస్తాయన్నారు. మళ్లీ సాధారణ స్థితికి చేరుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో ట్రంప్ భారత్‌పై భారీగా సుంకాల భారాన్ని మోపారు. ఈ క్రమంలో అమెరికాలోని కొందరు నాయకులు భారత్‌పై నోరు పారేసుకుంటున్నారు. దీంతో ఇరు దేశాల మధ్యసంబంధాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అయితే, భారత్‌పై విధించింది సెకండరీ సుంకాల మాత్రమేనని ట్రంప్ అన్నారు. ఆ దేశంపై రెండు,మూడు విడతలు ఉన్నా యన్నారు. ఈ క్రమంలోభారత్‌తో కలిసే ఉన్నా మంటూనే ఆదేశం ప్రపంచంలోనే అత్యధికంగా సుంకాలు వసూలు చేస్తుందని ఆరోపించారు.

## టారిఫ్ వార్ నిలిపివేయక పోతే భారీ మూల్యం తప్పదు

### అమెరికాకు శశిథరూర్ హెచ్చరిక



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** భారత్‌తో అనుసరిస్తున్న సుంకాల యుద్ధాన్ని అమెరికా తక్షణమే విరమించుకోకపోతే భవిష్యత్తులో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ హెచ్చరించారు. ఒకప్పుడు చైనాను ఎవరు కోల్పోయారు అని వాషింగ్టన్‌లో చర్చ జరిగినట్టు, భవిష్యత్తులో భారత్‌ను ఎవరు కోల్పోయారని బాధపడే పరిస్థితిని తెచ్చుకోవద్దని అని ఆయన అమెరికాకు హితవు పలికారు. భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని దెబ్బతీసే చర్యలు ఇరు దేశాలకే కాక, ప్రపంచానికి కూడా మంచిది కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ ఆంగ్ల పత్రికలో రాసినవ్యాసంలో శశిథరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ నుంచి దిగుమతులపై అమెరికా 50శాతం వరకు సుంకాలు విధించడం,ముఖ్యంగా రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు అదనంగా 25శాతం సుంకం వేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు.

## లారీని ఢీకొన్న కారు: ఐదుగురు వ్యాపారులు మృతి



**పాట్నా, సెప్టెంబరు 4:** వేగంగా వెళ్తున్న కారు లారీ వెనుక భాగాన్ని ఢీకొట్టింది. అందులో ప్రయాణించిన ఐదుగురు వ్యాపారులు ఈ ప్రమాదంలో మరణించారు. ఈసంఘటన బీహార్‌లో జరిగింది. రాజధాని పాట్నాతో పాటు పరిసర జిల్లాల్లో పురుగుమందులు, వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారం చేస్తున్న వీరు బిజినెస్ పని కోసం ఫతుహాకు కారులోవెళ్లారు. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పాట్నాకు తిరిగి వస్తున్నారు. పర్సా బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుయా మోర్ సమీపంలో జాతీయ రహదారి నంబర్ 83పై వేగంగా వెళ్తున్న ఆ కారు లారీ వెనుక భాగాన్ని బలంగా ఢీకొట్టింది. కారు ముందు భాగం లారీ కిందకు చొచ్చుకెళ్లి ఇరుక్కు పోయింది. పెద్ద శబ్దం విన్న స్థానికులు వెంటనే ప్రమాద స్థలానికి చేరుకున్నారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు అక్కడకు చేరుకున్నారు. గ్యాస్ కట్టర్లు, క్రేన్ సహాయంతో రెండు గంటలు శ్రమించిన తర్వాత మృతదేహాలను కారు నుంచి బయటకు తీశారు.

# వరద నష్ట నివేదికలు జాగ్రత్తగా సిద్ధం చేయండి

### నిజామాబాద్ ఇన్‌చార్జి మంత్రి సీతక్క

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం విధానాలకు అనుగుణంగా వరద నష్ట నివేదిక తయారించాలని ఏ మాత్రం పొరపాటు జరిగినా విపత్తు సహాయం బాధితులకు అందకుండా పోతుందని అధికారులను నిజామాబాద్ ఇన్‌చార్జి మంత్రి సీతక్క హెచ్చరించారు. ముఖ్యమంత్రి పర్యటనలో క్షేత్రస్థాయి లో, జిల్లా సమీక్ష సమావేశంలో సీతక్క మాట్లాడుతూ ప్రజల కష్టాలలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో ముఖ్య మంత్రి శుక్రవారం కామారెడ్డిలో పర్యటిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ తక్కువ సమయంలో భారీ వర్షం కురవడం వల్ల ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చాయని, ప్రభుత్వం అలర్ట్ చేసిన వెంటనే అధికారులు, నాయకులు కలిసికట్టుగా పని చేయడం వల్ల 300 పైగా ప్రజల ప్రాణాలు కాపాడ గలిగామని అన్నారు. హైవే దెబ్బ తినడం వల్ల ఇబ్బందులు పడిన ఇతర రాష్ట్రాల ప్రజలకు కూడా ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందించడం జరిగిందని అన్నారు .పిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ, వరదల సమయంలో ముఖ్య మంత్రి ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలను ఆదుకున్నామని అన్నారు. వాతావరణ పరిస్థితుల కారణంగా గతంలో రాలేకపోయామని, పోచారం, నిజాంసాగర్ ప్రాజెక్టు వరద ఉధృతి ఎప్పటికప్పుడు పరిశీలించి చర్యలు చేపట్టామని అన్నారు. జహీరాబాద్ ఎంపి సురేష్‌షెట్కార్ మాట్లాడుతూ, వరదల వల్ల కామారెడ్డి జిల్లాలో తీవ్ర నష్టం జరిగిందని, ముఖ్యమంత్రి వెంటనే అధికార యంత్రాంగం అప్రమత్తం చేసి ప్రజల కష్టాల తొలగించేందుకు చర్యలు చేపట్టారని, దీని కోసం కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ, వరద సమయంలో అధికారులు బాగా పనిచేసే ప్రజల ప్రాణాల సంరక్షి ంచుకున్నారని అన్నారు. కామారెడ్డి ప్రజలలో ఆత్మస్థైర్యం నింపేందుకు ముఖ్యమంత్రి పర్యటించడం చాలా సంతోషంగా ఉందని, ఇక్కడే సమస్యలను శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే కోరారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు బ్రిడ్జి మరమ్మతు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇటి నర్సింహ

## రాజ్యాంగాన్ని, హక్కులను కాపాడే జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఎన్నుకోవాలి

### ఎంపిలకు సిపిఐ నేత ఇటి నర్సింహ విజ్ఞప్తి

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** రాజ్యాంగం, ప్రాథమిక హక్కులను సమర్థించే ప్రతిపక్షాల కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఎన్నుకోవాలని పార్లమెంట్ సభ్యులకు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ.టి.నర్సింహ విజ్ఞప్తి చేశారు. నిరంకుశ, నియంతృత్వ పాలన నుంచి దేశాన్ని, రాజ్యాంగాన్ని రక్షించడానికి రాజ్యాంగం, న్యాయవ్యవస్థలో అనుభవం ఉన్న వ్యక్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి ఉపరాష్ట్రపతి పదవికి అన్ని విధాల అర్హుడని ఆయన చెప్పారు. గురువారం సిపిఐ హైదరాబాద్ జిల్లా ఆధ్వ ర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించాలని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని జరుగుతున్న పోరాటంలో నిజాయితీగా ఆయన తన బాధ్యతను నిర్వహి స్తారని, గతంలో ఆయన న్యాయ మూర్తిగా ఉన్న సందర్భంలో ప్రజాస్వామ్య దృక్పథం కలిగి రాజ్యాంగాన్ని, పౌరుల హక్కులను కాపాడటం కోసం తీర్పులు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. దేశంలో అత్యంత విశిష్టమైన, ప్రగతిశీల న్యాయనిపుణులలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఒకరన్నారు. ఇటీవల జరిగిన సిపిఐ రాష్ట్ర మహాసభలలో పార్టీ సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఇ.టి.నర్సింహను హైదరాబాద్ జిల్లా సమితి గజమాల, శాలువాతో ఘనంగా సత్కరించింది.




సమావేశలో మాట్లాడుతున్న ప్రొ. జి.హరగోపాల్

## కాల్పుల విరమణతోపాటు మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలి

### ప్రజాస్వామికవాదుల విజ్ఞప్తి

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణలో కాల్పుల విరమణ ప్రకటించి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరుతూ ఇప్పటికే 7,500 మంది ప్రముఖులు, పౌరులతో సంతకాలను సేకరించామని పలువురు ప్రజాస్వామిక వాదులు తెలిపారు. ఇంకా సేకరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమర్పిస్తామన్నారు. పూర్వవిప్లవవిద్యార్థి వేదిక ఆధ్వర్యలో గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రజాస్వామికవాదులు మాట్లాడారు. ప్రొఫెసర్ జి.హరగోపాల్ మాట్లాడుతూ బిజెపి కూటమి తప్ప మిగతా అన్ని రాజకీయ పార్టీలు కూడా మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలని కోరుతున్నాయన్నారు. మావోయిస్టులు లేవదీసిన సామాజిక సమస్యలను పరిష్కారించాలేగాని, అణిచివేత పరిష్కారం కాదన్నారు. తెలంగాణ పౌర సమాజం అభిప్రాయాన్ని కూడగట్టడానికి పూర్వ విప్లవ విద్యార్థి వేదిక రెండు నెలల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆయన వివరించారు. మావోయిస్టులపై కాల్పుల విరమణ ప్రకటన చేయాలని ఆయన ప్రభుత్వాన్ని, ఆపరేషన్ కగార్ నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని, బిజెపేతర ఇతర రాష్ట్ర ప్రభుత్వాలను కూడా కోరారు. దేశ పౌరులందరికి రాజ్యాంగం కలి ్పంచిన జీవించే హక్కును కాపాడటానికి కాల్పుల విరమణ ప్రకటించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని హరగోపాల్ విజ్ఞప్తి చేశారు. ప్రముఖులు సజయ్, నాగయ్య, ఎ.కె.ప్రభాకర్, మేల్కో మార్గరేట్, దొంతం చరణ్, రెహెమాన్, ప్రహ్లద్, విరహత్‌ఆలీ, నరేష్‌కుమార్, అనుశ్రీ మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా రాజ్యాంగంపైన ప్రమాణం చేసి, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని, జీవించే హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు.



## సజ్జనార్ ఎన్నో సంస్కరణలు చేపట్టారు!

### ఆర్టీసి ఎండిగా నాలుగేళ్లు పూర్తిచేసుకున్న ఆయనకు ఉన్నతాధికారుల సన్మానం

**హైదరాబాద్ సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్‌టిసి) వైస్ ఛైర్మన్, ఎండీగా విసి సజ్జనార్ పలు సంస్కరణలు తీసుకొచ్చారని ఆర్‌టిసి ఉన్నతాధి కారులు అన్నారు. సంస్కరణల మూలంగా ఆర్‌టిసి ముందుకు సాగుతోందని అన్నారు. సజ్జనార్ ఆర్‌టిసి వైస్ ఛైర్మన్, ఎండిగా బాధ్యతలు స్వీకరించి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్‌టిసి ఉన్నతాధికారులు, అధికారులు గురువారం అభినందనలు తెలిపారు. నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురు వారం హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైస్‌ఛైర్మన్, ఎండిగా సంస్థలో సజ్జనార్ ప్రవేశపెట్టిన వినూత్న కార్యక్రమాలను ఉన్నతాధికారులు, అధికారులు గుర్తుచేసుకున్నారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయానికి 24వ ర్యాంక్

### ప్రభుత్వ మద్దతు, సిబ్బంది కృషి ప్రధాన కారణం

### ఉపకులపతి అల్దాస్ జానయ్య

**అత్తాపూర్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాల పనితీరుపై భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ నిర్వహించిన సర్వే నివేదిక ఎన్ఐఆర్ఎఫ్ (నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమవర్క్ -2025 గురువారం విడుదల అయ్యింది. ఈ జాబితాలో దేశంలోని అన్ని వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ విశ్వవిద్యాలయాలు, సంస్థల జాబితాలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 24వ ర్యాంక్ ను సాధించింది. 2015 లో పీజెటీఏయూ ఆరవ ర్యాంక్ సాధించగా, 2023లో ఆ ర్యాంక్ 37కు పడిపోయింది.ఇప్పుడు పనితీరు మెరుగుపరుచుకుని 24 ర్యాంకు సాధించిందని పీజెటీఏయూ ఉపకులపతి అల్దాస్ జానయ్య వివరించారు. దక్షిణాదిలోని అన్ని వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ విశ్వవిద్యాలయాలు, సంస్థల్లో 4వ స్థానంలో పీజెటీఏయూ నిలవడం గర్వకారణమని జానయ్య అన్నారు. 10 నెలల క్రితం తాను పీజెటీఏయూ ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విశ్వవిద్యాలయ ర్యాంకింగ్ మెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అనేక కార్యక్రమాలు చేపట్టడం వల్ల ఈ యేడాది ర్యాంకు మెరుగుపడిందని ఆయన తెలిపారు. విశ్వవిద్యాలయం పరిధిలో ప్రత్యేకంగా 4 ఆధునిక పరిశోధన కేంద్రాలు ప్రారంభించానన్నారు. సహజ వనరుల పరిరక్షణ, యూరియా, ఇతర రసాయన ఎరువుల వినియోగం తగ్గింపు, నీటి సమర్థ యాజమాన్యం వంటి ముఖ్యమైన అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా ఖిఖిరైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే వినూత్న కార్యక్రమాన్ని అమలుచేసి సుమారు 1200 గ్రామాల్లో 1,20,000 మంది రైతులని శాస్త్ర వేత్తలు ప్రత్యక్షంగా కలిసి ఆ అంశాలపై అవగాహన కల్పించారని జానయ్య వివరించారు. అలాగే సుమారు 11వేల గ్రామాల్లో ఎంపిక చేసిన అభ్యుదయ రైతులకి నాణ్యమైన 40 వేల విత్తన కిట్లను పంపిణీ చేశామని జానయ్య పేర్కొన్నారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి ( ఐసీఏఆర్), ముఖ్యమంత్రి రేవంత్ ఒడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్‌రావు నిరంతర మార్గదర్శకత్వం, తోడ్పాటుతో ఈ ర్యాంకు సాధించగలిగామన్నారు. అదేవిధంగా బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల కృషి, తోడ్పాటు ర్యాంకుల పెరుగుదలకు దోహదం చేసిందని జానయ్య అన్నారు. వారందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో 2026 లో 10వ ర్యాంకు, 2027లో 5వ ర్యాంకు సాధిస్తామని అల్ధాస్ జానయ్య ధీమా వ్యక్తం చేశారు.



ఉపకులపతి అల్దాస్ జానయ్య

# జిఎస్‌టి తగ్గింపు.. సామాన్యులకు ఎంతో ఊరట

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** న్యూఢిల్లీలో జరిగిన 56వ వస్తుసేవల పన్ను (జిఎస్‌టి) మండలి సమావేశంలో, దేశవ్యాప్తంగా సామాన్యులు, రైతులు, మధ్యతరగతి, యువతకు నేరుగా ఆర్థిక ఊరట కలిగించేలా జిఎస్‌టి స్లాబ్‌లను సులభతరం చేసి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలకు మేలు జరిగేలా జిఎస్‌టి ట్యాక్స్ తగ్గిస్తూ కౌన్సిల్ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. 12శాతం, 28శాతం పన్నుస్లాబ్‌లను పూర్తిగా రద్దు చేసిందని, 12శాతం స్లాబ్ రద్దు చేయడంతో, ఆ పరిధిలో ఉన్న అనేక నిత్యావసర వస్తువులు ఇప్పుడు 5శాతం స్లాబ్‌లలోకి రానున్నాయి. మరికొన్ని వస్తువులపై జిఎస్‌టి శాతం జీరోకు తగ్గించబడిందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో, జిఎస్‌టి రేట్ల తగ్గింపు ద్వారా సామాన్యులు, రైతులు, విద్యార్థులు, మధ్యతరగతి ప్రజలు, మహిళలు, యువతకు నేరుగా ఆర్థిక ఊరట కల్పిస్తుందన్నారు. ఇది చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. మోడీ ప్రభుత్వం వినాయక చవితి, బతుకమ్మ, దసరా పండుగల వేళ బహుమతిగా పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యవసర వస్తువులపై ట్యాక్స్ తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ స్వాగతిస్తూ, ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. మోడీ ప్రభుత్వం దేశాన్ని ఆత్మనిర్బర అభివృద్ధి

పరచిన భారత్‌గా తీర్చిదిద్దుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతమేదీ సాధించలేక, ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై విమర్శలు చేస్తుందన్నారు. మోడీ తల్లిని దూషించేలా చేసిన వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి జిఎస్‌టి తగ్గించినందుకు, పండుగ సమయంలో ఊరట ఇచ్చినందుకు బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పాలభిషేకం కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించిందన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణలోని భాగ్యనగరం గణేష్ నిమజ్జన శోభాయాత్రకు ముఖ్య అతిథిగా హాజరు రానున్నారు. మొజంజాహి మార్కెట్‌లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానానికి అనుగుణంగా శోభాయాత్రలో పాల్గొని, కొన్ని అభివృద్ధి కార్యక్రమాలను వర్చువల్ ద్వారా ప్రారంభించనున్నారని తెలిపారు. భారతదేశం అమెరికా, రష్యా వంటి దేశాలపై ఆధారపడే దేశం కాదు. అమెరికా విధించే టారిఫ్ వల్ల ప్రపంచ దేశాలు భయపడుతున్నా, భారత్ మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియాను ముందుకు తీసుకుని జిఎస్‌టి రేట్లు తగ్గించిందన్నారు. తెలంగాణలో యూరియా కృత్రిమ కొరతను కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టిస్తుందని, మోడీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అవసరమైన యూరియాను పంపిణీ చేస్తుందని, రాష్ట్రంలో బ్లాక్ మార్కెట్‌ను అడ్డుకోలేకపోతుందన్నారు.

# అడ్వొకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలుచేయాలి

### సిఎంకు న్యాయవాదుల పోస్ట్‌కార్డుల ఉద్యమం

**హైదరాబాద్ సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ద్వారా విన్నవించాలని రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు శేరి ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి భాశెట్టి కార్తీక్ లు న్యాయవాద సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యక్ష సమా వేశంలో వారు మాట్లాడుతూ రోజురోజుకు న్యాయవాదులపై దౌర్జన్యాలు జరుపడమేగాక వారిని హతమారున్తున్నారని ఆవేదనను వ్యక్త పరిచారు. న్యాయవాద వృతిలో భాగంగా న్యాయం కోసం పోరాడుతున్న న్యాయవాదుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని వాపోయారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలుపరచాలని డిమాండ్ చేశారు.




రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యాలయంలో నిర్వ హించిన ప్రత్యక్ష సమావేశంలో ప్రసంగిస్తున్న న్యాయవాదులు

# రూ.4 కోట్ల విలువైన ఇంటిని యాదగిరీశుడికి విరాళమిచ్చిన భక్తుడు

### దాత ముత్తినేని వెంకటేశ్వర్లును అభినందించిన మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** తిలక్‌నగర్ లో నాలుగు కోట్లకి పైగా విలువ చేసే ఇంటిని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామికి విరాళంగా అందజేశారు. గురువారం చిక్కడపల్లిలో సబ రిజిస్ట్రార్ ఆఫీసులో దేవుడి పేరు మీదకు యాదగిరిగుట్ట ఇఒ వెంకటరావు సమక్షంలో ఆ భవంతిని ట్రాన్స్ ఫర్ చేయించారు. ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి ముత్తినేని వెంకటేశ్వర్లు, తిలక్ నగర్ లోని తన సొంత ప్రాపర్టీ 152 గజాలలో నిర్మితమైన జీ+3, పెంట్ హౌస్ కలిపి ఉన్న ఇల్లు దేవస్థానానికి అందజేశారు. రిజిస్ట్రేషన్ అనంతరం సంబంధిత డాక్యుమెంట్లను ఆయన, ఈవో వెంటకరావుకి, టెంపుల్ చైర్మన్ నరసింహమూర్తి, దేవస్థాన అధికారుల సమక్షంలో దేవస్థానానికి అందజేశారు. ఈ సందర్భంగా ఈవో వెంకటరావు, దాత వెంకటేశ్వర్లును స్వామివారి కండువాతో సన్మానం చేశారు. స్వామివారి ప్రసాదం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. లక్ష్మీనరసింహ స్వామి మీద భక్తితో విలువల ప్రాపర్టీని ట్రాన్స్ ఫర్ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పుడైనా టెంపుల్ వచ్చి ఆ స్వామి వారి ఆశీస్సులు పొందవచ్చని చెప్పారు. స్వామివారి అనుగ్రహం ఎల్లవేళలా ఉంటుందని స్పష్టం చేశారు. కాగా, దాత ముత్తినేని వెంకటేశ్వర్లును రాష్ట్ర దేవాదాయ శాఖ కొండా సురేఖ, ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్ ప్రత్యేకంగా అభినందించారు.

# బాలికపై అత్యాచారం కేసులో 22 యేళ్ల జైలు, జరిమానా

**చండూరు రూరల్, ప్రభాతవార్త:** మైనర్ బాలికపై అత్యాచారం చేసిన దుండగుడికి కోర్టు 22 ఏళ్ళ జైలుశిక్షతో పాటు 35వేల జరిమాన విధించిన ఘటన మండల పరిధిలో దోనిపాముల గ్రామంలో చోటుచేసుకుంది. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపిన వివరాల ప్రకారం చండూరు మండలంలో గల దోనిపాముల గ్రామానికి చెందిన తిప్పర్తి యాదయ్య తండ్రి లింగయ్య,ఒక మైనర్ బాలికపై ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో లైంగిక దాడికి పాల్పడటం జరిగిందిఙ బాధితురాలు తల్లి తేది 18 /12/2016 న ఇచ్చిన పిర్యాదు మేరకు నిందితుడిపైన నసీఆర్‌నెం:139/2016 ఎస్సీ. పీఓసీఎస్ నెం : 214/2018 యూ/ఎస్ 452,506,376(1)(ఎన్) ఐపీసీ సెక్షన్ 5(హెచ్) ఆర్/డబ్ల్యూ 6 ఆఫ్ ఫోక్సో యాక్ట్2012 మరియు చండూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ అనంతరం కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయగా గురువారం రెండో అడిష నల్ కమ్ ఎస్సీ ఎస్టీ కోర్టు, అత్యాచారం, ఫోక్సో కేసుల కోర్ట్ నిందితునికి దోషిగా నిర్ధారించి, 1) సెక్షన్ ఐపీసీ ఫోక్సో చట్టం(సెక్షన్ 3 ఆర్/డబ్ల్యూ 4 ఆఫ్ ఫోక్సో యాక్ట్ 2012) ప్రకారం 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.25,000 జరిమానా, 2) ఐపీసీ సెక్షన్ 4521 సంవత్సరం కారా గార శిక్ష మరియు రూ.5,000 జరినామ, 3) ఐపీసీ సెక్షన్ 506 (క్రిమినల్ ఇంటిమిడేషన్)కు గాను 1 సంవత్సరపు కారాగార శిక్ష, రూ.5,000 జరిమానా విధించగా మొత్తం కలిపి 22 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.35,000/జారీనామా బాధితురాలికి రూ.10 లక్షల రూపా యల పరిహారంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందించాలని తీర్పు వెలు వడించిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవర్ తెలిపారు.

ఈ కేసులో సరైన సాక్ష్యాధారాలు సేకరించి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన సీఐ రమేష్ కుమార్,ఎస్సై భాస్కర్‌రెడ్డి అలాగే ప్రాసెక్యూషన్‌కు సహకరించిన నల్లగొండ డి.ఎస్.పి కె.శివరాం రెడ్డి, చండూరు సిఐ ఆదిరెడ్డి, యస్.ఐ నర్సింగ్ వెంకన్న, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వేముల రంజిత్ కుమార్,దిదీవీ రామాంజనేయులు, లైజన్ అధికారులు, లీగల్ ఆఫీసర్ బరోసా సెంటర్ కె.కల్పన, శి.నరేందర్, వి.మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## సిఎం రేవంత్ కాళ్లు హరీశ్‌రావు మొక్కారనడం సరికాదు

### పద్మాదేవేందర్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** కాళేశ్వరంపై శాసనసభలో బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ డొల్లతనాన్ని ఎండగట్టారని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేస్తూ మాజీ సిఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతి స్తున్నామని అన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి కాళ్లను హరీష్ రావు మొక్కారనడం బాధ కలిగించిందని, హరీష్ రావు గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కవిత రౌండ్‌టేబుల్ భేటీపెట్టినా పార్టీ నేతలకు సమాచారం ఇవ్వలేదని, రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో కవిత ఉన్నారని మండిపడ్డారు. కెసిఆర్ కుమార్తెగా కవిత గౌరవాన్ని నిలుపుకోలేకపోయారని, కవిత తనకు తానే గొయ్యి తవ్వుకు న్నారని పద్మాదేవేందర్‌రెడ్డి విమర్శలు గుప్పించారు.



బిసి భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, చిత్రంలో రాజ్ కుమార్, నీల వెంకటేష్ తదితరులు

## ఫీజు బకాయలు 6వేల కోట్లు ఇవ్వకపోతే రాష్ట్రం అగ్నిగుండం: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** వారం రోజుల్లో కాలేజీ విద్యార్థుల ఫీజుల బకాయలు 6వేల కోట్లు ఇవ్వకపోతే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుం దని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం బిసి భవన్‌లో 14 బి.సి సంఘాల ప్రతినిధులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 14 లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజుల బకాయిలు వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో మంత్రులు, ఎమ్మెల్యేలను ఘెరావ్ చేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డికి 14 బీసీ సంఘాలు ప్రతినిధుల సంతకాలతో లేఖ రాశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ స్కాలర్‌షిప్, ఫీజు బకాయిలు, స్కీమును ప్రభుత్వం నిరక్ష ్యం చేయడం తగదన్నారు.ఫీజులు కట్టాలని విద్యార్థులపై కళాశాల యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారు. కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన 20 నెలల్లో రూ.20లు కూడా విడుదల చేయలేదని విమర్శించారు.ఏపీలో 1500 కోట్లు విడుదల చేశారు. మన రాష్ట్రంలో ఫీజులు, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. సమావేశంలో బిసి సంఘాల ప్రతినిధులు రాజ్‌కుమార్, లాల్ కృష్ణ, నీల వెంకటేష్, రాజేందర్, మోడీ రాందేవ్, రేగుల మధుసూదన్ రావు, లింగయ్య యాదవ్, నిఖిల్ పటేల్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.




తెలంగాణ ప్రజారాజ్యం కార్యాలయంలో మాట్లాడుతున్న పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్

## కెసిఆర్ కుటుంబం అవినీతి, అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి

### టిపిపి వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుటుంబ అవినీతి అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపించాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్ డిమాండ్ చేశారు. కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత కేవలం మాజీ మంత్రి హరీష్ రావు, ఎంపీ సంతోష్‌కుమార్‌పైనే ఆరోపణలు చేసిందని, కేటీఆర్, కెసిఆర్‌లు కూడా అవినీతి అక్రమాలలో భాగస్వాము లేనని ఆయన ఆరోపించారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు కల్వకుంట్ల కవితకు అవినీతి అక్రమాలు కనిపించలేదని, ఇప్పుడు నీతులు చెప్తుందని ఆయన ధ్వజం మెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి అక్రమాలతో పాటు కెసిఆర్ పాలనలో జరిగిన అన్ని అక్రమాలపై సమగ్రదర్యాప్తు జరిపిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఇసుక మాఫియాను నడిపించి ఎంతోమంది అమాయకుల ప్రాణాలు తీశారని దీనిపై కూడా విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మతో బిజెపి నేతల భేటీ


### రజాకార్ సినిమా ప్రత్యేక ప్రదర్శనకు హాజరుకావాలని కోరిన నేతలు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబరు 17న నిజాం నియంతృత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాట చరిత్ర ఆధారంగా రూపొందిన రజాకార్ సినిమాను సెప్టెంబర్ 11న ప్రసాద్ సినీ థియేటర్‌లో ప్రత్యేక ప్రదర్శనగా నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి హాజరు కావాలని గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కోరారు. గురువారం తెలంగాణ విమోచన కమిటీ సభ్యులు, తెలంగాణ విమోచన కమిటీ చైర్మన్ సి. అంజి రెడ్డి నేతృత్వంలోని బృందం గవర్నర్‌ను కలిసారు. గవర్నర్‌ను కలిసిన వారిలో కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, గూడూరు నారాయణ్ రెడ్డి,గోలి మధుసూదన్ రెడ్డి, పి. విక్రం రెడ్డి, నందకం దివాకర్, పాతూరి కరుణ పాల్గొన్నారు. గవర్నర్‌తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రముఖులను కూడా ఆహ్వానిస్తామని విమోచన కమిటీ చైర్మన్ అంజిరెడ్డి తెలిపారు.

## ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా సేవా కార్యాక్రమాలు చేపట్టాలి

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవాపక్షంలో భాగంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు సేవా కార్యక్రమంలో నిమగ్నం కావాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు పిలుపు ఇచ్చారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ శ్రేణులకు మార్గదర్శనం చేశారు. స్వచ్ఛ భారత్, పర్యావరణ పరిరక్షణ కోసం జన్మ ఇచ్చిన తల్లి కోసం ప్రతి ఒక్కరూ చెట్లు నాటడం, రక్తదాన శిబిరం వరకు అనేక సేవా కార్యక్రమాల గురించి వారికి వివరించారు. పార్టీ కార్యక్రమాలతో పాటు సామాజిక, సేవా కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంస్థాగత చంద్రశేఖర్ తివారి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, శాసనమండలి సభ్యులు మల్క కొమరయ్య, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్, గీతామూర్తి, గణేష్ జిల్లా రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.



లడ్డూను కైవసం చేసుకున్న కొండపల్లి గణేశ్

## రికార్డు ధర పలికిన మాదాపూర్ మైహోమ్ భుజా గణనాథుడి లడ్డూ

### రూ.51.07 లక్షలకు సొంతం చేసుకున్న కొండపల్లి గణేశ్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** వినాయకుడి పండుగ అంటే అందరికీ గుర్తుకొచ్చేది భారీ గణపతి విగ్రహాలతో పాటు లడ్డూ వేలం పాటలు కూడా. గత కొన్ని సంవత్సరాలుగా బాలాపూర్ లడ్డూ మాత్రమే కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా రికార్డు స్థాయిలో లడ్డూ వేలంపాటలు జరుగుతున్నాయి. తాజాగా మాదాపూర్ మై హోమ్ భుజ గణనాథుడి లడ్డూ ఈ సంవత్సరం రికార్డు ధర పలికింది. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మై హోమ్ భుజాలో ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డూను మై హోమ్ భుజాకే చెందిన గణేష్ రియల్ ఎస్టేట్ యజమాని కొండపల్లి గణేష్ రూ.51.07 లక్షలకు సొంతం చేసుకున్నారు. గత సంవత్సరం సైతం కొండపల్లి గణేష్ వేలం పాటలో మై హోమ్ భుజ లడ్డును రూ.29 లక్షలకు సొంతం చేసుకున్నాడు. మై హోమ్ భుజాలో ప్రతి సంవత్సరం లడ్డూ వేలం పాట రికార్డులు సృష్టిస్తుంది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం సైతం మాదాపూర్ మై హోమ్ భుజాలో వినాయక నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మై హోమ్ భుజ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గణనాథుడి లడ్డూ వేలం పాట పోటాపోటీగా సాగింది. గణేష్ రియల్ ఎస్టేట్ యజమాని కొండపల్లి గణేష్, సరిత దంపతులు రూ.51,07,777 లక్షలకు లడ్డూను సొంతం చేసుకున్నారు. ఖమ్మం జిల్లా ఇల్లందుకు చెందిన కొండపల్లి గణేష్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ నగరంలోని మై హోమ్ భుజాలో ఉంటున్నాడు. గత సంవత్సరం సైతం రూ.29 లక్షల రికార్డు ధరకు మై హోమ్ లడ్డును కొండపల్లి గణేష్ సొంతం చేసుకోగా, వరుసగా రెండవ సంవత్సరం రూ.51,07,777 లక్షలకు సొంతం చేసుకున్నాడు. ఈ సందర్భంగా కొండపల్లి గణేష్ మాట్లాడుతూ గణనాథుడి లడ్డును సొంతం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. గత సంవత్సరం లడ్డు దక్కించుకున్న తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు వైన్ షాపులు టెండర్‌లో వచ్చాయని, ఈ సంవత్సరం తెలంగాణ వైన్ షాప్ టెండర్లను సైతం మరిన్ని షాపులు దక్కుతాయని వేలం పాటలో లడ్డును దక్కించుకున్నట్లు తెలిపారు. గణనాథుడి లడ్డూ ప్రసాదాన్ని బంధుమిత్రులకు సన్నిహితులకు అందజేస్తానని అన్నారు.

# పోచారం ప్రాజెక్టు శాశ్వత మరమ్మతులకు ప్రతిపాదనలు చేయండి

### ప్రభుత్వశాఖల మధ్య సమన్వయం ఉంటే క్రైసిస్ మేనేజ్‌మెంట్ సులభం

### విపత్తు సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠినచర్యలు : ఉద్యోగులకు హెచ్చరిక

### కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష




**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** పోచారం ప్రాజెక్టును శాశ్వత ప్రాతిపదిక మరమ్మతు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వెంటనే ప్రాజెక్టును పునరుద్ధరణ పనులు చేయట్టాలని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం సాయంత్రం సీఎం కామారెడ్డి కలెక్టరేట్ లో మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో 334 గ్రామాలలో రూ.242.35 కోట్ల పంట నష్టం జరిగిందని జిల్లా యంత్రాంగం గణాంకాలు వెల్లడిస్తున్నాయని ఆవేదన చెందారు 76రోడ్లు, 17 డ్రైన్‌లు, ఎనిమిది తాగు నీటివనరులు దెబ్బతిన్నాయని తెలిపారు. 1,508 ఇళ్లు దెబ్బతినగా 1,435 ఇళ్లకు పరిహారం ఇచ్చారని మిగితా 73కు త్వరగా ఇవ్వాలని అధికారులకు సూచించారు. క్రైసిస్ మేనేజ్‌మెంట్ సమయంలో శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచిం చారు. జిల్లా కలెక్టర్లు వివిధ శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. సమస్య వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో వ్యవహారించాలని ఆయన చెప్పుకొచ్చారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన పంటలు, రహదారులు, గృహాలు, మౌలిక వసతులు తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండి నష్ట నివారణ చర్యలు వేగవంతంగా చేపట్టారని అభినందించారు. రాబోయే రోజుల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించాలన్నారు. విపత్తు సమయంలో పాలన యంత్రాంగం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద సహాయక చర్యల్లో అధికారులు చూపుతున్న చొరవను అభినందించిన సిఎం, వరద నష్టపరిహారానికి యుద్ధ ప్రాతిపదికన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి పారదర్శక నివేదికలు రూపొందించి కేంద్రానికి పంపాలని సూచించారు. పంటల నష్టం, గృహ నష్టం, రహదారుల దెబ్బతినడం, మౌలిక వసతుల పునరుద్ధరణకు సంబంధించి ఖచ్చితమైన వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ కు సిఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు తయారు చేయాలని, విధుల్లో అలసత్వం కనబరిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం, తాగు నీరు, వైద్య సేవలు, పునరావాసం వంటి మౌలిక అవసరాలు తక్షణమే అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమస్యలు వచ్చినప్పుడు మాత్రమే కాకుండా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండే విధంగా జిల్లా యంత్రాంగం పని చేయాలని సిఎం స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పకడ్బందీగా అమలు చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాబోయే 15 రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఇంచార్జ మంత్రి సీతక్క ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను సమీక్షలో సీతక్క దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుంచి రిలీఫ్ ఫండ్‌ను రాబట్టుకోవాలని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం వరద సహాయంపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి నివేదిక సమర్పించాలని సిఎం సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదల వలన జరిగిన నష్టాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎం ముందు వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, గౌరవ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా ప్రత్యేక అధికారి రాజీవగాంధీ హన్మంతు, ఎస్పీ రాజేష్‌చంద్ర, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలను, ప్రజల బాధలను వివరిస్తూ ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన కూడా ముఖ్యమంత్రి చూసి చలించిపోయారు.

**యూరియా ఉంది..**

**ఆలస్యం కారణంగా రైతుల ఆందోళనలు**

రైతులు ఎక్కువ సేపు లైన్లో నిలబడి అలిసిపోతున్నారని సిఎం రేవంత్ రెడ్డి తెలి పారు. అలిసిపోవడం వల్ల అసలు యూరియా లేదని చెప్తున్నారని పేర్కొన్నారు. యూరియా సరిపడా అందుబాటులో ఉందని చెప్పుకొచ్చారు. అందరూ ఒకే దగ్గర ఉండేసరికి యూరియా కోసం ఉన్న లైన్ పెద్దగా కనిపిస్తుందని స్పష్టం చేశారు. లైన్లో చివర ఉన్న వారికి యూరియా ఇవ్వాలంటే 8 గంటల సమయం పడుతుందని వివరించారు. ఆ 8 గంటలు లైన్లో నిలబడలేక, సహనం కోల్పోయి.. ధర్నాలు చేస్తు న్నారని అన్నారు. రైతులను ఎవరో ఒకరు తీసుకెళ్లి కావాలనే రోడ్ల మీద కూర్చో పెడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.

# సింగరేణిలోని 4 గనులకు ఫైవ్‌స్టార్ రేటింగ్ అవార్డులు

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నుంచి స్వీకరించిన సిఎండి బలరామ్




**గోదావరిఖని, ప్రభాతవార్త:** పర్యావరణహిత చర్యలు, సంక్షేమం, సౌకర్యాల కల్పనలో ఉత్తమ కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరానికి జాతీయ స్థాయిలో 4 బొగ్గు గనులకు ఫైవ్‌స్టార్ రేటింగ్‌ను సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది. గురువారం ముంబయిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్. బలరామ్ ఈ అవార్డులను అందుకున్నారు. ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్న గనులలో రామగుండం 3 ఏరియాకి చెందిన ఆర్ జి ఓ సి1 ఎక్స్ టెన్షన్, ఇల్లందు ఏరియాకి చెందిన జే కే5 ఓసి, భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే6 గని , ఆర్కే న్యూటెక్ గనులు ఉన్నాయి.

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు ప్రతీ ఏడాది దేశంలో అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్ ను ఇస్తూ అత్యుత్తమ స్టార్ రేటు సాధించిన గనుల యాజమాన్యాలను అభినందిస్తూ అవార్డులను అందిస్తూ ఉంటారు.

ఈ యేడాది గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడంపై హర్షం వ్యక్తం చేశారు. గతంలో కొన్ని గనులకు 2 స్టార్ రేటింగ్లు కూడా లభించగా.. ఈ సారి అన్ని గనులు కూడా తమ పనితీరును మెరుగుపరచుకుని 3 స్టార్ రేటింగ్ సాధించడం విశేషం.

# చవితి వేడుకల్లో అపశ్రుతి

### డిజె సౌండ్‌కు మరో ప్రాణం బలి

### డ్యాన్స్ చేస్తూ యువకుడు మృతి!



**విజయనగరం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయనగరం జిల్లా కేంద్రంలో జరుగుతున్న చవితి వేడుకల్లో విషాదం చోటు చేసుకుంది. వేడుకల్లో భాగంగా చెవులు దద్దరిల్లేలా వినిపిస్తున్న డీజే సౌండ్ మరో ప్రాణాన్ని బలిగొంది. అది కూడా నిండా పాతికేళ్ళు కూడా నిండని యువకుడిని బలి తీసుకుంది. జిల్లా కేంద్రంలోని బొబ్బాదిపేటలో వినాయక నిమజ్జనంలో డీజే సౌండ్ బాక్సుల ముందు డాన్స్ చేస్తూ బొబ్బాది హారీశ్(22) ఉన్నట్టుండి కుప్పకూలిపోయాడు. హుటాహుటిన ఆస్పత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది. అప్పటికే అతడి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. ఆస్పత్రికి వచ్చేటప్పటికే అతడు చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన అతడు ఇటీవల క్యాంపస్ ఇంటర్వ్యూలో ఉద్యోగం కూడా సాధించాడు. సంబరాల సంగతి ఎలా ఉన్నా డీజేలో వచ్చే భారీ శబ్దాల ధ్వని గుండెపై ఎఫెక్ట్ చూపిస్తుందని వైద్యులు పదేపదే హెచ్చరిస్తున్నారు.



# ఇంకెన్నాళ్లు బిఆర్ఎస్‌కు దోచిపెడతారు?

### స్వేచ్ఛగా వ్యాపారం చేసే పరిస్థితిని కల్పిస్తా

### కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** 20 యేళ్లుగా గ్రానైట్ వ్యాపారులంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారని, ఇంకెన్నాళ్లు దోచిపెడతారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఒక్కో గ్రానైట్ కటింగ్ మిషన్ దుకాణం నుండి సభ్యత్వం పేరుతో గ్రానైట్ అసోసియేషన్ రూ.10 లక్షల నుండి రూ.50 లక్షలదాకా వసూలు చేసిందని, ఆ సొమ్మును ఏం చేశారో చెప్పాలన్నారు. గ్రానైట్ వ్యాపారుల నుండి వెయ్యి కోట్లు తీసుకున్నట్లు నాపై కొందరు దుష్ప్రచారం చేస్తూ నిందలేసినా ఖండించలేదన్నారు. గురువారంగణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించేందుకు బండి సంజయ్ మానకొండూరు చెరువు, చింతకుంట కెనాల్, కరీంనగర్ లో పర్యటించారు. అక్కడ గ్రానైట్ అసోసియేషన్ నాయకుడు తిరుపతి గౌడ్ తోపాటు మరికొందరు నాయకులు ఎదురుపడ్డాట్లు సంజయ్ తెలిపారు...ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్లొచ్చాక వ్యాపార సంబంధాలు మెరుగుపడ్డాయని, గ్రానైట్ వ్యాపారం పుంజుకునే అవకాశం ఉందని గ్రానైట్ అసోసియేషన్ నేతలు చెప్పారన్నారు. సంజయ్ స్పందిస్తూ 'మరి కనీసం ప్రెస్ మీట్ పెట్టి మోదీకి థ్యాంక్స్ అయినా చెప్పారా? ఎందుకు చెప్పలేదు? అని ప్రశ్నించారు.. కొందరు వ్యాపారాల కోసం రాజకీయాలను వాడుకుంటున్నరు. కొందరు రాజకీయ నాయకులై వ్యాపారాలను పెంచుకుంటు, వచ్చిన సొమ్ముతో రాజకీయాలు చేస్తారనీ, మాలోంటోళ్లను ఓడగొట్టాలని చూస్తరు.' అని ఆయన ఆరోపించారు. గ్రానైట్ అసోసియేషన్ నుండి బండి సంజయ్ కోట్ల రూపాయల లంచం తీసుకున్నాడంటూ గతంలో జరిగిన దుష్ప్రచారాన్ని సంజయ్ వారి వద్ద ప్రస్తావించారు. ఎవ్వరికీ పైసలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే పరిస్థితిని కల్పిస్తానని, సమాజానికి సేవ చేసే కార్యక్రమాలు చేయాలని కోరారు.

# ఎస్ఎల్‌బిసిని 2027 డిసెంబరు9న జాతికి అంకితం చేయడమే లక్ష్యం

### సమీక్షా సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 4,ప్రభాతవార్త:** ఎస్ఎల్‌బిసి 2027 డిసెంబరు9న తెలంగాణ జాతికి అంకితం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సిఎం రేవంత్ రెడ్డి నీటిపారుదల అధికారులకు లక్ష్యం నిర్ధేశించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని నీటి పారుదల శాఖ సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ హర్పాల్ సింగ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా ఉన్నారు. ఎస్ఎల్‌బిసిపై జరిగిన సమీక్షలో సొరంగం తవ్వేపనులు ఒక్క రోజు కూడా ఆలస్యం కావడానికి వీలు లేదు అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రపంచ స్థాయి అత్యాధునిక సాంకేతిక నైపుణ్యం తో పనులు చేపట్టాలని చెప్పారు గతం లో జరిగిన తప్పులు, లోటు పాట్లు పునరావృతం కాకుండా పక్కడ్బందీగా అత్యంత భద్రంగా రక్షణ చర్యలు చేపట్టి ముందుకు సాగాలని చెప్పారు. అనుభవం ఉన్న ఆర్మీ అధికారుల సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించారు. సర్వే తో పాటు పనులు పూర్తి అయ్యేంత వరకు ఆయా రంగాల్లో నిష్ణాతులైన అన్ని ఏజెన్సీల సలహాలు సూచనలతోవారి భాగస్వామ్యం తో యుద్ధ ప్రాతిపదికన పనులు కొనసాగించాలని అదేశించారు. ఎస్ ఎల్‌బిసి కేవలం నల్గొండ జిల్లా కే కాదు తెలంగాణ అత్యంత కీలకమని అన్నారు. ఎలాంటి ఖర్చు లేకుండా నీళ్ల ఇవ్వడానికి ఎస్ ఎల్ బి సి లో అవకాశం ఉందని తెలిపారు. శ్రీశైలం నుంచి అక్కంపల్లి రిజర్వాయర్ వరకు ఉన్న సమస్యల పైన తక్షణమే సమాచారం ఇవ్వాలని నీటిపారుదలశాఖ ఇంజనీర్లను కోరారు. ఒక్క సమావేశం లోనే అన్ని సమస్యలకు పరిష్కారమని తెలిపారు. అటవీ శాఖ అనుమతులపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎస్ ఎల్ బిసిపనులకు గ్రీన్ ఛానల్ లో నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. సొరంగం పనుల కోసం కాంట్రాక్టు సంస్థ జేపి అసోసియేట్స్ అన్ని పరికరాలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు,. కాంట్రాక్టు సంస్థ ఒక్క రోజు పనులు ఆలస్యం చేసినా ఒప్పుకోనని ఆయన అన్నారు. సొరంగం తొవ్వకం లో సింగరేణి నిపుణుల సేవలను వినియోగించుకోవాలి ఎస్ ఎల్ బీ సీ పనులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగాలని చెప్పారు.

# శ్రీశైలం నుంచి భారీగా లీకేజి

### 3,10 గేట్ల నుంచి దిగువకు

### వృధాగా పోతున్న నీరు



**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** శ్రీశైలం ప్రాజెక్టుకు చెందిన 3,10నంబరు గేట్లులీక్ కావడంతో దిగువకు వృధాగా నీరు పోతున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్వహణలో ఉన్న శ్రీశైలం డ్యామ్‌కు వర్షాకాలం ఆరంభంలో మరమ్మతులు చేశారు. గేట్లకు లక్షల రూపాయలు వ్యయంచేసి రబ్బరు సీళ్ళు బిగించారు. రెండునెలలుకూడా కాకముందే లీకేజి అరికట్టాల్సిన రబ్బరు సీళ్ళు విఫలమైనాయి. ఇంజనీర్ల పర్యవేక్షణ లేకవడంతో తూతూ మంత్రంగా ఆపరేషన్ అండ్ మేంటనెన్స్ పనులు చేయడంతో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగమైంది. శ్రీశైలం డ్యామ్ ఉనికి ప్రమాదంగా లీకేజి మారింది. ఈ సంవత్సరం శ్రీశైలం జలాశయం త్వరగా నిండింది. కానీ ఆ నీటిని నిలుపుకోలేని పరిస్థితి నెలకొంది. శ్రీశైల జలాశయానికి జూరాల నుంచి ఈ ఏడాది జూన్ 1 నుంచి, సుంకేసుల నుంచి జులై 5 నుంచి వరద ప్రవాహం ప్రారంభ మైంది. బుధ వారం నాటికి 1133.57 టీఎంసీల వరద నీరు వచ్చి చేరింది. 43 రోజుల పాటు శ్రీశైల జలాశయం గేట్లు ఎత్తారు. వరద తగ్గడంతో గేట్లు మూసివేశారు. ప్రస్తుతం జలాశయంలో 883.20 అడుగులు, నీటినిల్వ 205.6627 టీఎంసీ లుగా నమోదైంది. ఎగువ నుంచి( జూరాల, సుంకేసుల) 1,73,883 క్యూసెక్కుల వరద వస్తోంది. విద్యుదుత్పత్తి చేస్తూ 66,568 క్యూసెక్కులను నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.

# దేశంలో 47% మంత్రులపై క్రిమినల్ కేసులు!

### 643 మంత్రుల్లో 302 మందిపై కేసులు

### దేశంలో బిలియనీర్ మంత్రులు కూడా ఎక్కువే

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** దేశంలో సుమారు 47 శాతం మంది మంత్రులు నేరారోపణలు ఎదుర్కొంటున్నారని ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం 'ఏడిఆర్' తన తాజా నివేదికలో పేర్కొంది. అందులో హత్య, కిడ్నాప్, మహిళలపై నేరాలు వంటి తీవ్రమైన అభియోగాలు ఉన్నాయని చెప్పింది. ఐదేళ్ల లేదా అంతకంటే ఎక్కువ శిక్ష విధించే తీవ్రమైన నేరారోపణలపై ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రులు వరుసగా 30 రోజులు అరెస్ట్ లేదా నిర్బంధించినా ఒక నెలలోపు వారి పదవిని కోల్పోయేలా కేంద్రం మూడు బిల్లులను ప్రవేశపెట్టిన కొన్ని రోజుల తర్వాత నివేదిక రావడం గమనార్హం. 27 రాష్ట్ర అసెంబ్లీలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర మంత్రి మండలి నుంచి 643 మంది మంత్రుల అఫిడవిట్లను ఎడిఆర్ పరిశీలించింది. 302 మంది మంత్రులపై క్రిమినల్ కేసులు ఉంటే వాటిలో 174 మంది తీవ్రమైన క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారని గుర్తించింది. నివేదిక ప్రకారం, 336 మంది బీజేపీకి చెందిన మంత్రుల్లో 136 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. 88 మంది మంది తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్‌లో 45 మంది మంత్రులు క్రిమినల్ కేసులు ఎదుర్కొంటుంటే వీరిలో 18 మందిపై తీవ్రమైన నేరాలు ఉన్నాయి. 31 మంది డీఎంకే మంత్రుల్లో 27 మంది అంటే దాదాపు 87 శాతం మంది క్రిమినల్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. 14 మంది తీవ్రమైన కేసులు ఎదుర్కొంటున్నారు. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన 40 మంది మంత్రుల్లో 13 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. వీరిలో 8 మందిపై తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. ఆప్ మంత్రుల్లో 16 మందిలో 11 మంది క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారు.

ఐదుగురు తీవ్రమైన కేసులు ఎదుర్కొంటున్నారు. జాతీయ స్థాయిలో 72 మంది కేంద్ర మంత్రులలో 29 మంది తమ అఫిడవిట్లలో క్రిమినల్ కేసులు ఉన్నట్లు ప్రకటించారు. రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, బీహార్, ఒడిశా, మహారాష్ట్ర, కర్ణాటక, పంజాబ్, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, పుదుచ్చేరి 11 అసెంబ్లీల్లో 60 శాతం కంటే ఎక్కువ మంది మంత్రులపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. మొత్తం 643 మంది మంత్రుల మొత్తం ఆస్తులు రూ. 23,929 కోట్లుగా ఉన్నాయి.

## సర్వేపల్లి స్ఫూర్తితో విద్యారంగం అభివృద్ధిపై దృష్టి

### పాఠశాల నుంచి వర్సిటీ వరకు ప్రత్యేక దృష్టి

### విద్యా శాఖకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# నియామకాలు.. పదోన్నతులతో గురువులకు పెద్దపీట

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** దేశ భవిష్యత్ తరగతి గదిలో రూపుదిద్దుకుం టుందని విద్యావేత్త కొఠారి అన్నారు. అటువంటి తరగతి గదిని సజీవంగా ఉంచేది... దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే... అలాంటి ఉపాధ్యాయులకు తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం సముచిత గౌరవం ఇస్తోంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెడుతోంది. రాష్ట్రపతిగా, ఉప రాష్ట్రపతిగా సేవలందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ .. తనను తాను ఉపాధ్యాయునిగా చెప్పుకోవడానికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారంటే ఉపాధ్యాయులకు ఉన్న గౌరవం ఎంత విలువైనదో అర్థం చేసుకోవచ్చు. అందుకే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని గురుపూజోత్సవంగా జరుపుకుంటున్నాం. సెప్టెంబర్ 5 గురు పూజోత్సవం సందర్భంగా విద్యా వ్యవస్థకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం పట్టం కడుతోంది. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలంటే పాఠశాలల్లో తగిన సంఖ్యలో ఉపాధ్యాయులు, కళాశాల్లలో లెక్చరర్లు ఉండాలి.. ఈ అవసరాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఉపాధ్యాయుల నియామకానికి ప్రాధాన్యం ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే 10,006 మంది ఉపాధ్యాయులను, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 1,265 మంది జూనియర్ లెక్చరర్లు, 64 మంది జూనియర్ అసిస్టెంట్లు, 30 మంది లైబ్రేరియన్ల నియామకాన్ని చేపట్టింది. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న 19,717 మంది ఉపాధ్యాయులకు 2024 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రమోషన్లు ఇచ్చింది. 2024-25 విద్యా సంవత్సరంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా 46,555 మంది ఉపాధ్యాయుల బదిలీలను ప్రభుత్వం పూర్తి చేసింది. 2025 ఆగస్టులో 4,454 మంది ఉపాధ్యాయులకు ఎస్జీటీ నుంచి స్కూల్ అసిస్టెంట్లుగా, స్కూల్ అసిస్టెంట్ నుంచి గ్రేడ్-2 హెడ్ మాస్టర్లుగా ప్రమోషన్లు కల్పించింది. 55 మంది జూనియర్ లెక్చరర్లకు ప్రిన్సిపాళ్లుగా, 22 మంది జూనియర్ లెక్చరర్లకు డిగ్రీ లెక్చరర్లుగా ప్రమోషన్లు కల్పించింది. నాణ్యమైన బోధనకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా 1,13,942 ఉపాధ్యాయులు, 5,605 రిసోర్స్ పర్సన్లకు వేసవి సెలవుల్లో శిక్షణ తరగతులను నిర్వహించింది. ఉపాధ్యాయుల నియామకం, హేతుబద్ధమైన బదిలీల విధానంతో ఈ ఏడాది 41 కొత్తగా ప్రభుత్వ పాఠశాలలను ప్రారంభించింది. ఈ పాఠశాలల్లో 1565 మంది విద్యార్థులు చేరారు. ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించిన డీఎస్సీ రాయాలంటే తొలుత ఉపాధ్యాయ అర్హత పరీక్షలో (టెట్) అర్హత సాధించాల్సి ఉంటుంది. ఉమ్మడి రాష్ట్రంలో 2011 నుంచి 2014 వరకు నాలుగుసార్లు టెట్ నిర్వహించగా, బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల కాలంలో కేవలం నాలుగు సార్లు మాత్రమే టెట్ నిర్వహించింది. 2018 నుంచి 2021వరకు వరుసగా నాలుగేళ్ల టెట్‌ను గత ప్రభుత్వం నిర్వహించలేదు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది. ఆ సమయంలో టెట్ విషయంలో గత ప్రభుత్వ నిరక్ష్యం ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లడంతో వెంటనే టెట్ నిర్వహించాలని ఆదేశించారు. 2024 మే, జూన్ నెలల్లో టెట్ నిర్వహించగా రెండు పేపర్లకు కలిపి 2,36,487 మంది రాశారు. 2024 డిసెంబరు, 2025 జూన్ నెలలోనూ టెట్ ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. 2023-24 బడ్జెట్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా రంగానికి రూ.19,093 కోట్లు కేటాయిస్తే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం 2024-25 బడ్జెట్‌లో గత బడ్జెట్ కన్నా రూ.2 వేల కోట్లు అధికంగా రూ.21,292 కోట్లు కేటాయించింది. 2025-26 బడ్జెట్‌లో విద్యా శాఖకు రూ.23,108 కోట్లు కేటాయించింది. మొత్తం బడ్జెట్‌లో ఇది సుమారు 8 శాతం. కులమతబేధాలు లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశ్యంతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూల్స్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ప్రతి నియోజకవర్గంలో ఒక బాలురు, ఒక బాలికల యంగ్ రెసిడెన్షియల్స్ స్కూల్స్ నిర్మించనున్నారు. ఒక్కో పాఠశాల నిర్మాణానికి సుమారు రూ.200 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించనుంది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనా కాలంలో యూనివర్సిటీలపై పూర్తి నిరక్ష్యం చూపింది. టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను ఒక్కరినీ నియమించేలేదు.. యూనివర్సిటీల్లో దాదాపు 80 శాతం ఖాళీలుగా ఉండడానికి కారణం గత ప్రభుత్వ అలసత్వమే. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్లను నియమించింది. మహిళా విద్యాపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. తెలంగాణలో మహిళా విశ్వ విద్యాలయం ఉండాలనే ఉద్దేశంతో వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. ఆ యూన్సివర్సిటీకి వైస్ ఛాన్సలర్‌ను నియమించారు. ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు సైతం సరైన నైపుణ్యాలు లేక ఉపాధి అవకాశాలు లభించడం లేదు... దీనిని సరిదిద్దాలని ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో, అన్ని రంగాల్లోనూ తెలంగాణ విద్యార్థులు రాణించాలనే ఉద్దేశంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు.




# జిఎస్‌టి రేట్ల తగ్గింపుపై బిజెపి నేతల సంబురాలు

### ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సామాన్యులు, రైతులు, పేద, మధ్యతరగతి ప్రజలు, మహిళలు, యువతకు ప్రయోజనం చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి రేట్ల తగ్గింపు సంస్కరణలు ప్రకటించిన సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి ఆధ్వర్యంలో, పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎదుట ఘనంగా సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, మహిళా మోర్చా కార్యకర్తలు, ఇతర నాయకులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జిఎస్‌టి రేట్ల తగ్గింపు, ప్రక్రియల సంస్కరణల ద్వారా సామాన్యులు, రైతులు, ఎంఎస్ఎంఈలు, మధ్యతరగతి, మహిళలు, యువతకు నేరుగా ఆర్థిక ఉపశమనం కలిగే విధంగా తీసుకున్న నిర్ణయాలను బిజెపి తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా ఘనంగా స్వాగతించింది.

# 'కొత్తలోక 'ను ప్రేక్షకులు ఆదరిస్తున్నారు

# విడుదలకు ముందే రికార్డుల వేట

ఇంకా ట్రైలర్ కూడా విడుదల కాకముందే,



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నూతన చిత్రం 'ఓజీ'ఉత్తర అమెరికా బాక్సాఫీస్ వద్దసంచలనాలు సృష్టిస్తూ, తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ప్రీమియర్ ప్రీసేల్స్‌లో 1 మిలియన్ డాలర్లను రాబట్టి, ఈ సంచలనాత్మక ఘనతను అత్యంత వేగంగా సాధించిన చిత్రంగా నిలిచింది పవన్ కళ్యాణ్ స్టార్ డమ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు. తన అసాధారణ క్రేజ్ తో ఎన్నో రికార్డులను ఖాతాలో వేసుకున్నారు. ఇప్పుడు 'ఓజీ'తుఫానుతో మరోసారి బాక్సాఫీస్ లెక్కలు సరి చేస్తున్నారు. అభిమానులతో పాటు, ట్రేడ్ వర్గాలు సైతం పవన్ కళ్యాణ్ సృష్టిస్తున్న సరికొత్త రికార్డుల పట్ల ఆసక్తిగా ఉన్నారు. ఓజాస్ గంభీర అనే శక్తివంతమైన పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదలకు మూడు వారాల ముందే.. ఓజీగా ఆయన బాక్సాఫీస్‌ను శాసిస్తున్నారు. ఆకలితో ఉన్న చిరుతపులిలా, పవన్ కళ్యాణ్ ఒకదాని తర్వాత ఒకటి అన్నట్టుగా రికార్డులను వేటాడుతున్నారు. ఓజీ చిత్రం నుండి ఇప్పటిదాకా విడుదలైన ప్రతి పోస్టర్, ప్రతి గ్లింప్స్ సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టించాయి. ఖిఓజీఖిపై అంచనాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. పవన్ కళ్యాణ్ అభిమానులు మాత్రమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులంతా ఈ సినిమా కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారు. 'ఓజీ'వసూళ్ల పరంగా బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టించి, మైలురాయి చిత్రంగా నిలుస్తుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. పవన్ కళ్యాణ్ గంభీరగా గర్జించనున్న 'ఓజీ'చిత్రంలో ఇమ్రాన్ హాష్మీ, ప్రియాంక అరుళ్ మోహన్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి, అర్జున్ దాస్ వంటి అద్భుతమైన తారాగణం ఉన్నారు. దర్శకుడు సుజీత్ ఈ చిత్రాన్ని ఒక సినిమాటిక్ తుఫానుగా రూపొందిస్తున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు..ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

ప్రముఖ కథానాయకుడు దుల్కర్ సల్మాన్ కి చెందిన వేఫేరర్ ఫిలిమ్స్ నిర్మాణ సంస్థ నిర్మించిన మలయాళ చిత్రం 'కొత్త లోక 1: చంద్ర'. డొమినిక్ అరుణ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కళ్యాణి ప్రియదర్శన్, నస్లెన్ కె. గఫూర్ ప్రధాన పాత్రలు పోషించారు. తెలుగు



రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ, 'కొత్త లోక 1: చంద్ర' పేరుతో విడుదల చేశారు. భారతదేశపు మొట్టమొదటి మహిళా సూపర్ హీరో చిత్రంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కొత్త లోక 1: చంద్ర'.. కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంటోంది. భారీ వసూళ్ళను రాబడుతూ మలయాళ సినీ చరిత్రలో సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. మొదటి వారంలోనే రూ.100 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి సంచలన విజయం దిశగాదూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో చిత్ర విజయోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులునాగ్ అశ్విన్, వెంకీ అట్లూరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రముఖ కథానాయకుడు, చిత్ర నిర్మాత దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ,కొత్త లోక కోసం ఇంత మంచి టీంతో పనిచేయడం సంతోషంగా ఉంది. ప్రతి ఒక్కరూ సినిమా కోసం మనసుపెట్టి పనిచేశారు. ఉత్తమ నటీనటులు, ఉత్తమ సాంకేతిక నిపుణుల మద్దతుతోనే ఇంతగొప్ప సినిమా చేయగలిగాము. అందరూ తమ డ్రీమ్ లా ఈ సినిమా కోసం పని చేశారు. కొత్త లోక సినిమాని ఆదరిస్తున్న తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. నన్ను ఎలాగైతే మీ వాడిగా భావించారో, అలాగే కొత్త లోకను కూడా మీ సినిమాగా భావించి ఆదరిస్తున్నందుకు ధన్యవాదాలుఅన్నారు.ప్రముఖ దర్శకుడు నాగ్‌అశ్విన్ మాట్లాడుతూ.. ఇలాంటి మంచి చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. తెలుగు ప్రేక్షకులు మరింతగా ఆదరిస్తారని నమ్ముతున్నానునని అన్నారు. ప్రముఖ దర్శకుడు వెంకీ అట్లూరి మాట్లాడుతూ... ఈ సినిమాని నమ్మి నిర్మాతగా ధైర్యం చేసిన దుల్కర్ సల్మాన్‌ని ముందుగాఅభినందించాలి. అలాగే సినిమాటోగ్రాఫర్ నిమిష్ రవి, ఆర్ట్ డైరెక్టర్ బంగ్లాన్ లను ప్రత్యేకంగా అభినందించాలి. సినిమాలో ప్రతి ఒక్కరూ అద్భుతంగా నటించారు. కళ్యాణి ప్రియదర్శన్ గొప్పగా నటించింది. ఈ సినిమా ఇంత గొప్పగా మలిచిన దర్శకుడు డొమినిక్ అరుణ్ ప్రతి ప్రశంసకు అర్హుడు. నాగవంశీ ఈ సినిమాతో విజయం సాధించడం ఆనందంగా ఉంది. అన్నారు.నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ.. ఈ సినిమా టీజర్ చూసి తెలుగులో నేనే విడుదల చేయాలి అనుకున్నాను.చిత్ర కథానాయిక కళ్యాణి ప్రియదర్శన్ మాట్లాడుతూ,నాకు ప్రేమ చూపించిన మొదటి ప్రేక్షకులు తెలుగువారే. అది నేను ఎప్పటికీ మరచిపోను. . కొత్తలోక సినిమాని తెలుగు సినిమాలా భావించి ఆదరిస్తున్నారు. ప్రముఖ యాంకర్ సుమ వ్యాఖ్యాతగా వైభవంగా జరిగిన ఈ వేడుకలో నటులు అరుణ్‌కురియన్, చందు, ఛాయాగ్రాహకుడు నిమిష్ రవి, కళా దర్శకుడు బంగ్లాన్, రచయిత్రి శాంతి, గీత రచయిత రాంబాబు పాల్గొని'కొత్త లోక 1: చంద్ర' చిత్ర విజయం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సినిమాకి బ్రహ్మరథం పడుతున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు.


శివానీ నాగరం

# 'ఆల్క' రూపంలో సరికొత్త థ్రిల్లర్ డ్రామా

అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న "ఆల్కహాల్" చిత్ర టీజర్ విడుదలైంది. ఈ సినిమా ప్రేక్షకులను కట్టిపడేసే, ఒక గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని ఇస్తుందనే నమ్మకాన్ని టీజర్ కలిగించింది. "ఆల్కహాల్" చిత్రం ఒక ఉత్కంఠభరితమైన థ్రిల్లర్ డ్రామా అని తెలిపేలా టీజర్ ను అద్భుతంగా రూపొందించారు. మద్యం కథానాయకుడి జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో, తాగడానికి ముందు , తాగిన తరువాత అతని ప్రవర్తన, దాని చుట్టూ జరిగే సంఘటనల సమాహారాన్ని ఈ టీజర్ సూచిస్తుంది.హాస్యం మాత్రమే కాకుండా, నవరసాలను అద్భుతంగా పలికించగల నటుడిగా పేరుగాంచిన అల్లరి నరేష్,"ఆల్కహాల్" రూపంలో మరో వైవిధ్యమైన చిత్రాన్ని అందించబోతున్నారు. ఇందులో ఆయన సరికొత్త అవతారంలో కనిపిస్తున్నారు. ఈ సినిమాతో నరేష్, పూర్తిగా కొత్త మార్గంలో అడుగుపెడుతున్నట్లు కనిపిస్తోంది. ఇది ప్రేక్షకులలో ఉత్సుకతను పెంచుతుంది. సుహాస్ నటించిన ఫ్యామిలీ డ్రామా తో విమర్శకుల ప్రశంసలతో పాటు, ప్రేక్షకుల మెప్పు పొందిన దర్శకుడు మెహర్ తేజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈసారి ఆయన, ఈ సినిమాని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రసిద్ధి చెందిన నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. "ఆల్కహాల్" టీజర్ లో సాంకేతిక నిపుణుల ప్రతిభ అడుగడుగునా కనిపించింది. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తుండగా, చేతన్ భరద్వాజ్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. ఛాయాగ్రాహకుడిగా జిజు సన్నీ, ఎడిటర్‌గా నిరంజన్ దేవరమానే వ్యవహరిస్తున్నారు.. అల్లరి నరేష్, సత్య కలయికలో పండే వినూత్న హాస్యం ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. వీరి కలయిక, ఈ మిస్టరీ మరియు థ్రిల్లింగ్ డ్రామాకు వినోద పొరలను జోడిస్తుంది. ఈ చిత్రం జనవరి 1, 2026న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.



# 'మటన్‌సూప్' సాంగ్ విడుదల



డిఫరెంట్ కథ, కథనాలతో రామకృష్ణ వట్టికూటి సమర్పణలో అలుక్కా స్టూడియోస్, శ్రీ వారాహి ఆర్ట్స్, భవిష్య విహార్ చిత్రాలు (బివిసి) బ్యానర్లపై రమణ్, వర్షా విశ్వనాథ్ హీరో హీరోయిన్లుగా రామచంద్ర వట్టికూటి తెరకెక్కించిన చిత్రం 'మటన్ సూప్'. విట్‌నెస్ ది రియల్ క్రైమ్ ట్యాగ్ లైన్. మల్లిఖార్జున ఎలికా (గోపాల్), రామకృష్ణ సనపల, అరుణ్ చంద్ర వట్టికూటి నిర్మాతలు గా రానున్న ఈ నూతన చిత్రానికి సంబంధిం చిన టైటిల్ పోస్టర్, మోషన్ పోస్టర్, పాటలు ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.రీసెంట్‌గా తనికెళ్ల భరణి రిలీజ్ చేసిన 'హర హర శంకరా 'అనే పాట కూడా మంచి ప్రశంసల్ని దక్కించి, మంచి వ్యూస్‌తో దూసుకుపోతోంది. ఈ క్రమంలోతాజాగా ప్రముఖ నటుడు మురళీ మోహన్ ' కల్లు కొట్టు కాడ 'అంటూ సాగే మరో మంచి మాస్ ఎనర్జిటిక్ నంబర్‌ను రిలీజ్ చేశారు. ఈ ప్రత్యేక గీతాన్ని సూరన్న రచించారు. సూరన్న, రేలారే రేలా గోపాల్, సుజాత వాసు కలిసి ఆలపించిన ఈ పాటకు వెంకీ వీణ అందించిన బాణీ ఎంతో క్యాచీగా ఉంది. ఇక లిరికల్ వీడియోని చూస్తుంటే సత్య మాస్టర్ కొరియోగ్రఫీ మరో స్పెషల్ అట్రాక్షన్ కానున్నట్టుగా కనిపిస్తోంది.సాంగ్ రిలీజ్ చేసిన అనంతరం మురళీ మోహన్ మాట్లాడుతూ,మటన్ సూప్‌టైటిల్ చాలా బాగుంది.యంగ్ టీం చేసిన ఈ ప్రయత్నానికి పెద్ద సక్సెస్ దక్కాలి. సాంగ్ చాలా బాగుంది. అల వైకుంఠపురములో సూరన్న మంచి పాటను పాడారు. జాన పద గీతాలు ప్రస్తుతం ఎక్కువ సక్సెస్ అవుతున్నాయి.'మటన్ సూప్' పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు.చిత్ర దర్శకుడు రామచంద్ర వట్టికూటి మాట్లాడుత., 'కల్లు కొట్టు కాడ' పాటను రిలీజ్ చేసిన మురళీ మోహన్‌కి థాంక్స్ ఈ పాట ఎస్ఆర్‌కే గారి వల్లే పుట్టింది. గోపాల్ లేకపోతే ఈ ప్రాజెక్ట్ ఉండేది కాదు. మా అన్న ,రామకృష్ణ నాకు ఈ ప్రయాణంలో అండగా నిలిచారు. మా హీరో రమణ్ సహకారం ఎప్పటికీ మర్చిపోలేను. మా సినిమాను పర్వతనేని రాంబాబు నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లారు. త్వరలోనే ఆడియెన్స్ ముందుకు తీసుకు రాబోతోన్నామని అన్నారు.నిర్మాత మల్లిఖార్జున ఎలికా (గోపాల్) మాట్లాడుతూ.నాలాంటి చిన్న వాళ్లను ఆశీర్వదించేందుకు వచ్చిన మురళీ మోహన్‌కి థాంక్స్.కల్లు కొట్టు కాడసాంగ్ చాలా బాగా వచ్చింది. వెంకీ వీణ మంచి బాణీని ఇచ్చారు. ఈ పాట వినగానే గ్రాండ్‌గా తీయాలని ఫిక్స్ అయ్యాం. త్వరలోనే మా 'మటన్ సూప్' చిత్రం ఆడియెన్స్ ముందుకు రాబోతోంది అని అన్నారు.నిర్మాత రామకృష్ణ సనపల మాట్లాడుతూ.,'మటన్ సూప్' చిత్రంలో 'కల్లు కొట్టు కాడ' అంటూ సాగే రెండో పాటను రిలీజ్ చేసిన మురళీ మోహన్‌కి థాంక్స్. ఇలాంటి పెద్దల సహకారం వల్లే మా లాంటి చిన్న నిర్మాతలు, మాలాంటి వాళ్లు తీసే చిన్న చిత్రాలు నిలబడుతున్నాయి. త్వరలోనే మా సినిమాను ఆడియెన్స్ ముందుకు తీసుకు రాబోతోన్నామని అన్నారు.హీరో రమణ్ మాట్లాడుతూ..'మటన్ సూప్'సినిమాలోని మాస్ సాంగ్‌ను రిలీజ్ చేసిన మురళీ మోహన్‌కి ధన్యవాదాలు. ఈ విషయంలో సహకరించిన ప్రభుకి, పర్వతనేని రాంబాబుకి థాంక్స్. రామచంద్రఈ చిత్రాన్ని బాగా తీశారు. ఈ మూవీ పెద్ద సక్సెస్ అవుతుందని నమ్మకంగా ఉన్నామని అన్నారు.నటుడు గోవింద్ శ్రీనివాస్ మాట్లాడుతూ,ఈ చిత్రంలోని'కల్లు కొట్టు కాడ' పాటను రిలీజ్ చేసిన మురళీ మోహన్‌కి ధన్యవాదాలు. ఈ చిత్రంలో రామచంద్ర నాకు మంచి పాత్రను ఇచ్చారు. సినిమా చాలా బాగా వచ్చింది. ఈ మూవీని త్వరలోనే ఆడియెన్స్ ముందుకు తీసుకు రాబోతోన్నామని అన్నారు.

# సీజన్ 4లో సందడి చేసిన జెనీలియా



సెఆహా ఓటీటీ "తెలుగు ఇండియన్ ఐడల్ తెలుగులో అతి పెద్ద సింగింగ్ షో ఆహా ఓటీటీ తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4 సక్సెస్ ఫుల్‌గా ప్రేక్షకుల్ని అలరిస్తోంది. ఈ సీజన్4 ఎపిసోడ్ లో తాజాగా హాసినీగా తెలుగు ఆడియెన్స్ కు గుర్తుండిపోయిన హీరోయిన్ జెనీలియా అతిథిగా పాల్గొన్నారు. జెనీలియా అతిథిగా సందడి చేయడం తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4కు ఒక హైలైట్ గా నిలుస్తోంది.ఈ సంగీత కార్యక్రమానికి ప్రముఖ సంగీత దర్శకులు తమన్, గాయకులు కార్తీక్ మరియు గీతా మాధురి జడ్జెస్ గా అలాగే శ్రీరామచంద్ర హోస్ట్ గా, సమీరా భరద్వాజ్ కో హోస్ట్ గా వ్యవహరిస్తున్నారు. ప్రతి శుక్రవారం, శనివారం సాయంత్రం 7 గంటలకు ఆహా ఓటీటీలో తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4ప్రసారమవుతోంది. ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూనే ప్రతిభ ప్రోత్సహించేందుకు ఈ తరహా రియాలటీ షోలను ఆహా అందించడంపై సర్వత్రా ప్రశంసలు వస్తున్నాయి .

# క్రేజీ యాక్షన్ ఎంటర్ టైనర్

శివకార్తికేయన్ హై ఆక్టేన్ యాక్షన్ ఎంటర్టైనర్ మదరాసి. ఎ.ఆర్. మురుగదాస్ దర్శకత్వంలో శ్రీ లక్ష్మీ మూవీస్ నిర్మించిన ఈ ప్రతిష్టాత్మక వెంచర్ ఇప్పటికే టీజర్, ట్రైలర్, రెండు చార్ట్‌బస్టర్ సింగిల్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం సెప్టెంబర్ 5న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో శివకార్తికేయన్ సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

ఫస్ట్ టైం ఎ.ఆర్. మురుగదాస్ తో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?

మెగాస్టార్ చిరంజీవి, సూపర్‌స్టార్ మహేష్‌బాబు లాంటి పెద్ద స్టార్స్ ని డైరెక్ట్ చేసిన డైరెక్టర్ మురుగదాస్. చాలా కూల్ గా ఉంటారు. చాలా క్లారిటీ ఉంటుంది. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. ఈ సినిమా షూటింగ్ అంతా చాలా పాజిటివ్ ఎక్స్పీరియన్స్ ఇచ్చింది. ఆయనతో కలిసి వర్క్ చేసినందుకు చాలా సంతోషంగా ఉంది. సాలిడ్ ఫిల్మ్ ఇచ్చారు.

ఈ సినిమాలో రుక్మిణీ వసంత్ పాత్ర ఎలా వుంటుంది? ఈ

సినిమాలో లవ్, యాక్షన్ రెండు పిల్లర్స్. అందులో లవ్ పోర్షన్ అద్భుతంగా రావడానికి కారణం రుక్మిణి. ఈ సినిమాలో తన పాత్ర చాలా కీలకం. కథకి ఎమోషన్ యాడ్ చేసే రోల్ అది. తన పెర్ఫార్మెన్స్ సినిమాకి బిగ్ ఎసెట్.

మదరాసి సినిమా ఎలా ఉండబోతోంది?

మదరాసి కథ చాలా కొత్తగా వుంటుంది. హై వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ ఉన్నాయి. ఎమోషన్, యాక్షన్, కాన్వాస్ పరంగా బిగ్ ఎక్స్పీరియన్స్ ఇచ్చే సినిమా ఇది.ఈ సినిమాలో యాక్షన్ బ్లాక్స్ ఆడియన్స్ ని మెస్మరైజ్ చేస్తాయి. యాక్షన్‌లో మ్యాడ్ నెస్ వుంటుంది. అది ఆడియన్స్ కి చాలా డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది.బిగ్ స్క్రీన్ పై సినిమా సెలబ్రేట్ చేసుకునేలా వుంటుంది .



# అన్నిఏజ్ గ్రూప్‌ల వారిని అలరిస్తుంది

"లిటిల్ హార్ట్స్" హిలేరియస్ రోమ్ కామ్ మూవీ, అన్ని ఏజ్ గ్రూప్ ఆడియెన్స్‌ను ఎంటర్ టైన్ చేస్తుంది హీరో మౌళి తనుజ్ "90ఎస్ మిడిల్ క్లాస్ బయోపిక్' ఫేమ్ మౌళి తనుజ్, "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. "90ఎస్ మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ "లిటిల్ హార్ట్స్" మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్ గా రిలీజ్ చేస్తున్నారు. "లిటిల్ హార్ట్స్" సినిమా ఈ నెల 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు హీరో మౌళి తనుజ్.నేను రైటర్, డైరెక్టర్ అవుదామనే ఇండస్ట్రీకి వచ్చాను. ఇండస్ట్రీకి వచ్చాక నటుడిగా అవకాశం వచ్చింది. అలా "90ఎస్ మిడిల్ క్లాస్ బయోపిక్"తో మీ అందరిలో గుర్తింపు తెచ్చుకున్నా. "లిటిల్ హార్ట్స్" కథ విన్నప్పుడే ఇది థియేట్రికల్‌గా బాగుంటుందనినిర్ణయించుకున్నాం. ఈటీవీ విన్ వాళ్లు కూడా మా నిర్ణయాన్ని సపోర్ట్ చేశారు. ఇప్పుడు మా ప్రయత్నమంతా థియేటర్స్ కు ప్రేక్షకుల్ని రప్పించాలి. మా ప్రమోషనల్ కంటెంట్ తో "లిటిల్ హార్ట్స్" బాగుంటుందనే అభిప్రాయం ప్రేక్షకుల్లో కలిగింది. ఈ బ్యాచ్ మనల్ని థియేటర్స్‌లో నవ్విస్తారు అనే నమ్మకం ప్రేక్షకుల్లో కలుగుతోంది. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం ప్రమోషనల్ యాక్టివిటీస్ కోసం స్క్రిప్ట్ సైడ్ నేనే వర్క్‌చేశా. కొత్తగా ఉండేలా ప్లాన్‌చేశా. "లిటిల్ హార్ట్స్" లో అలాంటి కంటెంట్ ఉంది.వీలైనన్ని మంచి చిత్రాల్లో నటించాలని ఉంది. ఇప్పుడు నటుడిగా అవకాశాలు వస్తున్నాయి కాబట్టి నటిస్తుంటా. మా కుటుంబంలో ఎవరికీ సినిమా ఇండస్ట్రీతో పరిచయాలు లేవు. నేను కూడా ఇక్కడ స్థిరపడగలనని మా ఫ్యామిలీ వారికి నమ్మకం లేకుండేది. "లిటిల్ హార్ట్స్" సినిమా స్క్రిప్ట్ వరకు నా ఇన్వాల్వ్ మెంట్ లేదు. "లిటిల్ హార్ట్స్" సినిమాను మా పేరెంట్స్ ఇంకా చూడలేదు. రేపు చూపిస్తాను."లిటిల్ హార్ట్స్" చాలా ఎంటర్ టైనింగ్ గా ఉంటుంది. అన్ని క్యారెక్టర్స్ మీకు బాగా కనెక్ట్ అవుతాయి. రోమ్ కామ్ మూవీస్ లో చివరలో ఒక మంచి అనుభూతి కలగాలి. అలా ప్రేక్షకులు ఫీల్ అయితే సినిమా వారి మనసుకు హత్తుకున్నట్లు."లిటిల్ హార్ట్స్" చూశాక ప్రేక్షకులు మంచి సినిమా చూశామనే అనుభూతికి లోనవుతారు "లిటిల్ హార్ట్స్" ప్రమోషన్స్ లో మేము జెన్యూన్‌గా మాట్లాడుతున్నాం. ప్రేక్షకులకు కనెక్ట్ అవుతున్నాం. ఇలాంటి సినిమాను థియేటర్స్ లో చూస్తేనే కామెడీ ఫీల్ అవుతారు. ఓటీటీలో చూస్తే అంతగా కనెక్ట్ కారు. అందుకే థియేటర్స్ లో చూడమని కోరుతున్నాం.


మౌళి తనూజ్

# 'మిరాయ్' లో పవర్‌ఫుల్ క్యారెక్టర్ చేశా


మంచుమనోజ్

సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా విజువల్ వండర్ 'మిరాయ్'. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ మ్యాసివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా రాకింగ్ స్టార్ మనోజ్ మంచు విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

. మిరాయ్ ప్రాజెక్ట్ అప్రోచ్ ఎలా జరిగింది?

కార్తీక్ ఈవెంట్ కలిసినప్పుడు మంచి స్క్రిప్ట్ వుంటే కలిసి సినిమా చేద్దాం తమ్ముడుఅని చెప్పాను.రోజు మా గేమింగ్ స్టూడియోలో వున్నప్పుడు తేజ వచ్చి మిరాయ్ గురించి చెప్పాడు, కార్తిక్‌చెప్పిన కథ చాలా నచ్చింది.

ఇందులో మీ క్యారెక్టర్ మోడరన్ రావణ అనుకోవచ్చా?

అనుకోవచ్చు. కానీ ఆడవారి జోలికి వెళ్లడు.

. డైరెక్టర్ కార్తీక్ గురించి?

కార్తీక్ గ్రేట్ టెక్నీషియన్. ఇదే కంటెంట్ ని మరో డైరెక్టర్ చేస్తే మాత్రం ఈ బడ్జెట్ లో అవ్వదు. తన అనుభవంతో కార్తీక్ హాలీవుడ్ స్థాయిలో ఈ సినిమాని తీశారు. కచ్చితంగా ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుందని నమ్ముతున్నాను.

నిర్మాత విశ్వప్రసాద్ సపోర్ట్ గురించి?

విశ్వ ప్రసాద్ విజన్ అప్రిషియేట్ చేయాలి. ఆయన పని రాక్షసుడు. చాలా గ్రాండ్ స్కేల్లో సినిమా తీశారు. ఎక్కడ కాంప్రమైజ్ అవ్వలేదు.ఈ సినిమా దాదాపుగా అన్ని లైవ్ లొకేషన్ లోనే షూట్ చేశాం. రియల్ లొకేషన్స్ లో గ్రాఫిక్స్ ని వాడి సినిమా ఎక్స్పీరియన్స్ ని మరింతగా అన్హాన్స్ చేశాం. ఇందులో యాక్షన్స్ అంతా లైవ్ గా వుంటుంది.

ట్రైలర్ రిలీజ్ అయిన తర్వాత ఎలాంటి రెస్పాన్స్ వచ్చింది?

నా లైఫ్ లో హైయస్ట్ రెస్పాన్స్ వచ్చిన ట్రైలర్ ఇది. ఇనిషియల్ డేస్ లో మిస్టర్ నూకయ్య, నేను మీకు తెలుసా సినిమాలకు కూడా చాలా అద్భుతమైన స్పందన వచ్చింది. అయితే ఈ స్కేల్లో సినిమా రావడం, ప్రపంచంలో నలుమూలల నుంచి రెస్పాన్స్ రావడం చాలా ఆనందాన్నిచ్చింది.

# పోషకాల పంటలు పండిస్తూ..



నెలల పిల్లలు రక్తహీనతతోనూ... ఐదేళ్ల చిన్నారుల్లో 40 శాతం మంది తక్కువ బరువుతోనూ బాధపడుతున్నారు. ఇక మహిళలు, గర్భిణుల సంగతైతే చెప్పనక్కర్లేదు. పోషకాహార లోపం, దీర్ఘకాల, వారసత్వ వ్యాధులతో ఎటు చూసినా అనారోగ్య సమస్యలే... ఈ పరిస్థితులను అధిగమించడానికి అక్కడి మహిళలంతా ఏం చేశారంటే...

ఒడిశాలోని కొరాపుట్ జిల్లాలో గిరిజన గ్రామాలే ఎక్కువ. అసలే కరువు పీడిత ప్రాంతం... దానికి తోడు అనారోగ్యాలు. అవగాహనా లోపంతో అనారోగ్య సమస్యల్ని శాపాలుగా భావించే వారే ఎక్కువ. ఇలా అగమ్యగోచరంగా ఉన్న వాళ్ల జీవనశైలిలో ఒక నివేదిక పెను మార్పులు తెచ్చింది. 2023లో ఎంఎస్ఎస్ స్వామినాథన్ ఫౌండేషన్... కొరాపుట్లోని కొన్ని గ్రామాల్లో హెల్త్ సర్వే నిర్వహించింది. ఆ సర్వేలో గిరిజనుల్లో సగానికి పైగా అనారోగ్యాలతో బాధపడుతున్నట్లు వెల్లడైంది. దీనికంతటికి కారణం పోషకాహార లోపమని తేలింది. అడవిలో దొరికే ఆకులు, అలమ వారికి ఆహారం మరి. దీనివల్ల తరానికి తరం తుడిచిపెట్టుకుపోయే పరిస్థితి ఉంది. అది మారాలంటే స్థానికుల్లో, సమస్యపై అవగాహన రావాలి. అందుకే మహిళలందరినీ ఓ చోట చేర్చిందా సంస్థ. వారిలో చైతన్యం కలిగిస్తూనే, ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని సేంద్రియ వ్యవసాయం చేయడం ఎలానో నేర్పింది.

**2వేల మంది మహిళలు...** పది మంది మహిళలతో మొదలైంది ఈ ప్రయాణం. వీళ్లంతా గృహిణులే. పెరట్లో, చుట్టు పక్కల, వ్యవసాయ భూముల్లో... ఇలా తమకు వీలైనన్నిచోట్ల పండ్లు, కూరగాయలు, వరి లాంటివి పండించడం మొదలుపెట్టారు. ఎన్జీవోలు, ప్రభుత్వ సంస్థలు ఇచ్చిన శిక్షణను అందించారు. రెండు సెంట్ల భూమైనా, ఎకరాలు సేద్యం చేస్తున్నా... అంతా సేంద్రీయ పద్ధతిలోనే పండాలని నిశ్చయించు కున్నారు. అందుకు అను గుణంగా ప్రణాళికలు వేసుకుని...అనతి కాలంలోనే సేద్యాన్ని రూపొందించారు. వారి కృషి, దిగుబడి, సమస్యలను అధిగమించే తీరు చూసిన చుట్టుపక్కల మహిళలు ఒక్కొక్కరుగా పని నేర్చుకోవడం మొదలు పెట్టారు. ఇప్పుడు 2వేల మందికి పైగా సేంద్రియ వ్యవసాయాన్ని మహిళలు చేస్తున్నారు. బెడ్లను ఏర్పాటు చేసుకుని తక్కువ స్థలంలోనే ఇంటికి కావాల్సిన కూరగాయలు పండిస్తున్నారు. దాంతో ఎక్కడ చూసినా న్యూట్రీ గార్డెన్లతో సస్యశ్యామలంగా ఉన్నాయా గ్రామాలు. ఇదంతా అక్కడి మహిళల కృషికి నిదర్శనమే. పోషకాహార లోపాన్ని అధిగమించడానికి ప్రయత్నిం చూనే... అధిక దిగుబడి వచ్చినప్పుడు ఆర్థికం గానూ లబ్ధి పొందుతున్నారు. తరవతి తరాలు కూడా ఈ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలనే ఆలోచనతో.... స్థానిక పాఠశాలల్లోనూ వ్యవసాయ విద్యను పాఠాలుగా నేర్పుతున్నారు.

# విద్యాబోధనలో గురువుల పాత్ర

**సమాజంలో అన్ని రుగ్మతల నుంచి బయటపడేందుకు ఉపాధ్యాయుల బోధనలు ఎంతో కీలకం.తల్లిదండ్రుల తరవాత గురువుల స్థానం ఎంతో కీలకం. అందు వలననే సమాజనిర్మాణంలో వారిదే కీలక పాత్ర.సమాజ నిర్దేశకులు గురువులే. మారుతున్న కాలానుగుణంగా విద్యాబోధనలో మార్పులు రావాలే కానిగురువులపై భావనలో మార్పు రానీయకూడదు.**

విద్యాబుద్ధులు నేర్చుకున్న ప్రతి ఒక్కరూ గురువుపై అమితమైన ప్రేమానురాగాలు కలిగి ఉండాలి. సమాజంలో గురువులకున్న గురుతర బాధ్యతలను ఎప్పటికీ విస్మరించకూడదు. ప్రస్తుతము ప్రభుత్వ పాఠశాలలో కూడా మౌలిక వసతులు మెరుగుపడుతున్నాయి, కావున విద్యావిధానంలో కొత్త సాంకేతిక మార్పులు వస్తున్నాయి. వాటికనుగుణంగా విద్యాబోధనలో మార్పు అనివార్యము. విద్యార్థులను తీర్చిదిద్దములో గురువుల పాత్ర కీలకం. మట్టిని విగ్రహంగా మార్చినట్టే పిల్లలకు ఉత్తమ విద్యను అందించి వారిలో ప్రతిభను వెలికి తీయడం, క్రమశిక్షణ గల విద్యాబోధన అందించడం ద్వారా ఉన్నత స్థానానికి చేరుకునేలా తీర్చిదిద్దే బాధ్యత గురువులదే. గురువులు అంకితభావంతో పనిచేయడంతో బాటు చెడ్డపేరు రాకుండా మంచి ప్రవర్తన కలిగివుండాలి. విద్యర్థుల్లో ఇమిడి వుండే ప్రతిభను వెలికి తీసే పనిని తమ ప్రాథమిక బాధ్యతగాగుర్తించి ఉపాధ్యా యులు పని చేయాలి. ఉపాద్యాయులు దేశభవిష్యత్తుకు మంచి భరోసా కలిగించేవారుగా ఉండాలి. ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాద్యాయుల పాత్ర ప్రముఖంగా ఉంటుంది. అప్పుడే ప్రతి ఒక్కరూ తమ గురువులను జీవితాంతం గుర్తు పెట్టుకుంటారు. తమ విద్యార్థులనుప్రేమతో, అంకిత భావంతో తీర్చిదిద్దే గురువులను తమ విద్యార్థుల నుంచి మంచిగౌరవం పొందుతారు.విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్మించుకుని ఆశయాలను సాధించే దిశగా వారిని తీర్చిదిద్దే అంశంలో గురువులు స్ఫూర్తి దాయకంగా ఉండాలి. వారి పాత్ర కీలకం. చదువు పై విద్యార్థులకు శ్రద్ధ, ఆసక్తి పెంపొందించడం గురువుల విధి, తమ ప్రవర్తన, నడవడిక, బోధన ద్వారా గురువులు తమ విద్యార్థుల భవిష్యత్తుకు రూపకర్తలుగా పనిచేయాలి. ప్రతి విద్యార్థి విభిన్న సామర్థ్యాలు, ప్రతిభ, మనస్తత్వం, సామాజిక నేపథ్యం కలిగి ఉంటారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి గురువుల పాత్ర కీలకం. జ్ఞానం ఆధారంగా న్యాయమైన సమాజాన్ని నిర్మించడంలో సహాయపడే విద్యను విద్యార్థులకు గురువులు అందించాలి. విద్యార్థులు రాజ్యాంగ విలువల పట్ల నిబద్ధతను పెంపొందించుకునే విధంగా గురువులు విలువలతో కూడిన పాఠాలు బోధించాలి. దేశాభివృద్ధిలో గురువుల పాత్రచాలా కీలకంగా ఉంటుంది. మన కొత్త తరం ఆలోచనలు రూపు దాల్చే అంశంలో ఉపాద్యాలు పాత్ర కీలకం. భారతదేశ భవిష్యత్తును రూపొందించ డానికి అవిశ్రాంతిగా కృషి చేస్తున్నారు గురువులు లేదా ఉపాధ్యాయులు. ఆదర్శవంతంగా, ఉపాధ్యాయు లందరూ తమ తరగతి గది వాతావరణం విద్యార్థులందరినీ ప్రేరేపించే ప్రదేశంగా వుండాలని కోరుకుంటారు. అలా చేయడం ద్వారా విద్యార్థులు చెప్పే పాఠాలయందు నిమగ్నమై వుంటారు. ఏ సమాజానికైనా అవసరమైనవి సామాజిక, ఆర్థిక, రాజకీయ, నైతిక, వైజ్ఞానిక, మానసీయ విలువలు.ఇవే ఆ సమాజ స్థితిని, నాగరిక స్థితిని , నాగరిక స్థాయిని అంచనా వేసే సాధనాలుగా నిలుస్తాయి. అంతటి ప్రాముఖ్యత కలిగిన ఈ విలువలు సాధనాలుగా పెంపొందించేది విద్యారంగమే. విద్యారంగానికి కీలకమైన, మూలస్తంభాలు ఉపాధ్యాయులే. వారివలననే పైన చెప్పినవన్నీ సాధ్యమవుతాయి.మారిన సామాజిక విలువలు. విలువలతో కూడిన విద్య, సమాజాభివృద్ధికి బాటలు వేస్తుంది. మానవత్వానికి, ప్రకృతికి అర్థం చెప్పే ఆ జీవన ప్రక్రియ విద్య.ప్రాచీనభారత విద్యావ్యవస్థ వ్యక్తిత్వ నిర్మాణం, విలువలుల, నైతిక, నిస్వార్థ జీవన విదానాలను నేర్పింది. సామాజిక అభివృద్ధికి దోహదపడింది. ఈ ప్రక్రియలో గురువులదే ప్రత్యేక స్థానం. ఉత్తమ ఫలితాల కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు సమాజాలసుందర అనుసంధానం జరగాలి. విద్యార్థులతో సాంగత్యం, జీవితాల పరిశీలన, మానవ విలువలపై చర్చ, సామాజికసమకాలీన అంశాలపై స్పందన, తాత్విక ఆలోచనల పరంపర ఇవి ఉపాధ్యాయుడికి అవసరం. బోధించే వాడు ఉపాధ్యా యుడు. స్వీకరించే వాడు విద్యార్థి. స్వీకరించాలంటే బోధించ డానికి గురువు దగ్గర ఏదో ఉండాలి. అనుభవాలు, పరిశీలనలు, విజ్ఞానం ఏదైనా కావచ్చు. అందుకే గురువులు సమా జానికి ఆదర్శంగా ఉండాలని కోరుకుంటారు. ఆ రకంగానైనా సమాజం ఉపాధ్యాయుడిని గౌరవించి నట్టే. విద్యాలక్ష్యాల సాధనలో బాధ్యతతో పురోగమ సమాజానికై ఆరాటపడే నిత్య అన్వేషి, క్రమశిక్షణ గల సైనికుడే నేటి సమాజంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాణించ గలడని చెప్పక తప్పదు.







- ఎ.ఎస్.ఎస్

# మూడ్ లేదా.. మార్కెట్‌కి వెళ్లండి..



**మానసిక స్థితి సరిగా లేనప్పుడు... ఉన్న చోటు మారితే పరిష్కారం దొరకుతుందని, మనసుకు సాంత్వన కలుగుతుందని మానసిక నిపుణుల సలహా. కానీ అందరికీ అలా వెళ్లే వీలుంటుందా?**

అందులోనూ ఇంత బయట పనులుచేసే అమ్మాయిలకీ మహిళలకీ అస్సలే ఉండదు. . అలాంటప్పుడు... ఒక సంచి తీసుకుని... కూరగాయల మార్కెట్‌కి వెళ్లండి. చిన్నచిన్న సంతోషాల్ని వెతుకుతూ... రూపాయి, రూపాయిని లెక్కించుకుంటూ నిర్మలంగా ఉంటే కష్టజీవులు అక్కడ ఉంటారు. తరతమ భేదం లేకుండా చక్కటి నవ్వుతో పలకరిస్తారు. ఒడిలో చిన్న పిల్లలతో ఎండనకా, వాననకా వాళ్ల పడే శ్రమ చూస్తే... మనదీ ఓ కష్టమేనా అనిపిస్తుంది. ఆశావాదానికీ రేపటి జీవితం బాగుండాలంటే తాపత్రాయానికీ చిరునామా వాళ్లు. వేలు సంపాదిస్తున్నా మనకు లేని ప్రశాంతత... వాళ్లలో కనిపిస్తుంది. ఉన్న, వచ్చినదాంట్లో సర్దుకోవడమెలాగో ఒక్కసారి వాళ్లతో మాట్లాడితే అర్థమవుతుంది. పైగా బేరసారాలు చేస్తూ ఒక్కొక్క వస్తువు కొంటుంటే... ఎంత ఆత్మసంతృప్తి. డిజిటల్ డెలివరీలు పనికొస్తాయా దానిముందు. అందుకే మనసు బాగో కుంటే.. ఒక్కసారి మార్కెట కి వెళ్లి రండి!

# కురులకు బిర్యానీ ఆకు

పావు కప్పు కొబ్బరినూనెలో రెండు బిర్యానీ ఆకులు వేసి వేడి చేయండి. తరవాత దించి, గోరువెచ్చగా అయ్యాక తలంతా పట్టించి, మృదువుగా మర్దన చేయాలి. ఓ గంటయ్యాక తలస్నానం చేస్తే సరి. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు మాడుమీద నూనెలు అతిగా విడుదలవ్వకుండా చేస్తాయి. యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చుండ్రును దరిచేరనీయవు. దురద, యాక్నేలను తగ్గించడంతోపాటు వాటి కారణంగా వచ్చే దుర్వాసనకీ చెక్ పెడతాయి. అంతేకాదు బిర్యానీ ఆకులోని విటమిన్లు, ఎసెన్షియల్ ఆయిల్ హెయిర్ ఫాలికల్స్ మీద ప్రభావం చూపి, కురులు వేగంగా పెరిగేలా చేస్తాయి. వర్షంలో తడిచాక జుట్టు గడ్డిలా తయారవుతుంది. షాంపూల్లోని రసాయ నాలు,కాలుష్యం, హెయిర్ స్టైలింగ్ ఉత్పత్తులూ ఇందుకు కొంత కారణమే. ఈ సమస్యకీ బిర్యానీ ఆకు మంచి మందు.



# పిల్లలు అలర్జీలకు దూరంగా..

**వర్షా కాలంలో జ్వరాలతోపాటు పిల్లలకు అలర్జీల ప్రమాదం పొంచి ఉంటుంది. వాతావరణ, పరిసరాల ప్రభావం తోపాటు ఆహారం కూడా కొన్నిసార్లు అలర్జీకి దారి తీస్తుంది. దీన్ని నిరోధించ లంటే జాగ్రత్తలేంటో తెలుసుకుందాం..**

సురక్షితమైన ఆహారానికే పెద్దపీట వేయాలి. ముందుగా పిల్లలకు అలర్జీ ఏ ఆహారం తీసుకుంటున్నప్పుడు వస్తుందో గుర్తించాలి. సాధారణంగా గుడ్లు, గింజలు, పాల ఉత్పత్తులు, గోధుమలు, సోయా వంటివి అలర్జీలకు దారి తీస్తాయి. పండ్లు, కూర గాయలు, బియ్యం వంటివాటివల్ల ప్రమాదం తక్కువ ఉంటుంది. అలాగే ప్యాక్ ఫుడ్స్ కొనేటప్పుడు వాటి లేబుల్స్‌ను క్షుణ్ణంగా చూసి అలర్జీకార కాల్లేని, గడువు తేదీ దాటని వాటిని పరిశీలిచుకుని మరీ ఎంచుకోవాలి. తాజాగా అప్పటికప్పుడు వండిన ఆహారాన్ని అందిం చాలి. ఇంట్లో తయారుచేసే కూరగాయల సూప్స్, బాగా ఉడికించిన కూరలతో భోజనం ఏర్పాటు చేయాలి. తాజా పండ్ల సలాడ్ ఇవ్వడం మంచిది.



**ప్రత్యామ్నాయాలు..** పాలవల్ల అలర్జీ సోకుతుందని గుర్తిస్తే వాటికి ప్రత్యామ్నాయంగా ప్రస్తుతం అందుబాటులో ఉన్న బాదం, ఓట్ మిల్క్‌కని అందించాలి. గుడ్డుకు బదులుగా చియా గింజలు ఇవ్వొచ్చు. పిల్లలకు కావాల్సి ప్రొటీన్లు అందుతాయి. అలాగే బీన్స్, చిక్కుళ్లు వంటివన్నీ చేర్చి విటమిన్లు, ఖనిజలవణాలన్నీ కలిసేలా సమతుల ఆహారాన్నివ్వాలి. భోజనానికి సమయపాలన పాటించడం, ఆహారపు విలువలపై అవగాహన కలిగించడం మంచిది. అలాగేన నిల్వ ఉంచిన ఆహారానికి దూరంగా ఉంచడం శ్రేయస్కరం.

# మంత్రం.. యంత్రం.. తంత్రం !

**మంత్రం దేవతా శబ్దరూపం.** దైవానుగ్రహం పొందటానికీ, ఆధ్యాత్మిక ఉన్నతికీ మంత్రాలను జరిపించటం వేదకాలం నుంచి వస్తున్న సంప్రదాయం. మంత్రాల్లో కొన్నిఉపకారం చేసేందుకు ఉద్దేశించినవి. కొన్ని విధ్వంససాధనాలుగా, ఆయుధాలుగా ఉపయోగపడేవి. అక్షరాల సంఖ్యను బట్టి మంత్రాలకు పేర్లున్నాయి. 6 అక్షరాలంటే బాల, 12 వర్ణాలుంటే కౌమారి, 15 అక్షరాల మంత్రాన్ని యౌవని, 24 అక్షరాలుంటే వృద్ధ అంటారు. అక్షరాల పరిమితి లేకుంటే అది మాలామంత్రం. మంత్రానికి రేఖారూపామైన చిహ్నం యంత్రం. ఇది దేవతను ఆవహించి ఆరాధించే కేంద్రం, ఆలంబన, బీజాక్షరాలతో కూడిన చక్రం. సరళరేఖలు, త్రిభుజాలు, బహు భుజాలు, వృత్తాలు, కోణాలతో రూపొందిన యంత్రంలో ఆయా దేవతాశక్తుల బీజాక్షరాలుంటాయి. ఇవి రాగిరేకులపై లిఖించి ఉంటాయి. ఆలయాల్లో విగ్రహాన్ని ప్రతిష్ఠించేటప్పుడు పీఠం దిగువన విధిగా యంత్రం ఉంటుంది. అందులో ఆ దేవతకు సంబంధించిన బీజాక్షరాలుంటాయి. మంత్ర, యంత్ర రెండింటి శక్తి కలిగింది విగ్రహం. ఇక ఆరాధన, ఉపాసనా ప్రక్రరియ, విశేషాలను తెలియజేసేది తంత్రం. అంటే మంత్ర, యంత్ర ఉపాసనా జ్ఞానమే తంత్రం. ఒక్కమాటలో చెప్పాలంటే దేవతలూ, ప్రకృతి శక్తులను వశం చేసుకోవడానికి ఉద్దేశించిన మంత్రాలు, చక్రాలు తదితర అంశాల వివరణే తంత్రం. ఇవన్నీ శాస్త్రీయ నిరూపణలతో కూడిన పదాలు. మన మహర్షులు సాధనతో వీటిని ఆవిష్కరించారు.



ఆధ్యాత్మికం

# మొక్కలకు సేంద్రియ ఎరువులు !



**కంపోస్ట్...** వంటింటి వ్యర్థాలతోనే కంపోస్ట్ తయారు చేసుకోవచ్చు. ఓ డబ్బా తీసుకుని మొదట పొరగా కార్బన్ కోసం బ్రౌన్ వేస్ట్... అంటే ఎండిన ఆకులూ కొమ్మలు, బ్రౌన్‌పేపర్ స్థాపన వేయాలి. తర్వాత లేయర్లో నైట్రోజన్ని విడుదల చేసే కూరగాయలు పండ్ల తొక్కలు, కాఫీ పొడి వంటివాటిని పేర్చాలి. చివరగా కాసిని నీళ్లు చల్లి మూత పెట్టేయాలి. దీన్ని రోజుకొకసారి తెరిచి కర్రతో తిప్పుతూ ఉంటే... 23నెలలకు కంపోస్ట్ సిద్ధమవుతుంది. ఇది మొక్కకు అవసరమైన పోషకాల్ని నెమ్మదిగా విడుదల చేస్తూ మట్టిని సారవంతంగా మారుస్తుంది.

**వ్యర్థాలతో...** ఆవుపేడ, కోళ్ల వ్యర్థాలు మొక్కల మొక్కలకు అందిస్తే... నేలను సారవంతం చేయడంతోపాటు మట్టిలో తేమను నిలుపుతాయి. ముఖ్యంగా వాటి ఎదుగుదలకు కీలకమైన నైట్రోజన్, పొటాషియం వంటి వాటికి తగినంతగా లభిస్తాయి. అయితే, అలాగని అతిగా వాడితే ఆకులు మాడి పోయినట్లు అవుతాయి. దాన్ని గమనించుకుని నెలరోజులకు ఒకసారి అందిస్తే చాలు. చేప పొట్టు ఎనుల్షన్... ఫిష్ మీల్ లేదా ఎమల్షన్ రెండు చేప పరిశ్రమలోని ఉప ఉత్పత్తులే. వీటిలో ఫిషిమీల్ సాధారణంగా పౌడర్ లేదా గ్రాన్యూల్స్ రూపంలో ఉంటుంది. దీన్ని మట్టిలో కలుపుతారు. ఫిష్ ఎమల్షన్ అనేది నీటిలో కరిగించిన ద్రవం... దీన్ని నీటిలో కలిపి పిచికారీ చేస్తారు. ఈ రెండు ఉత్పత్తుల్లోనూ నైట్రోజన్, పొటాషియం, భాస్వరం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎదుగుదలలో కీలకంగా పనిచేస్తాయి. చీడపీడలనూ ఎదుర్కొంటాయి.



**సోయాబీన్ మీల్...** సోయా ఉప ఉత్పత్తుల నుంచి ఇది తయారవుతుంది. స్లో రిలీజింగ్ ఫెర్టిలైజర్ కావడంతో భూమిలోకి పోషకాలు నెమ్మదిగా విడుదలవుతాయి. మొక్కలు ఆరోగ్యంగా ఎదుగుతాయి.

**బోన్ మీల్..** ఎండబెట్టి, పొడిచేసిన ఎముకలతో తయారుచేసిన ఈ మీల్‌లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన వేర్ల పెరుగుదలకు అవసరమైన పోషకం దీన్ని దుంపలు, వేరు కూరగాయాల్ని నాటడానికి ఎక్కువగా వాడతారు. పోషకాల లోపంతో బాధపడే మొక్కలకూ ఎరువుగా వినియోగిస్తారు. వీటితో పాటు కూరగాయలను ఉడకబెట్టిన నీరు, కోడిగుడ్డు పెంకులు, బియ్యం కడిగిన నీళ్లు, టీ కాఫీపొడులు, అరటి పండు తొక్కలు, పుల్లటి మజ్జిగ-బెల్లం మిశ్రమం వంటివన్నీ ఎరువులుగా వేయొచ్చు.

# తెలుసుకుందాం..

అమెరికాకు చెందిన ఓ మహిళ (పేషెంట్ ఎస్.ఎమ్)కు భయం అంటే తెలియదట. ఆమెలో భయానికి కారణమయ్యే మెదడు భాగం దెబ్బతినటం వల్లే ఈ పరిస్థితి. అంతేకాదు, ఇతరుల్లోని భయాన్నీ తను గుర్తించలేదట. అయితే, మిగతా భావోద్వేగాలు, జ్ఞాపకశక్తి, తెలివితేటలు మాత్రం ఎప్పటిలానే ఉండేవి.

# చకచకా చేసేయొచ్చు !

**బరువు తగ్గడానికో.. మధుమేహంవల్లో లేదా** ఇతర కారణాల మూలంగానో చపాతీలు తినేవాళ్లు ఎందరో ఉంటారు. ఇవి తినడానికి ఎంతో రుచిగా ఉంటాయి.కానీ పిండి కలపాలంటేనేకాస్త విసుగ్గా ఉంటుంది. ఆ పనిని సులువు చేసేందుకు వచ్చిందే సిలికాన్ నీడింగ్ అండ్ రోలింగ్ మ్యాట్ గిన్నెలో పిండి కలుపుతుంటే రొట్టెల పీట మీద చపాతీ చేస్తున్నప్పుడూ చేతులతోపాటు, పీటకూ పిండి అతుక్కుపోతుంటుంది. కానీ ఈ సిలికాన్ మ్యాట్ మీ దగ్గర ఉంటే ఇక అలాంటి సమస్యే ఉండదు. పిండి కలపడం, రొట్టె చేయడం కూడా చకచకా అయిపోతాయి. చాలా సౌలభ్యంగా ఉండే ఈ మ్యాట్ నచ్చితే మీరూ ఒకటి కొనుక్కోండి. పైగా దీన్ని శుభ్రం చేయడం కూడా చాలా తేలిక.





# వరల్డ్ నం.1 బుమ్రా



బౌల్లర్ల ఐసిసి ర్యాంకింగ్స్ టాప్ లేపిన ముగ్గురు హీరోస్





**న్యూఢిల్లీ:** బౌలింగ్‌లో భారత్‌తో పాటు, వివిధ దేశాలకు ప్లేయర్లు టాప్ రేపారు. ఐసీసీ విడుదల చేసిన బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ముగ్గురు ప్లేయర్లు సత్తాచాటారు. ఈసారి మూడు ఫార్మాట్‌లు టెస్ట్, వన్డే, టీ20లలో ముగ్గురు వేర్వేరు బౌలర్లు ప్రపంచంలో నంబర్ 1 స్థానానికి చేరుకున్నారు. టెస్టుల్లో భారత్‌కు చెందిన జస్ప్రీత్ బుమ్రా, వన్డేల్లో దక్షిణాఫ్రికాకు చెందిన కేశవ్ మహారాజ్, టీ20లో న్యూజిలాండ్‌కు చెందిన జాకబ్ డఫీ అగ్రస్థానంలో ఉన్నారు. భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ప్రస్తుతం టెస్ట్ క్రికెట్‌లో నంబర్ 1 బౌలర్‌గా నిలిచాడు. అతడి వద్ద 889 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. బుమ్రా కెరీర్‌లో అత్యధికంగా 908 రేటింగ్ పాయిం ట్లను 2025లో ఆస్ట్రేలియాపై సిడ్నీ టెస్టులో సాధించాడు. తన స్పెషల్ బౌలింగ్ శైలి, పర్ఫెక్ట్ యార్కర్లకు బుమ్రా ప్రసిద్ధి. అతని బౌలింగ్‌తో ఎన్నోసార్లు మ్యాచ్‌ను మలుపు తిప్పి భారత్‌కు విజయాన్ని అందించాడు. ముఖ్యంగా విదేశీ పిచ్‌లపై అతడి ప్రదర్శన టీమిండియాకు పెద్ద బలంగా మారింది. ఇక వన్డేలో కేశవ్ మహారాజ్ సత్తా చూపించాడు. వన్డే ర్యాంకింగ్స్‌లో దక్షిణాఫ్రికా స్పిన్ బౌలర్ కేశవ్ మహారాజ్ నంబర్ 1 స్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం అతనికి 671 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. అతని కెరీర్‌లో అత్యధికంగా 741 రేటింగ్ పాయింట్లను 2023లో కోల్‌కతాలో ఆస్ట్రేలియాపై సాధించాడు. మహారాజ్ తన కంట్రోల్డ్ బౌలింగ్, బ్యాట్స్‌మెన్‌లపై ఒత్తిడి పెంచేందుకు పేరుగాంచాడు. వన్డే క్రికెట్‌లో తన ఖచ్చితత్వం, ఓర్పుతో అనేక కీలక మ్యాచ్‌లలో తన జట్టుకు ఆధిక్యాన్ని అందించాడు. అలాగే టీ20లో నంబర్ 1 స్థానాన్ని జాకబ్ డఫీ కైవసం చేసుకున్నాడు. టీ20 అంతర్జాతీయ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ జాకబ్ డఫీ మొదటి స్థానానికి చేరుకున్నాడు. అతని ఖాతాలో 717 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. అతని కెరీర్‌లో అత్యధికంగా 750 రేటింగ్ పాయింట్లను 2025లో హరారేలో దక్షిణాఫ్రికాపై సాధించాడు. డఫీ తన వేగవంతమైన బౌలింగ్, స్వింగ్, డెత్ ఓవర్లలో కంట్రోల్డ్ కు పేరుగాంచాడు. అతని బౌలింగ్‌లో వైవిధ్యం బ్యాట్స్‌మెన్‌లను ఇబ్బంది పెడుతోంది.

## వరల్డ్ నంబర్ 1గా షూటర్ సురుచి



**న్యూఢిల్లీ:** ప్రపంచ నంబర్ 1 మహిళా ఎయిర్ పిస్టల్ షూటర్‌గా 19 ఏళ్ల సురుచి సింగ్ నిలిచింది. తాజా ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ఈ ఘనత సాధించిన ఏకైక భారతీయ షూటర్‌గా రికార్డుకెక్కింది. ప్రపంచ కప్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిన తర్వాత, భారత యువ షూటర్ సురుచి తన కెరీర్‌లో తొలిసారిగా మహిళల ఎయిర్ పిస్టల్‌లో ఈ ర్యాంక్‌ను సాధించింది. 4162 పాయింట్లతో సురుచి ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఆ తర్వాతి స్థానాల్లో ఉన్న ముగ్గురు చైనా షూటర్లను అధిగమించింది. ఈ సంవత్సరం ఆమె సీనియర్ అంతర్జాతీయ అరంగేట్రం చేసి వరుసగా 3వ్యక్తిగత ప్రపంచకప్ టైటిళ్లను గెలుచుకోవడంద్వారా తన కెరీర్‌కుఅద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది. ఈ విజయం భారత షూటర్ సురుచికి తన తొలి ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు సిద్ధమవుతున్న తరుణంలో ఆత్మవిశ్వాసాన్ని మరింతగా పెంచుతుంది. ఇకపారిస్ ఒలింపిక్స్ పతక విజేత మనుభాకర్ ప్రస్తుతం మహిళల ఎయిర్ పిస్టల్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 1988 రేటింగ్‌తో ఆరో స్థానంలో ఉంది. అలాగే ఆసియా ఛాంపియన్ అయిన సిఫ్ట్ కౌర్ సమ్రా, మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్ విభాగంలో ప్రపంచ ర్యాంకింగ్స్‌లో మొదటి మూడు స్థానాల్లో ఉన్న ఏకైక భారతీయ షూటర్. ఆమె ప్రస్తుతం 3034 రేటింగ్‌తో ప్రపంచంలో రెండవ స్థానంలో ఉంది. నార్వేకు చెందిన మ్యూనిచ్ ప్రపంచ కప్ ఛాంపియన్ జీనెట్ హెగ్ డ్యూస్టాడ్ తర్వాత ఆమె ఉంది.




## హాకీ ఆసియా కప్.. కొరియాతో భారత్ మ్యాచ్ డ్రా

**న్యూఢిల్లీ:** హాకీ ఆసియా కప్-2025, సూపర్ 4లో కొరియాతో జరిగిన మ్యాచ్‌ను భారత్ 2-2తో డ్రా చేసుకుంది. పురుషుల ఆసియా కప్ రాజ్‌గిర్ 2025లో భారత పురుషుల హాకీ జట్టు విజయయాత్రకు అవాంతరం ఏర్పడింది. కొరియా తమ తొలి సూపర్ 4 గేమ్‌ను 2-2తో డ్రాగా ముగించింది. భారత్ తరపున హార్దిక్ సింగ్ (8), మన్దీప్ సింగ్ (53) గోల్స్ సాధించగా, కొరియా తరపున జిహున్ యాంగ్ (12), హైయోన్ హాంగ్ కిమ్ (14) గోల్స్ చేయడంతో, భారత్ ఒకే ఒక్క పాయింట్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. రెండవ మరియు ఏడవ నిమిషాల్లో వరుసగా రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకోవడం ద్వారా భారత్ ఆరంభాన్ని ఇచ్చింది.

8వ నిమిషంలో, సుఖ్జీత్ సింగ్ మిడ్‌ఫీల్డ్‌లో బంతిని గెలిచి హార్దిక్ సింగ్ (8)కి ఆడాడు. కొరియా వరుసగా 2 గోల్స్ చేసి పోటీలో ఆధిక్యాన్ని సంపాదించుకుంది. 12వ నిమిషంలో జుగ్‌రాజ్ సింగ్ చేసిన ఫౌల్ కారణంగా కొరియాకు పెనాల్టీ స్ట్రోక్ లభించింది. జిహున్ యాంగ్ (12) షాట్‌తో కొరియా పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది. రెండవ క్వార్టర్ రెండు జట్ల మధ్య హోరాహోరీగా సాగింది. 22వ నిమిషంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ లాంగ్ పాస్ ఆడగా కొరియా గోల్ కీపర్ బలమైన సేవ్‌తో ఎదుర్కొన్నాడు. మూడవ క్వార్టర్ కూడా కొరియా స్వల్ప ఆధిక్యంలో నిలిచింది.

53వ నిమిషంలో, సుఖ్జీత్ సింగ్ కొరియా రక్షణ ద్వారా మన్దీప్ సింగ్ (53) కు సరైన పాస్ ఇచ్చి ఆటను మళ్ళీ సమం చేశాడు. ఆ తర్వాత భారతదేశం మరియు కొరియా రెండింటికీ పెనాల్టీ కార్నర్లు వచ్చాయి, కానీ వారు విజయ గోల్ సాధించలేకపోయారు. రెండు జట్లు చాలా పోటీతత్వంతో నాలుగు క్వార్టర్ల తర్వాత డ్రాగా ముగించాయి.

## యుఎస్ ఓపెన్‌లో సెమీఫైనల్‌కు బాంబ్రీ జంట

**న్యూఢిల్లీ:** యుఎస్ ఓపెన్-2025లో పురుషుల డబుల్స్ విభాగంలో యుకీ భాంబ్రీ-వీనస్ జోడీ తొలి గ్రాండ్ స్లామ్ సెమీఫైనల్‌కు చేరుకుంది. న్యూజిలాండ్‌కు చెందిన మైఖేల్ వీనస్‌తో కలిసి భంబ్రీ అనుభవజ్ఞులైన ద్వయం నికోలా మెక్టిక్-రాజీవ్ రామ్‌లపై 6-3, 6-7, 6-3 తేడాతో మూడు సెట్ల విజయాన్ని నమోదు చేశాడు. ఇండో కివీ జంట నాల్గవ గేమ్‌లో తొలి బ్రేక్ సంపాదించి, ప్రత్యర్థులపై ప్రారంభంలోనే ఒత్తిడి పెంచడంతో మ్యాచ్‌కు మంచి ఆరంభం లభించింది. వారు మ్యాచ్‌లో తొలి బ్రేక్ పాయింట్‌ను వదులుకోవడంతో తదుపరి ఆటలోనే వారికి సవాలు ఎదురైంది, కానీ చివరికి వారు దానిని కాపాడుకుని తమ ఆధిక్యాన్ని కొనసాగించారు. తొమ్మిదవ గేమ్‌లో ఇండో కివీ జంట మరో బ్రేక్ పాయింట్ అవకాశాన్ని కాపాడుకుంది. కొద్ది పోరాటం తర్వాత మ్యాచ్ యొక్క ప్రారంభ సెట్‌ను కైవసం చేసుకున్నారు. రెండు జతలు ఒక్కొక్క బ్రేక్ కోల్పోవడం, ఇతర సర్వింగ్ గేమ్‌లలో కూడా సుఖంగా కనిపించకపోవడంతో రెండవ సెట్‌లో కూడా సర్వ్‌లతో ఈ పోరాటం కొనసాగింది. అయితే, రెండు జతలు ఒకరి బలమైన రిటర్న్ గేమ్‌ను మరొకరు రద్దు చేసుకున్నారు మరియు రెండవ సెట్‌లో టైబ్రేక్‌ను బలవంతంగా సాధించారు, దీనిని రాజీవ్ మరియు మెక్టిక్ 8-6 తేడాతో గెలుచుకున్నారు. చివరి సెట్‌లో ఏడవ గేమ్ వరకు ఎటువంటి బ్రేక్‌లు ఇవ్వలేదు. కానీ, పరిస్థితులు మారిపోయాయి, ఇండోకివీ జంట చివరి సెట్‌ను గెలుచుకుని కీలకమైన 5-3 ఆధిక్యాన్ని సాధించింది, ఏడు బ్రేక్ పాయింట్లను కాపాడుకుని చివరికి గేమ్‌ను కైవసం చేసుకుని చివరి నాలుగు స్థానాల్లో చోటు సంపాదించాడు.



## క్వాలిఫయర్స్‌లో విజయంతో ప్రారంభించిన భారత్

### 2-0 తేడాతో బహ్రైన్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఎఎఫ్‌సి అండర్ 23, ఆసియా కప్-2026 క్వాలిఫయర్స్ ప్రచారాన్ని భారత్ విజయంతో ప్రారంభించింది. ఖతార్‌లోని దోహాలో గురువారం జరిగిన మ్యాచ్‌లో బహ్రెయిన్‌పై 2-0 తేడాతో భారత్ ఫుట్‌బాల్ జట్టు గెలుపొందింది. గ్రూప్ బీ యొక్క మొదటి ఆటలో భారత్ మూడు పాయింట్లను నమోదు చేయడంతో ముహమ్మద్ సుహైల్, చింగాంగ్‌బామ్ శివల్డో సింగ్ రెండు గోల్స్ చేశారు. 31వ నిమిషంలో సుహైల్ అద్భుతమైన సోలో స్ట్రైక్‌తో భారత్‌కు ఆధిక్యాన్ని అందించాడు. రెండవ అర్ధభాగంలో, సయ్యద్ మహమూద్ అల్మూసావి ఆఫ్‌సైడ్ కారణంగా గోల్ చేయకపోవడంతో, బహ్రెయిన్ ఈక్వలైజర్ కోసం తీవ్రంగా ప్రయత్నించింది. చివరి నిమిషంలో శివల్డో చేసిన గోల్‌తో భారత్ మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. కాగా బ్లూ కోల్ట్స్ ఈ టోర్నమెంట్‌కు ఎప్పుడూ అర్హత సాధించలేకపోయింది. చరిత్ర సృష్టించే ప్రతిభ ఉన్న భారత జట్టుకు ఇది జీవితకాల అవకాశం. గ్రూప్ విజేతలు మరియు 11 గ్రూపుల నుండి ఉత్తమంగా రెండవ స్థానంలో నిలిచిన నాలుగు జట్లు ఎఎఫ్‌సి అండర్ 23 ఆసియా కప్ 2026కి అర్హత సాధిస్తాయి. సౌదీ అరేబియా ఇప్పటికే ఆతిథ్య దేశంగా టోర్నమెంట్‌కు అర్హత సాధించింది. క్వాలిఫయర్స్‌లో మిగిలిన 15 స్థానాల కోసం మొత్తం 44 జట్లు పోటీపడుతున్నాయి, ఒక్కొక్కటి నాలుగు గ్రూపులుగా విభజించబడ్డాయి.

## జిఎస్టీ మార్పులు రియాల్టీ, నిర్మాణరంగాలకు ఊతం!




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** కేంద్రం ప్రభుత్వం జీఎస్టీలో మార్పులు చేస్తూ ప్రకటించిన రెండు శ్లాబుల నిర్ణయం రియల్ ఎస్టేట్‌కు ఊతం లభిస్తుందని రియాల్టీ రంగ అంచనా. నిర్మాణరంగంలోని పలు వస్తువుల ధరలకు సంబంధించిన శ్లాబ్‌ను మార్చడంతో ఇన్‌పుట్ ఖర్చులు తగ్గుతాయని పేర్కొంటున్నారు. భారత్, ఆగ్నేయాసియా, పశ్చిమ ఆసియా, ఆఫ్రికా సీబీఆర్‌ఈ అధ్యక్షుడు, సీఈవో అన్షుమాన్ జీఎస్టీ మార్పుతో వ్యయ ప్రభావాలను హైలెట్ చేశారు. సిమెంట్, స్టీల్, ఇతర ఇన్‌పుట్స్ సాధారణంగా మొత్తం నిర్మాణ వ్యయంలో 40నుంచి 45 శాతం వాటా కలిగి ఉంటాయని తెలిపారు. దాంతో తగ్గింపు ప్రాజెక్ట్ ఖర్చులను గణనీయంగా తగ్గిస్తుందని పేర్కొన్నారు. డెవలపర్లు ఇప్పుడు పొదుపులో కొంత భాగాన్ని గృహ కొనుగోలుదారులకు బదిలీ చేయవచ్చని, దాంతో గృహాలను కొనుగోలు చేసే అవకాశం పెరగడంతో అన్నిరంగాల్లో డిమాండ్‌ను పెంచుతుందన్నారు. పండుగ సీజన్‌లో సరైన సమయంలోనే జీఎస్టీ సంస్కరణలు వచ్చాయి. గృహాభివృద్ధి, మౌలిక సదుపాయాల ఆధారిత ఆర్థిక వృద్ధిపై ప్రభుత్వ విస్తృత దృష్టికి ప్రభుత్వ చర్యలు ఊతమిస్తాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. హీరానందాని గ్రూప్, నరేడ్కో నేషనల్ చైర్మన్ నిరంజన్ హిరనందని కేంద్రం నిర్ణయాన్ని భారతీయ వినియోగదారులకు 'పండుగ కానుక'గా, ఆర్థిక వ్యవస్థకు వ్యూహాత్మక ప్రోత్సాహకంగా అభివర్ణించారు. 'అందరికీ గృహనిర్మాణం' అనే ప్రభుత్వ కల సాకారానికి ఊతమిస్తుందని తెలిపారు. డెవలపర్లకు మాత్రమే కాకుండా వినియోగదారులకు, గృహనిర్మాణ రంగానికి దేశ దీర్ఘకాలిక వృద్ధికి ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఇలాంటి అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, నరేడ్కో జాతీయ అధ్యక్షుడు జీ హరిబాబు మాట్లాడుతూ జీఎస్టీ హేతుబద్దీకరించడం రియల్ ఎస్టేట్,నిర్మాణరంగం, అనుబంధ రంగాల పరిశ్రమలకు ఉపశమనం కల్పిస్తుందని హరిబాబు తెలిపారు.

## మారుతి సరికొత్త 'విక్టోరిస్'

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ..దేశీయ మార్కెట్లోకి సరికొత్త 'విక్టోరిస్' మోడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. మధ్యస్థాయి ఎస్‌యూవీ సెగ్మెంట్‌ను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ నయా మాడల్‌ను ప్రవేశపెట్టినట్టు కంపెనీ ఎండీ, సీఈవో హిసాచీ టకెచి తెలిపారు. ప్రస్తుతం సంస్థ ఫ్రాంక్స్, బ్రెజ్జా, జిమ్నీ, గ్రాండ్ విటారా మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్న విషయం తెలిసిందే. గడిచిన నాలుగేండ్ల కాలంలో కంపెనీ మొత్తం విక్రయాల్లో ఎస్‌యూవీ వాటా మూడింతలు పెరిగి 8.9 శాతం నుంచి 28 శాతానికి ఎగబాకిందన్నారు. ఈ నేపథ్యంలో ఎంట్రీఎస్‌యూవీని ప్రవేశపెట్టినట్టు చెప్పారు. హ్యుందాయ్ క్రెటా, కియా సెల్టోస్, హోండా ఎలివేట్‌లకు పోటీగా సంస్థ ఈ నూతన మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ కారు ధర సంస్థ వెల్లడించలేదు. అయినప్పటికీ ఈ కారును తీర్చిదిద్దడానికి రూ.1,240 కోట్ల మేర పెట్టుబడి పెటినట్టు ప్రకటించింది.

## జిఎస్టీతో ఇవి కార్ల సేల్స్‌కు బూస్టప్..!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** జీఎస్టీ రేట్‌శ్లాబ్‌ల హేతు బద్దీకరణతో విద్యుత్ కార్లకు మంచి మద్దతు లభించింది. దీనివల్ల ఇఎంఐల భారం కూడా తగ్గుతుందని, కార్ల మొత్తం విలువలపై విధించే జీఎస్టీ కూడా ఐదుశాతానికి కుదించడంతో దేశంలో విద్యుత్ వాహనాలకు డిమాండ్ పెంచే లక్ష్యంతోనే కేంద్రం ఈనిర్ణయం తీసుకుందని అంచనా. ప్రస్తుతం 18శాతం ఉన్న జిఎస్టీని ఇకపై ఐదుశాతానికి తెచ్చారు. అయితే చిన్న స్థాయి పెట్రోలు డీజిల్‌కార్లనుంచి పోటీ మాత్రం తప్పదన్న అంచనాలున్నాయి. ఈకార్లకు 18శాతం జీఎస్టీ అమలవుతోంది. జీఎస్టీ మండలి సమావేశానికి ముందు విద్యుత్‌కార్లు 20 లక్షలు, 40 లక్షలు పైబడిన వాటికి 18శాతం ఉంటుందని, 40లక్షల కార్లకు 28శాతం ఉంటుందన్న అంచనాలు వెలువడ్డాయి. అయితే అందరి అంచనాలు తల్లకిందులుచేస్తూ ఈవీ పరిశ్రమకు మద్దతిస్తూ ఐదుశాతానికి తెచ్చింది. ఈవీకార్లపై ఐదుశాతం జిఎస్టీని వసూలు చేయడం అనేది కర్బన ఉద్గారాలను తగ్గించేదిశగా కేంద్రం వెళుతోందని తెలుస్తున్నదని, ఇది స్వాగతించాల్సిన తరుణమని టాటా ప్యాసింజర్‌విద్యుత్‌కార్ల విభాగం ప్రెసిడెంట్ శైలేష్‌చంద్ర అన్నారు. మహీంద్ర మహీంద్ర ఈడీ సిఇఒ రాజేష్ జెజూరికర్ మాట్లాడుతూ ఐదుశాతం జీఎస్టీ ఆమోదనీయ నిర్ణమని అన్నారు. భారత విద్యుత్ ఆటోమొబైల్ డివిజన్‌కు ఈ నిర్ణయం ఇపుడు ఎంతో అవసరం అని ప్రభుత్వం ఈదిశగానే నిర్ణయించిందన్నారు. నిజానికి టాటామోటార్స్,వమీంద్ర అండ్ మహీంద్రాలే దేశంలో ఈవీఇకార్ల ఉత్పత్తిలో ముందున్నాయి. అయితే లగ్జరీ కార్ల తయారీ సంస్థలు వోల్వో కార్ ఇండియా జ్యోతి మల్హోత్ర మాట్లాడుతూ ఈవీ విబాగంలో ఐదుశాతం జిఎస్టీ విధింపు అనేది విద్యుత్ ఇంధనాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లయిందన్నారు.



వాణిజ్యం

### దీపావళి కొనుగోళ్లకు కేంద్రం

## జిఎస్టీ గిఫ్ట్!

**ముంబయి,సెప్టెంబరు 4:** జిఎస్టీ రేట్ల హేతుబద్దీకరణతో రానున్న దీపావళి సామాన్లు అందుబాటుధరల్లోకి వస్తాయని ట్రేడర్లఅంచనా. ఇక పండగ విక్రయాలు కొంతమేర ఊపందుకుంటాయని అంచనా. ప్రత్యేకించి మిఠాయి బాక్సులు, పూజా సామగ్రినుంచి ఆభరణాలు, వంటింటి సామాన్లు కార్లు ఇలా ఒకటేమిటి దీపావళి షాపింగ్‌కార్ట్‌లో అన్నీ కూడా కొంత ధరలు తగ్గుతాయని అంచనా. జిఎస్టీ మండలి ప్రకటించిన జిఎస్టీ 2.0 సంస్కరణలు పన్నుల వలయాన్ని మరింత సులభతరంచేసింది. ఒకరకంగా చెప్పాలంటే దీపావళి గిఫ్ట్ అనే బడా పారిశ్రామికవేత్తలు కూడా పేర్కొంటున్నారు. కేవలం రెండే రెండు శ్లాబ్‌లు అంటే ఐదు, 18శాతం మాత్రమే ఉంటాయి. 40శాతం మాత్రం విలాసవస్తువులకోసం కొత్తశ్లాబ్ సృష్టించారు. దీపావళి బాస్కెట్‌లో మిఠాయిలు, పండుగ తినుబండారాలు మరింత చౌక అవుతాయి. యుహెచ్‌టి పాలు, పన్నీరుపై జీఎస్టీ తొలగించగా వెన్న, నెయ్యి, జున్ను వంటి వాటిని 14నుంచి ఐదుశాతానికి తెచ్చారు. ఇక తీపితినుబండారాలు, కన్ఫెక్షనరీ ఉత్పత్తులు,చాకొలేట్లు, కోకో ఆధారిత ఉత్పత్తులు, ఐస్‌క్రీమ్‌లు గతంలో 18శాతం ఉంటే ఇపుడు ఐదుశాతానికి వచ్చాయి. ఐస్‌క్రీమ్, ఇతర శీతల ఉత్పత్తులుకూడా ఐదుశాతానికి వచ్చాయి. స్నాక్స్, నమ్‌కీన్స్ భుజియా, మిక్సర్లు, పాస్తా, బిస్కట్లు, కేకులు, పాస్ట్రీస్, బేకరీ ఉత్పత్తులు అన్నీ కూడా ఐదుశాతం కిందకే వచ్చాయి. డ్రైఫ్రూట్స్ అంటే ఆలమండ్స్, పిస్థాచియోస్, క్యాష్యూస్, డ్రైడ్ ఫిగ్స్, డేట్స్, సిట్రస్ పండ్లు 12శాతం కాకుండా ఐదుశాతానికి వచ్చాయి. పండ్ల రసాలు, జామ్‌లు, స్క్వాష్‌లు, కొబ్బరినీళ్లు వంటి కూడా ఐదుశాతానికి వచ్చాయి. కొవ్వొత్తులు, చేతితయారీ కొవ్వొత్తులు, హరికేన్ లాంటర్లు, ఇతర లైటింగ్ ఉత్పత్తులు కూడా ఐదుశాతానికి చేరాయి. చెక్క, రాయి, ఇత్తడి, సిరమిక్, గ్లాస్, ఇతర లోహ విగ్రహాలు, సుందరీకరణ ఉత్పత్తులుకూడా ఐదుశాతంలోనే ఉన్నాయి. ఇక కాస్మెటిక్స్, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు సబ్బులు, షాంపూలు, హెయిరాయిల్, టూత్‌పేస్ట్, టాల్కమ్ పౌడర్, షేవింగ్‌క్రీమ్‌లపై ఐదుశాతం జీఎస్టీమాత్రమే ఉంటుంది.

## జిఎస్టీ మార్పులు స్వాగతించిన కార్పొరేట్ దిగ్గజాలు



**ముంబయి, సెప్టెంబరు 4:** ప్రధాని మోదీ ప్రకటించిన దీపావళి కానుక అద్భుతంగా ఉందని, ప్రతి భారతీయుడికి ఇది అతిపెద్ద దీపావళి కానుక అని దిగ్గజ పారిశ్రామికవేత్త హర్ష్ గోయెంకా కొనియాడారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. ప్రతి భారతీయుడికి ఇది అతిపెద్ద దీపావళి గిఫ్ట్. నిత్యావసర వస్తువులు, విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు చెందిన పరికరాలపై జీఎస్టీ తగ్గింది. ఇప్పుడు కిరాణ సామగ్రి తక్కువగా దొరుకుతుంది. ఆరోగ్య సంరక్షణ ఖర్చు చాలా వరకు తగ్గుతుంది. విద్య అందుబాటు ధరలో లభిస్తుంది. రైతులకు మద్దతు లభిస్తుంది. మొత్తంగా తదుపరి జీఎస్టీ అంటే జీవన సౌలభ్యం + ఆర్థిక వ్యవస్థకు ఊతం అని హర్ష్ గోయెంకా పోస్ట్ చేశారు. సోషల్ మీడియా వేదికగా ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా సైతం స్పందించారు. వేగవంతమైన సంస్కరణల వినియోగం, పెట్టుబడులు వృద్ధికి మార్గాలు. వీటి ద్వారా ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తుంది. ప్రపంచ వేదికలపై భారత దేశ స్వరం ఎక్కువగా వినిపిస్తుంది. ఈ సందర్భంగా లే.. మేలుకో గమ్యం చేరే వరకు విశ్రమించొద్దు అనే స్వామి వివేకానంద మాటలు గుర్తు చేసుకోవాలి. దయచేసి మరిన్ని సంస్కరకణలు తీసుకురండి అని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. ఆటోమొబైల్ రంగానికి మంచి ఊతం లభిస్తుందని, జిఎస్టీ తగ్గింపులతో విద్యుత్‌కార్ల కొనుగోళ్లుకూడా పెరుగుతాయని మహీంద్ర అంచనావేసారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.